సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి | ఆదివారం 23-29 మే, 2016 సంపుటి : 1 సంచిక 35 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00



లక్ష్మీపురం జగన్నాథస్వామి గుడివద్ద ధ్వంసమైన మార్జిన్

## 50 కోట్ల రోడ్డుకు తూట్లు

- నెల రోజుల్లోనే కుంగిపోయిన మార్జిన్లు
- రోడ్డు మధ్యలో కన్నాలు
- ఆర్అండ్బి అధికారుల నిర్లక్ష్యమే కారణం

**రాజధాని ప్రతినిధి– ఏలూరు :** ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రోడ్లు కాంట్రాక్టర్ల కక్కుర్తి, అధికారుల నిర్లక్ష్యం వల్ల నిర్మాణం జరిగిన కొద్ది నెలలకే తూట్లు పడుతున్నాయి. నిత్యం రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించి పరిరక్షించాల్సిన ఆర్అండ్బి అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరించడంపట్ల కోట్లాది రూపాయల నిధులు రోడ్లపాలవుతున్నాయి. వివరాల ప్రకారం గోదావరి పుష్కరాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులనుంచి 50 కోట్ల రూపాయలు భీమడోలు నుంచి ద్వారకాతిరుమలవరకు నాలుగు లైన్ల రహదారులుగా రోడ్డు నిర్మాణం చేసేందుకు కేటాయించారు. అయితే పుష్కరాల నాటికి పూర్తికావలసిన రోడ్లు కాంట్రాక్టర్ల, అధికారుల అలసత్వం కారణంగా పుష్కరాలు అయిన తర్వాత పనులు మొదలుపెట్టారు. అయితే వీటిని కూడా కాంట్రాక్టు సమయం ముగిసిపోతుందన్న ఉద్దేశ్యంతో హడావిడిగా పనులు మొదలుపెట్టి పూర్తి చేశారు. రోడ్డు విస్తరణ పనులు మొదటనుంచి నాణ్యతాలోపంగా జరగడం పర్యవేక్షించాల్సిన ఆర్అండ్బి అధికారులు కాంట్రాక్టర్కు వత్తాసు పలకడం తదితర కారణాలపై పలు ఆరోపణలు కూడా వచ్చాయి. దీనికి సంబంధించి ఉన్నతాధికారులు సైతం స్థానికులు ఫిర్యాదులు చేయడం జరిగింది. అయినప్పటికీ ఆర్అండ్బి అధికారులు కాంట్రాక్టర్లతో ఎస్టిమేట్లో సూచించిన విధంగా పనులు చేయించడంలో విఫలమయ్యారు. దీంతో నిర్మాణం పూర్తయిన నెలరోజులకే రోడ్లు పాడైపోయాయి. ప్రధానంగా ద్వారకాతిరుమల గ్రామం

➤ మిగతా 4లో..

# 'ఏమిటీ దారుణం..?

- కార్మికుల షెడ్లలోకి వర్షపునీరు
- బహిరంగ విసర్జన
- క్యాంటీన్ సదుపాయం కొరత
- తాత్కాలిక సచివాలయ నిర్మాణ కూలీల మనోవ్యథ



తాత్కాలిక సచివాలయ నిర్మాణ ప్రాంగణంలో బురద




ఆరుబయటే స్నానం చేస్తున్న కూలీలు

**రాజధానిప్రతినిధి, వెలగపూడి :**

రాజధాని ప్రాంతం వెలగపూడిలో తాత్కాలిక సచివాలయ నిర్మాణాన్ని చేపట్టిన ఎల్ అండ్ టీ, షాపూజీ పల్లోంజీ సంస్థల్లో సుమారు 3000 మంది కార్మికులు రేయింబవళ్లు పనిచేస్తున్నారు. వీరికోసం ఆయా సంస్థలు షెడ్లు కట్టారు కాని, కింద గచ్చుగాని, నాపరాళ్లు గాని లేకపోవడంతో వర్షానికి భూమిలో ఇంకిన నీటితో జిగటగా మారిన మట్టిపై ఉండటం, పడుకోవడం దుర్భరంగా ఉందని కార్మికులు చెబుతున్నారు. అంతేకాకుండా వారికి బాత్రూంలు గాని, సరిపడినన్ని లావెట్రీల సౌకర్యంగాని లేకపోవడంతో బహిరంగ విసర్జన చేయవలసి వస్తోందని వాపోతున్నారు. ఈ వర్షాలకు తమకు రోగాలంటుకుంటాయనే భయం వేధిస్తుందన్నారు. కేంద్ర నిధులతో దేశం మొత్తం స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి బహిరంగ విసర్జనాలతో ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రతిఇంటికీ మరుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే... అయితే సుమారు 3000 మంది కార్మికులతో ఈ రెండు సంస్థలు ఈ విధంగా వ్యవహరించడం స్థానికులను కూడా కలవర పెడుతోంది. కార్మికులకు క్యాంటీన్ సదుపాయాలు లేవు. ఎవరికి వారు వండి వార్చుకోవాల్సిందే..అందుకోసం కట్టెలు కూడా తెచ్చుకోవల్సి వస్తుందనీ, వర్షం వస్తే పరిస్థితి చాలా తీవ్రంగా ఉంటోందని వారు వాపోతున్నారు. ఇలా వర్షాలు వచ్చినప్పుడు స్థానిక హోటళ్లను ఆశ్రయించవలసి వస్తోందనీ ఇక్కడ చాలినన్ని హోటళ్లు లేకపోవడంతో భోజనానికి ఇబ్బందులకు గురవుతున్నామని అన్సారీ అనే కార్మికుడు తెలిపారు. 3000 మంది కార్మికుల్లో స్థానికులు గాని, రాష్ట్రానికి చెందినవారు గాని ఎవ్వరూ లేరు. ఈశాన్యరాష్ట్రాలైన అసోం, మిజోరం, బీహార్, జార్ఖండ్, బెంగాల్లకు చెందిన కార్మికులే ఉన్నారు.

నిజానికి స్థానిక కార్మికులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిం ఉంది... శ్రీకాకుళంలో పనిలేకపోవడంతో రాజధాని ప్రాంతంలో పనికోసం వచ్చిన వారు చాలా మంది ఉన్నారు. అంతేకాకుండా అంతకుముందు రైతుకూలీలుగా చేసి, ప్రస్తుతం పనిలేకుండా ఉన్న వారుకూడా ప్రస్తుతం పనిలేకుండా ఎంతోమంది ఉన్నారని వీరందరినీ పనిలోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పొట్టగడవడం రాష్ట్రాలను దాటి ఇక్కడివరకు వచ్చామని, వీరంతా మా భద్రత గురించి పట్టించుకోవడం కార్మికులంతా రాజధానివార్తలకు ముక్తకంఠంతో తెలిపారు. ఇందుకు నిదర్శనం ఇద్దరు కార్మికుల మృతని వారు వివరించారు.

# శరవేగంగా పుష్కర పనులు

**రాజధాని వార్తలు, అమరావతి :** రెండు తెలుగు రాష్ట్రాల గోదావరి పరీవాహక ప్రాంతాల్లో పుష్కరపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నవ్యాంధ్రరాజధాని అమరావతిలో వీవీఐపీ పుష్కరఘాట్ నిర్మాణం, దానికనుగుణంగా రోడ్డును విస్తరణ పనులు జరుగుతున్నాయి. అమరలింగేశ్వర ఆలయ గాలిగోపురం పనులు జరగాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు కేవలం 20 అడుగుల ఎత్తువరకే నిర్మాణం పూర్తయ్యింది. దీంతో శరవేగంగా పనులు జరపటానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పుష్కరాలకు కేవలం రెండు నెలల సమయం ఉండటంతో నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అధికార యంత్రాంగం సత్వర చర్యలు తీసుకుంటోంది. ఆలయ దర్శనానికి వెళ్లే గుడి లోపలి భాగంలోని మెట్లు చాలా వరకు పాడై పోవడంతో వాటి నిర్మాణాన్ని కూడా చేపట్టారు. 15 వ శతాబ్దం నాటి శ్రీకృష్ణదేవరాయుల తులాభార మండపం, వాటిపక్కనే ఆనాడు ఆయన రూపొందించిన శిలాశాసనం ఇంకా ఆలయంలోని అనేక భాగాలు సుందరీకరణ చేయాల్సి ఉంది...విజయవాడ, సీతానగరం, రాయపూడి, తాళ్లాయపాలెం, లింగాయపాలెం, ఉద్దండరాయుని పాలెం బోరుపాలెం, హరిశ్చంద్రపురాలలో పుష్కర ఘాట్లను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నారు.



చురుగ్గా గాలిగోపురం నిర్మాణ పనులు,
శ్రీకృష్ణదేవరాయుల తులాభార మండపం (ఇన్సెట్లో)



కూల్చివేసిన గుడి లోపలి భాగంలోని మెట్లు

**ఈవారం రాజధాని**

- పుష్కర పనులు మరింత వేగవంతం చేయాలి: కలెక్టర్
- విజయవాడ నుంచి మచిలీపట్నానికి నాలుగులైన్ల రోడ్ల పనులు ప్రారంభం
- 21న గుంటూరు జిల్లాస్థాయి టెన్నిస్బాల్ క్రికెట్ పోటీలు
- జూన్ 2నుంచి చంద్రన్న స్వయం ఉపాధి పథకం
- వెలగపూడిలో అసెంబ్లీ సమావేశాలు : కోడెల
- జూన్ 7న మోడీ అమెరికా పర్యటన
- పీఆర్సీ అమలుపై త్వరలో తుదినిర్ణయం తీసుకుంటాం : సీఎం చంద్రబాబు
- అమరావతికి పూర్వవైభవం తెస్తా : సీఎం చంద్రబాబు
- జూన్ 15 నుంచి రాజధాని రైతులకు ప్లాట్ల కేటయింపు
- గుంటూరు జీజీహెచ్ లో మొట్టమెదటి గుండె మార్పిడి చికిత్స విజయవంతం
- విశాఖ రైల్వే స్టేషన్లో అందుబాటులోకి వచ్చిన హైస్పీడ్ వైఫై సేవలు
- రోను తుపాను వలన 11.4 లక్షల మంది ప్రజలు ఇబ్బందులు పడ్డారు

పాత తరం పద్ధతులతో కొత్తతరం నాయకుడు బుద్ధప్రసాద్ 2లో

## స్వయం ఉపాధిని పొందటానికి
# ఆర్థిక సాయం కావాలి



సహాయం కోసం ఎదురుచూస్తున్న మహిళలు



తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులు

**తుళ్లూరు మహిళలు**

**రాజధాని వార్తలు, తుళ్లూరు :** రాజధాని ప్రాంతంలోని మహిళా రైతులు, రైతుకూలీలు ఉపాధిని కోల్పోవడంతో ప్రభుత్వం వారికి స్వయం ఉపాధిని కల్పించడానికి కృషి చేస్తోంది. అందులో భాగంగా నాబార్డు సంస్థ ద్వారా 30 మంది తుళ్లూరు మహిళలకు షాంపూలు,సబ్బులు,సర్ఫ్లు, ఫినాయిలు బ్లూ, షికాకాయ పౌడరు తయారు చేయడం, పచ్చళ్లు పట్టడం నేర్పించారు. తమ ఉత్పత్తులకు ఆదరణ బావుందని, అయితే తమ వద్ద పెట్టుబడి లేకపోవడంతో పెద్ద మొత్తంలో తయారు చేసుకోలేకపోతున్నామని నాబార్డులో శిక్షణ పొందిన ఉన్నం విశ్రాంతమ్మ, బూదాల ప్రభావతి, ఆలూరి ప్రపుల్లారాణి, కంభంపాటి. వసంత, కాకుమాను రేవతీలు తెలిపారు. బ్యాంకులు గాని, ప్రైవేటు వ్యక్తులు, లేదా సంస్థలు తమకు ఆర్థిక సాయం అందిస్తే తమ కాళ్లపై తాము నిలబడతామని వారు తెలిపారు.ఎస్సీ, ఎస్టీలకు బ్యాంకు గ్యారెంటీ లేకుండా రుణాలు మంజూరు చేయాలని సాంఘిక సంక్షేమ మంత్రి రావెల కిషోర్ బ్యాంకర్లను కోరడం తమలాంటి వారికి చేయూత అవుతుందన్నారు. ముడిసరుకులు తెచ్చుకొని అందరూ కలసి ఒక చోట చేసుకునేందుకు స్థలం లేనందున, బాలయేసు స్వామి చర్చి ఫాదర్ ఫ్రాన్సిస్ వారి మూడు గదుల షెడ్ను మాకిచ్చారన్నారు. ఎలీప్ లేదా ఎస్సీ కార్పొరేషన్, లేదంటే నాబార్డు, కుటీర పరిశ్రమల శాఖ ఏదైనా తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.




శాఖాహార
వంటకాల్లో రారాజు
'సదరన్ గ్రాండ్'

సదరన్ గ్రాండ్ హోటల్స్ అందిస్తున్న పూర్తి శాఖాహార వంటకాలను ఆహారప్రియులు ఆస్వాదిస్తున్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశానికి చెందిన వంటకాలు, పూర్తి శాఖాహారంతో తయారైన తందూరి,చైనీస్, చాట్లతో పాటు, సాంప్రదాయక వంటకాలు, పరిశుభ్రమైన వాతావరణంలో నోరూరిస్తూ తయారవుతున్నాయి. దేశం అంతటా విస్తరించిన సదరన్ గ్రాండ్ హోటల్స్ తమ కస్టమర్లకు విలువైన సేవలు అందిస్తూ తమ భోజనశాలను 'ఆర్య'గా పరిచయం చేసింది.

# రాజధాని వార్తలు
కలం

## దుబారా ఆపు బాబూ...

ప్రతి సమావేశంలోనూ మంత్రులు, అధికారులకు అలవాటైన పదాలతో దుబారాపై ప్రసంగించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన విషయం వచ్చేసరికి మాత్రం ఆ విషయాన్ని కొంచెంకూడా పరిగణలోకి తీసుకోరు. ఇప్పటివరకు ఆయన వందలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, అంతర్జాతీయ ఖ్యాతి గణించారని చెప్పక తప్పదు. ఆయన పదవీ ప్రమాణానికే దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను అతిధులుగా ఆహ్వానించి, దుబారాకు తెరతీశారు. కొత్తరాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉంది, అంతేకాకుండా రాష్ట్రానికి రాజధాని నిర్మించుకోవాలి, ఎందుకంత ఖర్చులని ప్రతిపక్షాలు, ప్రజలు ఎంత కాదన్నా వినిపించుకోలేదు. దానికి జవాబుగా చిన్నబాబు లోకేష్ ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తే ఆనక కేంద్రం అధికంగా నవ్యాంధ్రకు ఖర్చు పెడుతున్నా ఎవరూ మాట్లాడరని అదుపులేని ఖర్చును సమర్థించుకున్నారు. ఇప్పటివరకు మిగతా ముఖ్యమంత్రులు వచ్చి అడిగేంత కేంద్రం...ఇచ్చింది లేనేలేదు. కేవలం చేతి చమురు వదిలిందంతే... అప్పటి నుంచి నుంచి ప్రతి కార్యక్రమంలో దుబారాకు అంతులేకుండా పోతుంది. యుద్ధప్రాతిపధికన అమరావతిలో రాజధాని నిర్మాణాలు ప్రారంభించటానికి ప్రధాని, రాష్ట్రపతులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విదేశీప్రతినిధులు, రాయబారులు మిగతారాష్ట్రాల ముఖ్యంత్రులు, విదేశీ కన్సెల్‌టెన్సీలు ఆర్భాటానికి అంతే లేకుండా పోయింది. ఎవరైనా ఏమైనా ఇచ్చారా అంటే ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పార్లమెంటులోని పిడికెడు మట్టి, గంగా జలం తప్ప ఏమీలేదు. కాని ఆయన చేసిన హడావుడికి రాష్ట్ర ప్రజలు అయోమయానికి గురయ్యారు. ఇక ఆయన నివాసాల కోసం ఖర్చు పెట్టిన ధనంతో రాజధాని అమరావతిలో ఒక శాశ్వత సచివాలయాన్ని కట్టుకోవచ్చు.

ఉండవల్లిలో లింగమనేని ఎస్టేట్స్‌కు రూ. 21.3 కోట్లు, హైదరాబాద్ లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌కు రూ.45 కోట్లు, జూబ్లీహిల్స్‌లోని రోడ్‌నెంబర్ 24 రోడ్‌నెంబర్ 65లో చంద్రబాబు నివాసాల నుంచి పాలనాపరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ.2 కోట్లు, సచివాలయంలోని 7,8 అంతస్తుల మరమ్మతులకు మరో 20 కోట్లు, లిఫ్టులు సెక్యూరిటీలకు రూ. 5 కోట్లు ఖర్చు చేశారు. చంద్రబాబుకు మదీనాగూడాలో ఉన్న నివాసాన్ని 'నివాస క్యాంప్ కార్యాలయం'గా మార్పుచేయాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఆయన హైదరాబాద్ చేరుకున్నప్పుడు అక్కడి నుంచి కూడా పాలన చేస్తారు. అందుకు రూ.2 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గత ఏప్రిల్‌లో మరో రూ.1.36 కోట్లు ఒకసారి, రూ. 57 లక్షలు ఒకసారి విడుదల చేశారు. ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ సచివాలయం, లేక్‌వ్యూ అతిధిగృహం, మదీనాగూడల నుంచే కాకుండా విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయం, ఉండవల్లి గెస్ట్‌హౌస్‌లతో పాటు వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలోని సీఎం కార్యాలయం, అమరావతిలో అసలైన సచివాలయాన్ని కలుపుకుంటే దాదాపు 9 కార్యాలయాలను నిర్వహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ప్రపంచంలో చంద్రబాబునాయుడు ఒక్కరే. ఇంతేకాకుండా కన్సెల్టెన్సీల పేరుతో రూ. 100 కోట్లు ఖర్చుచేసి రాష్ట్రాన్ని దివాళా తీస్తున్నారు. విజయవాడలోనే నివాసంతో కూడిన క్యాంప్ కార్యాలయానికి రూ. 80 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. అమరావతి నుంచి రాయలసీమ, అనంతపురం, కర్నూలు, కడపలకు 4/6 లైన్ల రహదారులను నిర్మించడానికి ఒక కన్సెల్టెన్సీని నియమించింది. దీనికోసం రూ.11.56 కోట్లను చెల్లించింది. జూన్ మరికొన్నింటికి రూ. 30 కోట్లు కెటాయించింది. నిజానికి రోడ్లు, రహదారుల సమగ్రనివేదిక (డీపీఆర్)ఎన్‌హెచ్‌ఎం రూపొందించాల్సి ఉంది. ఈ రెండేళ్ల కాలంలో రహదారులు, భవనాల శాఖలోనే రూ.100 కోట్లు నిధులు కన్సెల్టన్సీల పేరుతో దుర్వినియోగం అయ్యాయి. ఇది ముఖ్యమంత్రిగారి నిర్వాకం... ఎంతోమంది అత్యంత నిపుణులైన ఇంజనీర్లు ఉండగా, ప్రభుత్వం వారికి జీతభత్యాల పేరుతో కోట్లు ఖర్చు చేస్తుండగా, బయటివారికి ఇన్నేసి కోట్లు ఖర్చుపెట్టడం ఎంతవరకు సబబు? ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన పద్దతిని మార్చుకోవాలని రాజకీయనాయకులు, మేధావులు, ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉద్యోగావకాశలు

**రాజధాని ప్రతినిధి :** యూనివర్సిటీ ఆఫ్ అలహాబాద్.. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- **మొత్తం పోస్టులు :** 112
- **పోస్టుల వివరాలు :** డిప్యూటీ రిజిస్ట్రార్ -1 ఇన్ఫర్మేషన్ సైటిస్ట్ -1 అసిస్టెంట్ లైబ్రేరియన్ -4 ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 7 సెమీ ప్రొఫెషనల్ అసిస్టెంట్ -5 సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ -8 టెక్నికల్ అసిస్టెంట్ - 25 ల్యాబ్ అసిస్టెంట్ - 30 ల్యాబ్ అటెండెంట్ -21 యానిమల్ అటెండెంట్ - 3 ప్లేస్‌మెంట్ ఆఫీసర్ - 1 ఎస్టేట్ మేనేజర్ - 1 జూనియర్ ఇంజనీర్ - 1 హిందీ ట్రాన్స్‌లేటర్ - 1 డిప్యుటేషన్‌పై లా ఆఫీసర్ -1 ఇంటర్నల్ ఆడిటర్ - 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - 1.
- **దరఖాస్తుకు చివరితేదీ :** జూన్ 10, 2016
- **వెబ్‌సౌట్ :** www. allduniv. ac. in

**ఎయిర్ ఇండియాలో..**

ఎయిర్ ఇండియా చార్జిర్స్ లిమిటెడ్.. రెవెన్యూ మేనేజిమెంట్ ఎనలిస్ట పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు :** 18 (అన్ రిజర్వ్‌డ్ -11 ఓబీసీ -04, ఎస్సీ -2, ఎస్టీ 1)
- **విద్యార్హత :** పోస్టు గ్రాడ్యుయేషన్ (బ్యాచిలర్ ఇంజనీరింగ్, ఆపరేషన్స్ రీసెర్చ్, ఎకానిమిక్స్, ఫైనాన్స్, మ్యథ్స్, ఇంజనీరింగ్ ఆపరేషన్స్ రీసేర్చ్, కంప్యూటర్ సైన్స్ లేదా సంబంధిత సబ్జెక్టులు గలవారికి ప్రాధాన్యం).
- **ఎంపిక విధానం :** పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తుకు చివరితేదీ :** మే 25, 2016
- **వెబ్‌సైట్ :**www. airindiaexpress. in

**టాటా మెమోరియల్ సెంటర్ (విశాఖపట్నం) లో..**

విశాఖపట్నంలోని టాటా మెమోరియల్ సెంటర్ పరిధిలోగల హోమిబాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ సెంటర్‌లో వివిధ విభాగాల్లో ఖాళీలను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయడానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు :** నర్స్ ఓటి టెక్నీషియన్, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్.
- **ఖాళీలు :** 14
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ :** మే 24
- **వెబ్‌సైట్ :** www. tmc. gov. in

**ప్రవేశాలు**

**ఐహెచ్‌బీఏఎస్‌లో ఎంఫిల్, క్లినికల్ సైకాలజీ**

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్లాయిడ్ సైన్సెస్ (ఐహెచ్‌బీఏఎస్) 2016 -18 సంవత్సరానికి గాను ఎంఫిల్ క్లినికల్ సైకాలజీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **కోర్సు పేరు :** ఎంఫిల్ క్లినికల్ సైకాలజీ
- **ఖాళీలు :** 19
- **అర్హతలు :** యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుంచి 55 శాతం మార్కులతో రెగ్యులర్ ఎంఏ / సైకాలజీ / అప్లైడ్ సైకాలజీన కాగ్నిటివ్ సైకాలజీ/ క్లినికల్ సైకాలజీ/ కౌన్సెలింగ్ సైకాలజీ/ హెల్త్ సైకాలజీలో ఎంఎస్సీ ఉత్తీర్ణత. (ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు).
- **స్టైఫండ్:** ఎంపికైన అభ్యర్థులకు ఐహెచ్‌బీఏఎస్ ప్రతినెలా రూ.12 వేలు స్టైపండ్ అందజేస్తుంది. ఇన్ సర్వీస్, వీదేశీ విద్యార్థులకు ఎలాంటి స్టైపండ్ వర్తించదు.
- **దరఖాస్తుకు చివరితేదీ :** జులై 11, 2016
- **పరీక్ష తేదీ :** ఆగస్టు 21. మిగతా వివరాలను వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.
- **వెబ్‌సైట్ :** www. ihbas. delhi. gov. in

**కెనరా బ్యాంక్‌లో వివిధ పోస్టుల భర్తీ**

బెంగుళూరులోని కెనరా బ్యాంక్ దిగువన పెర్కొన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలిలా ఉన్నాయి.

- సీనియర్ రిస్క్ ఈఫీసర్, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్.
- **అర్హత :** ఏదైనా పీజీ/ సీఏ/ సీఎఫ్ఏ/ సీఎస్/ ఐసీడబ్ల్యూయే లేదా వాటికి సమనామైన అర్హత కలిగి ఉండాలి.
- **వయసు :** 55 సంవత్సరాలకు మించకూడదు.
- **చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ :** కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫరేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. పీజీ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. వయసు 50 సంవత్సనాలకు మించకూడదు.
- **ఎకనమిస్ట్ :** ఎకనిమిక్స్‌లో పీజీ లేదా అందుకు సమానమైన అర్హత కలిగి ఉండాలి. వయసు 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
- **ఎంపిక :** గ్రూప్ డిస్కషన్/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు :** వెబ్‌సైట్‌లో సూచించిన విధంగా.
- **చివరితేదీ :** జూన్ 7, 2016
- **వెబ్‌సైట్ :** www. canarabank. com

# పాతతరం పద్ధతులతో కొత్తతరం నాయకుడు బుద్ధప్రసాద్



మండలి బుద్ధప్రసాద్

**రాజధానిప్రతినిధి, అవనిగడ్డ : సిద్ధాంతాలు, కార్యక్రమాలు** ప్రజల సంక్షేమం కోసం రాజకీయాల ప్రాతిపదిక ఒకప్పటి మాట. పాతతరం ఆలోచన...పదవులు, అధికారం కోసం ప్రజలను విభేదాలపాలు చేయుటం నేటి మాట, ఆధునిక పంథా... ఇప్పటి రాజకీయ రంగంలో రెండోరకం ప్రభావం కలవారే ఎక్కువగా కనిపిస్తారు. కొత్తతరం నాయకులలో కూడా ప్రజాసంక్షేమం కోసం, సిద్ధాంతాలకు అంకితమైనవారు అతి కొద్ది మంది కనిపిస్తారు. ఆ కొద్దిమందిలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఒకరు. ఈ నెల 26న షష్ఠిపూర్తి జరుపుకుంటున్న ఆయన స్వాతంత్ర్యం సిద్ధించిన 9 ఏళ్ల తర్వాత 1956 జన్మించారు. ఆయనలో స్వాతంత్ర్యోధ్యమ కాలంలో కనిపించే లక్షణాలు కనిపిస్తాయి. రాజరికాలు పోయినా, ప్రజాస్వామ్య వ్యవస్థలో వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చినవారు అన్ని పార్టీల్లోనూ కనిపిస్తారు. తండ్రి స్వర్గీయ వెంకట కృష్ణారావు రాజకీయ వారసుడిగా ఆయన రంగ ప్రవేశం జరిగింది. రాజకీయమే కాదు, గాంధేయవాదం కూడా బుద్ధప్రసాద్‌కు వారసత్వంగా లభించిందే....రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉన్న కృష్ణాజిల్లాలో కాంగ్రెస్‌నే అంటిపెట్టుకొని ఉండటమే కాక, జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉండటానికి మండలి వెంకటకృష్ణారావు, మండలి బుద్ధప్రసాద్ చేసిన కృషి చెప్పుకోదగినది. కాంగ్రెస్ ఆశయాలకు, గాంధీ వాదానికి కట్టుబడిన మండలి రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో మార్పులు వచ్చినా కాంగ్రెస్ లోనే కొనసాగారు. తెలుగు ప్రజలంతా సమైఖ్యంగానే ఉండాలన్న ఆకాంక్షకు విరుద్ధంగా ఆంధ్రరాష్ట్రాన్ని విడదీసినప్పుడు మాత్రమే ఆయన కాంగ్రెస్‌ను వీడారు. ఆంధ్రప్రజలకు అంతటా తెలుగు ప్రజలకు మరీ నష్టమని భావించిన బుద్ధప్రసాద్ ప్రజాసంక్షేమం ముఖ్యమని కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చారు. పార్టీమారినా బుద్ధప్రసాద్‌లో కాంగ్రెస్ ఇంకా లక్షణాలుపోలేదని తెలుగుదేశంలో కొందరు నాయకులు అంటుండటమే ఆయన నిబద్ధతకు నిదర్శనం. ప్రపంచీకరణ, కంప్యూటర్ యుగంలో ఆంగ్లభాషకు మాత్రమే అవకాశం ఉందని, పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే మాతృభాష అనే ధోరణిని వదులుకోవాలని అంటున్న రోజుల్లో కూడా తెలుగుభాషకు ప్రపంచంలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేయడం, అతనిలో ఉన్న పాతపద్దతులకు మరొక నిదర్శనం. కంప్యూటర్, ఐటీరంగాల్లో తెలుగుభాషకు ప్రాచుర్యం కల్పించాలని ఆయన ఆలోచన. తెలుగుభాషపై అభిమానంతో పుస్తక ప్రియుడైన బుద్ధప్రసాద్ తెలుగు ప్రచురణ రంగంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించారు. అత్యధిక సర్క్యులేషన్ ఉన్న పత్రికలకే చోటు ఉందని నమ్ముతున్న ఈ రోజుల్లో కూడా గాంధీజీ ఆశయాలను ప్రచారం చేయడానికి ప్రారంభించిన చిన్న పత్రిక 'గాంధీక్షేత్రం' ముద్రణను కొనసాగిస్తున్నారు. 1987 ఉత్తమ సంపాదకుల అవార్డు పొందారు. 1999లో భారత ఎక్సెలెన్సీ అవార్డు లభించింది. తెలుగు ప్రచురణ రంగంలో చిరస్థాయిగా నిలిచిపోయేలా భాషాస్వాతంత్ర వజ్రోత్సవం సందర్భంగా 216 వ్యాసాలతో 'వజ్రభారతి' అనే సంకలనాన్ని ఆంధ్రప్రదేశ్ స్వర్ణోత్సవ సందర్భంగా 112 వ్యాసాలతో "తెలుగుపసిడి " ప్రచురించారు. ఈ రెండు సంకలనాలకు ఆయనే సంపాదకత్వం వహించారు. తెలుగుభాషా వికాస కృషిలో తెలుగుమాధ్యంలో విద్యాబోధన,ప్రభుత్వపాలనలో తెలుగుభాషా వినియోగానికి చిత్తశుద్ధితో శ్రమించి ఫలితాలను సాధించారు. ప్రపంచస్థాయిలో తెలగు ప్రజలను ఏకం చేయడానికి జరిగిన ఉద్యమంలో భాగంగా తొలి తెలుగు ప్రపంచ మహాసభలకు తండ్రి మండలి వెంకట కృష్ణారావు సారథ్యం వహించగా, మరోసారి భారీ ఎత్తున జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలకు సారథ్యం వహించే అవకాశం మండలి బుద్ధప్రసాద్‌కు లభించడం విశేషం. మానవ జీవితంలో మార్పులు సహజం, మార్పు లేనిదే మానవ సమాజం ముందుకు పోలేదు. అందుకు అంకితమైన భావం ఉండాలి. అలాంటి అంకితభావం ఉన్న నాయకుడు మండలి బుద్ధ ప్రసాద్.

మొదటి రోజు



75వ రోజు



90వ రోజు



100వ రోజు



మీ కంచం లోకి...



రాత్రనకా పగలకా రైతులు శ్రమపడితేనే పట్టెడన్నం కంచంలోకి వచ్చేది. కోపంలోనో , అలిగో, ఎక్కువయ్యో నిమిషంలో విసిరేస్తాం . ఒక్కసారి ఆలోచించండి. రైతుల శ్రమను వృధా చేయకండి....

# 'అసైన్డ్' కొనుగోలు దారులకూ పింఛన్‌లు

- యమ్.ఎల్.ఏ శ్రావణ్‌కుమార్ సూచనలు
- అమలుపై సందేహాలు..



శ్రావణ్‌కుమార్

**రాజధానిప్రతినిధి, తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలో అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన వారికి రూ.2,500/-లు ఫించన్ అందజేసేందుకు ప్రభుత్వం సిద్దమవుతుందా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఈ నెల10న తుళ్ళూరు సి.ఆర్.డి.ఏ కార్యలయం వద్ద రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాలకు చెందిన అసైన్డ్, లంక భూములకు సంబంధించిన యస్.సి, యస్.టి సాగు దారులతో పాటు బిసి, మైనారిటీలకు చెందిన రైతుల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎం.ఎల్.ఏ తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ' ఇప్పటివరకు అసైన్డ్ కొనుగోలు దారులకు ప్రభుత్వం కౌలు చెక్కులు ఇవ్వలేదు. రూ.2,500లు ఫించనులు పంపిణీ చేయలేదు. దీనితో కుటుంబపోషణ భారంగా మారిందని, వారికి కనీసం రూ.2,500లు ఫించన్ ఇద్దాం'. అంటూ మాట్లాడారు. ఫించన్ 2,500రూపాయలు తీసుకున్నంత మాత్రాన తాము కొనుగోలు చేసిన అసైన్డ్ భూమిని పోగొట్టుకున్నట్లు భావించాల్సిన పని లేదని, భూమికి ఫించనుకు సంబంధం లేదన్నారు. తక్షణం గత యేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు నెలకు 2,500 రూపాయల చొప్పున ఎంత రావలసి ఉంటే అంతా తీసుకోండని ఆయన చెప్పారు. కొనుగోలు చేసిన అసైన్డ్ భూముల వ్యవహారం తేలాక నీకు ప్రభుత్వం నిర్ణయం మేరకు కౌలు చెక్కులు ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. అయితే అసైన్డ్ కొనుగోలు దారులకు ఫించన్‌లు పంపిణీ చేయాలన్నా యమ్.ఎల్.ఏ సూచనపై సభలో ఉన్న సిఆర్‌డి.ఏ కమీషనర్ యన్.శ్రీకాంత్ స్పదించక పోవడం చర్చనీయాంశమైంది. సభ జరుగుతున్నసమయంలోనే కమీషనర్ ఈ విషయమై ఎలాంటి ప్రకటన చేయకుండానే నిష్క్రమించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కమీషనర్ తరుపున సిఆర్.డి.ఏ అడ్మినిస్ట్రేషన్ డెరెక్టర్ రహమ్‌తుల్లా సైతం ఈ అంశంపై నోరు మెదపక పోవడం గమనార్హం. వాస్తవానికి అసైన్డ్ లాండ్ యాక్ట్ 1977 ప్రకారం అసైన్డ్ భూముల అమ్మకాలు, కొనుగోలు చెల్లవు. ఇందుకు విరుద్ధంగా అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన వారి వ్యవహారంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో ప్రభుత్వానికి బోధపడటంలేదు. కొనుగోలు దారులు తమకు కౌలు చెక్కులు ఇవ్వాలంటు ప్రభుత్వంపై మొదటి నుంచి ఒత్తిడి తెస్తున్నారు. రాజధాని ప్రాంతంలో సుమారు 2 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నట్లు సమాచారం. వీటిలో అత్యధికంగా భూములు కొనుగోలు అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం వారస్తత్వంగా అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న వారికి మాత్రమే కౌలు చెక్కులు ఇచ్చి కొనుగోలు దారులకు చెక్కుల పంపిణి చేయలేదు. ఈ నేపథ్యంలో కొనుగోలుదారుల నుంచి ఒత్తిడి రావడంతో గతంలో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ తుళ్ళూరు సి.ఆర్.డి.ఏ. కార్యాలయంలో మాట్లాడుతూ అసైన్డ్ యాక్ట్ 1977 చట్టంలో చిన్న సవరణ చేయాల్సి ఉంటుందని చెప్పారు. కాని ఇంతవరకు ఆ విధమైన ప్రయత్నాలు జరిగినట్లు లేవని అసైన్డ్ కొనుగోలు దారులు విమర్శలు గుప్పిస్తున్నారు .అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన పాపానికి కౌలు లేక ఫించను అందక రెంటికి చెడ్డ రేవడి అన్నచందంగా పరిస్థితి తయారైందని వాపోతున్నారు. ప్రభుత్వం మాత్రం యేడాది పైగా గడిచిన ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తోందని అక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. యమ్.ఎల్.ఏ ఎంత బరోసా ఇచ్చిన భూమి లేని నిరుపేదలకు ఇచ్చే 2,500 రూపాయలు ఫించన్ తీసుకుంటే, తాము కొనుగోలు చేసిన భూమి దక్కకుండా పోతుందేమోనన్నా ఆందోళన వారికి వెంటాడుతోంది. మరోవైపు సిఆర్‌డిఏ అధికారులు కూడా ఫించన్ అందించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడంలేదు దీనితో యమ్.ఎల్ఏ సూచన మేరకు అసైన్డ్ కొనుగోలు దారులకు ఫించన్‌లు పంపిణీ కార్యరూపం దాల్చేనా? అన్న అభిప్రాయం రాజధాని ప్రాంతంలో వ్యక్తం అవుతోంది.

## ఏడీసీ కార్యాలయాలను కొనసాగించాలి

**ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీన్ ఫెడ్‌రేషన్**

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు ప్రాంతాల్లో ఉన్న అప్పిలేట్ డిప్యూటీ కమిషనర్ (ఏడీసీ) కార్యాలయాలను యదావిధిగా కొనసాగించిలని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఫెడరేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ఫెడరేన్ అధ్యక్షుడు ఎం. మురళికృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీ భాస్కరరావు సంయుక్తంగా విడుదల చేసి ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, కర్నూలులో ఏడీసీ కార్యాలయాలున్నాయని, వీటి సంఖ్యను రెండుకు తగ్గించి విజయవాడ, తిరుపతిలో కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 27న జీవో ఎంస్ నెంబరు 172 ను విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం ఆయా జిల్లాలకు సమీపంలో ఈ నాలుగు కారాలయాలు అందుబాటులో ఉండేవని తెలిపారు. అయితే జీవో ప్రకారం విజయవాడ తిరుపతిల్లో కార్యాలయాలను ఏర్పాటు చేయడం వలన వ్యాపార, వాణిజ్య రంగాలకు చెందిన వారు ఆయా వసులపై ఈ కారాలయాలకు వెళ్లిరావడం వ్యవప్రయాసలకు లోరునుకావల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణాజిల్లాలు విజయవాడ కార్యాలయ పరిధిలోనూ, గుంటూరు నుండి నెల్లూరు అలాగే రాయలసీమలోని నాలుగు జిల్లాలకు తిరుపతి కార్యలయం కేంద్రంగా ప్రభుత్వం నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. అలాగే గుంటూరు జిల్లా వాసులు తమ పనుల కోసం 375 కిమీ దూరంలో ఉన్న తిరుపతికి వెళ్లవలసి ఉంటుందని, ఎంతో అధిక సమయంతోపాటు ఖర్చులు కూడా పెరిగిపోతాయన్నారు. వ్యాపారుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని ఏడీసీ యధా ప్రకారంగానే కొనసాగించాలన్నారు. లేని పక్షంలో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో అయినా మూడు కార్యాల ఏర్పాటు చేస్తే కొంత వరకూ వెనులుబాటుగా ఉంటుందని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రారంభానికి నోచుకోని తుళ్ళూరు గ్రంథాలయం

**రాజధానిప్రతినిధి, తుళ్ళూరు :** లక్షల రూపాయలు హెచ్చించి మండల కేంద్రమైన తుళ్ళూరులో నిర్మించిన గ్రంథాలయ భవనము అలంకార ప్రాయంగా మారింది. ఏళ్ళు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడంలేదు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో 4 యేళ్ళ క్రితం పడగొట్టి నూతన భవనం నిర్మాణం చేపట్టారు. రూ.7లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం నిర్మాణం అసంపూర్తిగా జరగడంతోపాటు రాజధాని నిర్మాణం నేపథ్యం కారణంగా ప్రారంభంకు నోచుకోవడం లేదన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. నూతన గ్రంథాలయ భవనంలో విద్యుత్ సౌకర్యం, ఫ్లోరింగ్, కిటికీలు, ప్రహరి నిర్మాణం జరగలేదు. నిధులు సరి పోలేదన్న సాకుతో కాంట్రాక్టర్ అసంపూర్తిగా నిర్మాణ పనులు కానిచ్చి చేతులు దులుపుకున్నారు. మరో వైపు రాజధాని నిర్మాణం నేపథ్యంలో ప్రధాన రహదారి ప్రక్కనే గ్రంథాలయ భవనం నిర్మాణం జరగడంతో భవనం ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు చెప్పుకుంటున్నారు. రోడ్ల విస్తరణలో భాగంగా గ్రంథాలయ భవనమును తొలగించాల్సిన అవసరం వస్తుందేమోనన్న అనుమానాలు స్థానికులతో పాటు గ్రంథాలయశాఖాధికారులలోను వ్యక్తం మవుతున్నాయి. ప్రస్తుతం గ్రంథాలయ నిర్వహణ తుళ్ళూరు దళితవాడలోని కమ్యూనిటీ హాలులో జరుగుతోంది .దశాబ్దాల క్రితం నిర్మించిన కమ్యూనిటీ హాలు సైతం శిథిలావస్థకు చేరి నిర్వహణకు ఇబ్బదికరంగా మారింది. ఈ నేపథ్యంలో రాజధాని ప్రాంతమైన తుళ్ళూరులో గ్రంథాలయం నిర్వహణకు ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నిత్యావసరాల ధరలు నియంత్రణలో

**రేషన్ సరకులు ముందుగానే నిల్వ చేయాలి: మంత్రి సునీత**

**రాజధాని ప్రతినిధి,(హైదరాబాద్) :** రాష్ట్రంలో ధ్యంలో నిత్యావసర సరకులు, కూరగాయల ధరలు పెరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. ఆమె జిల్లాల కలెక్టర్లు,సంయుక్త కలెక్టర్లతో ఫోన్ సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా పరిస్థితులను సంబంధించి మే నెల కోటా పంపిణీ పూర్తయిన నేపథ్యంలో జూన్ కోసం ఇప్పటి నుంచే సరకులు డీలర్లకు సరఫరా చేయాలని సూచించారు. ఏయే జిల్లాల్లో ఎంతమేర నిల్వాలున్నాయన్న వివరాలను కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు మంత్రికి వివరించారు. బియ్యంతోపాటు, కిరోసిన్ నిల్వలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు.

# ఇళ్ళ పట్టాలు దక్కేనా...?

**రాజధానిప్రతినిధి,తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలో ఇళ్ళ పట్టాల సమస్య తెరపైకి వచ్చింది. రాజధాని ప్రకటనతో వ్యవసాయ భూములతోపాటు ఇళ్ళ స్థలాల ధరలు అనుహ్యంగా పెరిగాయి. ధరలు పెరగడంతో భూ ఆక్రమణలు చోటుచేసుకుంటున్నాయి. స్థల వివాదాలు, ఆక్రమణలు నిత్యకృత్యం అవుతున్నాయి. ఖాళీ స్థలం కనబడితే కబ్జా చేసేందుకు తెగబడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని ప్రాంతంలో ఇళ్ళ పట్టాల అంశం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజధాని ప్రాంతంలో ఎన్నో యేళు ళ్గా ఇళ్ళు నిర్మించుకుని ఎన్నో యేళ్ళుగా జీవనం సాగిస్తున్నప్పటికి ఇళ్ళ పట్టాలు లేని దురవస్థ నెలకొంది. సుమారు 30-35 యేళ్ళ క్రితం ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ ద్వారా ప్రభుత్వం పక్కా ఇళ్ళు నిర్మించింది. నిర్మాణ సమయంలో ఇంటి పట్టాలను లబ్దిదారుల నుంచి గృహనిర్మాణ శాఖాధికారులు సేకరించారు. కానీ ఇంతవరకు లబ్ది దారులకు తిరిగి వాటిని అందజేయలేదు. గృహ నిర్మాణ శాఖతో పాటు కొన్ని మత సంస్థలకు చెందిన నిర్వహకులు కూడా ఇదే రీతిలో ఇళ్ళ పట్టాలు సేకరించారని అంటున్నారు. గృహ నిర్మాణాలకు కొంత ఆర్థిక సాయం అందజేసిన మత సంస్థల నిర్వాహకులు ఇళ్ళ పట్టాలు చేజిక్కించుకొని మిన్నకుండిపోయారని బాధితులు వాపోతున్నారు. ఈ విషయమై ఈ యేడాది జనవరిలో జరిగిన ' జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పలు గ్రామల్లో ఈ అంశం ప్రస్థావనకు వచ్చింది. జనవరి 5 వతేదిన నేలపాడులో సిఆర్.డి.ఏ ల్యాండ్ డెరెక్టర్ బియల్.చెన్నకేశవులకు ఇళ్ళ పట్టాల విషయమై గ్రామస్థులలో కొందరు గృహనిర్మాణశాఖాధికారులై ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఇళ్ళ పట్టాలు తక్షణమే తిరిగి ఇచ్చివేయవలసినదిగా గృహనిర్మాణ శాఖ ఏఈ అన్వర్‌పాషా ఆదేశించారు. కానీ ఇంతవరకు ఇళ్ళ పట్టాలు దక్కలేదని బాధితులు వాపోతున్నారు. మరో వైపు గ్రామ పంచాయితీ అధికారులు స్థల దృవీకరణ పత్రాలు మంజూరు చేయడంలేదని, కొత్తగా గృహ నిర్మాణంకు దరఖాస్తు చేసుకోవాలన్న ఇంటిపట్టా కీలకమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్ళిన ప్రయోజనం లేకుండాపోయిందని వాపోతున్నారు. రాజధాని ప్రాంతంలోని ప్రతి గ్రామంలోను ఇళ్ళ పట్టాల సమస్య ఉందని ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# నా కూతురే హీరో...

ఆమె



తల్లిదండ్రులతో టీనా...



టీనాను అభినందిస్తున్న సీఎం కేజ్రీవాల్

**హీ**రోలంటే పురుషుడే కానక్కరలేదు. సమాజానికి మేలు చేసేవారు,సమాజ శ్రేయస్సును కోరుకునే వారు కూడా హీరోలే...బాధ్యతలను ప్రేమించేవారు, బాధ్యతలను నిర్వహించేవారు కూడా హీరోలే ... ఆ కోవలోకి చెందినవారే టీనా దాబీ... 2015 యూపీఎస్సీ నిర్వహించిన అత్యున్నత సర్వీసులు ఐఏఎస్, ఐపీఎస్‌లకు మరి ఇతర సర్వీసులకు నిర్వహించిన పరీక్షల్లో మొదటి ప్రయత్నంలోనే ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ సాధించారామె... లేడీ శ్రీరామ్ నుంచి డిగ్రీ పూర్తిచేసిన 22 ఏళ్ల టీనా దాబీ రాజకీయ శాస్త్రాన్ని మెయిన్ సబ్జెక్టుగా తీసుకున్నారు. ఈ సబ్జెక్టును ఎంచుకోవడంలో తన తల్లి దండ్రుల ప్రోత్సాహం ఎంతగానో ఉందన్నారు. తన తల్లి హిమాని దాబి, తండ్రి జస్వంత్ దాబి ఇద్దరూ ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసుల్లో ఉన్నవారే... తల్లిమాత్రం స్వచ్ఛంధ పదవీవిరమణ చేశారు. తన విజయానికి వారందించిన ప్రోత్సాహం మరువలేనదని, తన తల్లే తనకు రోల్‌మోడల్ అని ఆమె తెలిపారు. టీనా హర్యానా క్యాడర్‌ను ఎంపిక చేసుకుంటానికి కారణం చెబుతూ అక్కడ జనాభాలో ఆడపిల్లల నిష్పత్తి చాలా తక్కువ ఉందని, దాన్ని సవాలుగా తీసుకున్న తాను ఆ రాష్ట్రాన్ని ఎంచుకున్నానని తెలిపారు. మహిళా సాధికారతే తన లక్ష్యమని అందుకే ఆ రాష్ట్రంలో పనిచేయాలను కుంటున్నానని టీనా తెలిపారు. ఆమె విజయాన్ని గురించి తండ్రి మాట్లాడుతూ 'ఫలితాలు వెలువడిన రోజు నాజీవితంలో ఉత్తమమైన రోజ'ని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. టీనా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో పుట్టారు. అక్కడే ఆమె కార్మెల్ స్కూల్‌లో 7వ వరకు చదువుకున్నారు. తరువాత ఆమె తల్లిదండ్రులతోపాటు ఢిల్లీ వెళ్లారు. తల్లి హిమానీ దాబి బీటెక్ భోపాల్ నిట్‌లో చదివారు. టీనా పాఠశాల చదువు, ఇంటర్మీడియట్ అవగానే బీఏ లో చేరారు. దానికోసం రావూస్ ఐఏఎస్ కోచింగ్ తీసుకున్నారు. భారతరాజ్యాంగం, రాజకీయాలను తన చిన్ననాటినుంచి ఔపోసన పట్టారు. దీంతో రాజకీయ శాస్త్రంలో ఆమె జేఎన్‌యూ టాపర్‌గా నిలిచారు. అనర్గళమైన వాక్‌చాతుర్యం ఆమె సొంతం...చిన్నప్పటి నుంచి క్రమపద్ధతిలో చదవటంతో పరీక్షకు టెన్షన్ పడకుండా రాయగలిగానన్నారు.

## బెజవాడ జాయింట్ సీపీ బాధ్యతల స్వీకరణ

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** విజయవాడ నగర జాయింట్ పోలీసు కమిషనరుగా పి. హరికుమార్ (ఐపీఎస్) బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఐపీఎస్‌ల బదిలీల్లో భాగంగా, ఏలూరు రేంజ్‌డీఐజీగా పనిచేస్తున్న హరికుమార్‌ను విజయవాడకు బదిలీ చేశారు. అమరావతి రాజధాని ప్రాధన్యతను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పెంపుదల కోసం కొత్తగా పోలీసు కమిషనర్‌రేట్‌లో జాయింట్ కమిషనరు పోస్టును ప్రభుత్వం కేటాయించింది. తొలిసారిగా ఈ పోస్టుకు హరికుమార్‌ను నియమించింది. దీంతో స్థానిక సీపీ కార్యాలయంలో ఉదయం 11. 30 గంటలకు ఆయిన బ్యాధతలు స్వీకరించి, సీపీ గౌతమ్ సవాంగ్‌కు రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా సీపీ సవాంగ్‌తోపాటు పోలీసు అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

## మున్సిపల్ కమిషనర్లపై కలెక్టరు ఆగ్రహం

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** పెడన, మచిలీపట్నం మున్సిపాల్టీ ప్రాంతాల్లో ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తయినప్పటికీ,అడ్డంకిగా ఉన్న వాటిని తొలగించకుండా, సాంకేతిక అంశాల అనుమతుల సాకుతో జాప్యంపై కలెక్టరు బాబు అగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ వెళ్లి, అనుమతులతో తిరిగి రావాలని ఆయిన ఆదేశించారు. ఈ సమావేశానికి అసిస్టెంట్ కలెక్టరు సలోని సుడాన్, ఎన్. హెచ్.ఏఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. సురేషకుమార్ దిలిప్ బిల్డ్‌కాన్ సంస్థ ప్రతినిధులు ప్రాజెక్టు మేనేజర్ త్యాగాజి, సీనియర్ మేనేజర్ జయకాంత్ ఝా, టి. శ్రీనివాసరావు, జాతీయ రహదారి సాంకేతిక మేనేజర్ సీహెచ్ విద్యావాణి, ఎస్‌ఈఆర్‌డబ్ల్యూఎస్ టి. శ్రీనివాసరావు రైట్స్ లిమిటెడ్ రీజనల్ ఇంజనీర్ కె. విజయ్‌కుమార్, ఎస్ఈ ఆపరేషన్స్ ఎమ్. విజయ్‌కుమార్ హాజరయ్యారు.

## ఉర్దూ పాఠశాలల పనివేళల మార్పు

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలల పనివేళల్ని జూన్ 13వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకూ (ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1. 30 గంటలు వరకూ) మార్పు చేస్తూ.. విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వ్యులు విడుదల చేసినట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తి నరసింహారెడ్డి, సిహెచ్. జోసఫ్ సుధీర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్ జిల్లాల టీచర్ల బదిలీల్ని వెంటనే విడుదల చేసి, ఈ నెలాఖరులోపు కొత్త పాఠశాలల్లో చేరేలా.. ఉత్తర్వులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత కొన్నేళ్లుగా కుటుంబాలకు దూరంగా వుంటున్నందున మానసిక క్షోభకు వారంతా గురవుతున్నారని, ఆర్థికశాఖ ఆమోదం పొందినందున జాప్యం లేకుండా ఉత్తర్వులు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్ని బలోపేతం చేసేందుకుగాను రేషనలైజేషన్ కమిటీ సిఫ్సార్సులకు అనుగుణంగానే, రేషన్‌లైజేషన్ నిబంధన ఉత్తర్వులు విడుదల చేసేందుకు మానవ వనరుల అభివృద్ధిశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు.. జరిగిన సమావేశంలో హామీ ఇవ్వడం పట్లఎస్టీయూ నూతలు కత్తి నరసింహారెడ్డిచ సిహెచ్. జోసఫ్ సుధీర్‌బాబు హర్షం వ్యక్తం చేశారు.

**ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతభత్యాల మార్గదర్శకాల విడుదల : ఎస్‌టియూ**

ఎయిడెడ్ ఉపాధాయుల 4 క్వార్టర్ల జీతభత్యాలు ఆర్థికశాఖ ఆమోదించిన మార్గదర్శకాలు అమలు చేసేందుకు విద్యాశాఖ కమిషనర్ కె. సంధ్యారాణి డీఈవోలకు ఉత్తర్వులు విడుదల చేసినట్లు ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తి నరసింహారెడ్డి, సిహెచ్. సుధీర్‌బాబు తెలిపారు.

## విజయవాడ నుంచి మచిలీపట్నానికి నాలుగులైన్ల దారులు

- 93 శాతం భూసమీకరణ పూర్తి
- 'దిల్లీప్ బిల్డ్‌కాన్'కు బాధ్యతలు

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** అమరావతి రాజధానికి అనుసంధానంగా రహదారి పనుల విస్తరణలో జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది. విజయవాడ – మచలీపట్నం నాలుగులైన్ల రహదారి పనులకు అవసరమైన భూ సమీకరణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఈ పనుల్ని దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. ఇప్పటివరకూ 93 శాతం వరకూ సంస్థకు భూముల వివరాల్ని అందజేసి, పనుల వేగవంతానికి టీమ్ ఆఫ్ కృష్ణా సహకరించింది. దీన్ని విజయవాడ బెంజిసర్కిల్ నుంచి పెనుమలూరు, కంకిపాడు మీదుగా మచిలీపట్నం వరకూ 64 కిలోమీటర్ల పొడవుతో విస్తరిస్తారు. రహదారి మార్గంలోని ప్రజలకు సౌకర్యవంతంగా కంకిపాడు దగ్గర పనుల్ని పూర్తి చేసి, పుష్కరాల నాటికి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జిల్లా యంత్రాంగం చర్యకు సిద్ధమైంది. గ్రావెల్, ఇసుక, అవసరమైన నూజివీడు, విజయవాడ సబ్‌లెక్టర్‌తోను, జి. కొండూరు, విజయవాడ రూరల్, గన్నవరం, కంకిపాడు తహశీల్దార్లు, మైన్స్‌ఏడీ అధికారులకు బాధ్యల్ని అప్పగించారు. మెటల్ కోసం జి. కొండూరు పరిధిలోని 47 సర్వే నంబరులోను, రొయ్యూరు రీచ్ నుంచి ఇసుకను తీసుకెళ్లాలని కలెక్టరు ఆదేశించారు. ఈ జాతీయ రహదారి పనులు పూర్తయితే, విజయవాడ – మచిలీపట్నం మార్గంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారమౌతుంది. రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశముంది.

**పనుల నిర్వహణపై కలెక్టరు సమీక్ష**

విజయవాడ కలెక్టరు క్యాంపు కార్యాలయంలో విజయవాడ – మచిలీపట్నం నాలుగు లైన్ల విస్తరణ పనులపై సంబంధిత అధికారులపై కలెక్టరు బాబు సమీక్షించారు. దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ ప్రతినిధుల బృదంమంతా.. ఇబ్రహీంపట్నంలో కొనసాగుతున్న పనుల్ని పరిశీలించాలని ఆయిన సూచించారు. సోమా సంస్థ నిర్వహిస్తున్న.. దుర్గా ఫ్లై వోవరు నిర్మాణాల్ని, పుష్కర ఘాట్లు తదితర అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించి ఉత్తేజం పొందాలని అన్నారు. పనుల్లో జాప్యం కొనసాగితే, చర్యలు కఠినంగా ఉంటాయనీ, కంపెనీ పని తీరుపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు నివేదిక అందించడంలో వెనుకాడబోమని కలెక్టరు హెచ్చరించారు.

## పుష్కర అర్చకులకు గుర్తింపు కార్డులు తప్పనిసరి

- 31వ వరకు దరఖాస్తుల పంపిణీ
- స్థానికులకు తొలి ప్రాధాన్యం

**రాజధాని ప్రతినిధి– గుంటూరు :** కృష్ణా పుష్కరాల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహించే అర్చకులు, పురోహితులు, బ్రహ్మణులకు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు దేవదాయశాఖ ఉప కమిషనర్ (డీసీ) సునేష్‌బాబు చెప్పారు. గుంటూరులోని లాలాపేట వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పుష్కర ఏర్పాట్లపై అర్చకు, బ్రహ్మణ, పురోహితులు ఆయా సంఘాల ప్రతినిధులతో దేవాదాయ శాఖ డీసీ సురేష్ బాబు, ఏపీ కేబీ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. డీసీ మాట్లాడుతూ.. పుష్కరాలకు ప్రధానంగా 76 ఘాట్లు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. వీటిలో 40 వీఐపీ, 36 ఇతర ఘాట్లు నిర్మించినట్లు పేర్కొన్నారు. అర్చక, బ్రహ్మణ, పురోహితులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయనుందన్నారు. గుర్తింపు కార్డుల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దేవాదాయ శాఖకు చెఉందిన గుంటూరు, తెనాలి, సత్తెనపల్లి, నర్సరావుపేట, బాపట్ల రేపల్లె ఇన్స్‌పెక్టర్ల వద్ద దరఖాస్తులు ఉచితంగా పొందవచ్చున్నారు. భర్తీ చేసిన దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు జత చేసి గుంటూరు ఏసీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఏసీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిర్ధేశించిన ఘాట్లలోనే స్నాన సంకల్పం, నదితర్పణలు, పిండ ప్రధానాలు, మూసివాయ నాలు నిర్వహించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ, గుర్తింపు కార్డుల జారీలో స్థానికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లాలోని వారి దరఖాస్తులు పరిగణలోకి తీసుకున్న తర్వాత ఇతర జిల్లాలకు చెందిన వారిని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆయాసంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. పుష్కరాల సమయంలో ఎండ, వానకు ఇబ్బందిపడకూండా ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయించాలని కోరారు. సమావేశంలో డీసీ కార్యాలయ పర్యవేక్షకులు సుధాకర్, ఆంజనేయులు, అర్యక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వరశాస్త్రి, జిల్లా కార్యదర్శి యేద్యూరి శ్రీనివాస్, బ్రహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిపురపు శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు ముత్తిన సుబ్బారాయశాస్త్రి, కార్యదర్శి గుండెపూడి కృష్ణశర్మ, జిలాలోని అర్చకులు జంధ్యాల వెంకటాచల సుబ్బరాయశాస్త్రీ, కార్యదర్శి గుండెపూడి కృష్ణశర్మ, జిల్లాలోని అర్చకులు, పురోహితులు పాల్గొన్నారు.

## అమరావతికి తరలింపుపై స్పష్టత ఇవ్వండి



- సీఎస్‌ను కోరాలని ఐఏఎస్‌ల నిర్ణయం
- అవసరమైతే జనరేటర్లతో కరెంట్, ట్యాంకర్లతో నీళ్లు ఇస్తామంటున్న మంత్రి

**రాజధాని ప్రతినిధి – హైదరాబాద్ :** రాజధాని అమరావతి ప్రాంతమైన వెలగపూడిలో నిర్మిస్తున్న తాత్కాలిక సచివాలయానికి తరలివెళ్లడంపై స్పష్టత ఇవ్వాలని ఐఏఎస్ అధికారులు కోరుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టక్కర్‌ను కలిసి కోరాలని ఇటీవల జరిగిన ఐఏఎస్ అధికారుల సమావేశంలో నిర్ణయించారు. జూన్ 27న తేదీన తాత్కాలిక సచివాలయానికి తరలి వెళ్లాల్సిందేనని మంత్రి నారాయణ వెల్లడించారు. అయితే వెలగపూడిలో నిర్మాణంలో ఉన్న తాత్కాలిక సచివాలయం డిసెంబర్‌కు గానీపూర్తి కాదని సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఐఏఎస్‌ల సంఘం ఇటీవల లేక్‌వ్యూ అతిథి గృహంలో సమావేశమై సచివాలయానికి 12 మంది ఐఏఎస్ అధికారులు హాజరయ్యారు. తాత్కాలిక సచివాలయం పూర్తికాకుండా అక్కడికి వెళ్లి ఎలా పనిచేస్తామన్నారు. తాత్కాలిక సచివాలయానికి నీటి సరఫరా ఎక్కడి నుంచి చేస్తారో ఇప్పటి వరకు స్పష్ట లేదని, అలాగే విద్యుత్ సౌకర్యం కూడా లేదని వారు గుర్తుచేశారు. ఈ విషయాలని మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్తే.. నీటిని ట్యాంకుర్ల ద్వారా సరఫరా చేస్తామని, జనరేటర్ల ద్వారా విద్యుత్ అందిస్తామని చెప్పినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయాలన్నిటినీ సీఎస్‌కు విన్నవించాలని ఐఏఎస్‌ల సమావేశం నిర్ణయించింది.

**ఐటీ శాఖది అదేం తీరు..**

ముఖ్యమంత్రి కార్యాలయంలో ఐటీ శాఖను చూస్తున్న సంయుక్త కార్యదర్శి ప్రద్యుమ్న ఉన్న పళంగా ఆదేశాలు జారీ చేసి ఐటీ శాఖ ఉద్యోగులను విజయవాడకు తరలించడంపైనా సమావేశం చర్చించింది. ఐటీ శాఖ మంత్రికి కూడా కనీస సమాచారం ఇవ్వకుండా ఆ శాఖ ఉద్యోగులను విజయవాడకు తరలించారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఐటీ శాఖను చూస్తున్న అధికారినే అదే శాఖ ఇంచార్జి కార్యదర్శిగా నియమించడంపై ఉన్నతాధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని అధికార యంత్రాంగం వ్యాఖ్యానిస్తోంది. అంతే కాకుండా సంయుక్త కార్యదర్శి హోదాలో ఉన్న ప్రద్యుమ్న ఐటీ శాఖ కార్యదర్శి అంటూ జీవోలు జారీ చేయడాన్ని ఉన్న తాధికారులు తప్పుపడుతున్నారు.

## సూపర్ రైళ్లకోసం టెస్ట్ ట్రాక్

- తొలిసారి నిర్మిస్తున ఇండియన్ రైల్వే
- విదేశ నూతన రైళ్లకు దీనిపైనే ట్రయల్ రన్
- 20 కిలోమీటర్లకు రూ.100 కోట్లు

**రాజధాని ప్రతినిధి – న్యూఢిల్లీ :** హై స్పీడ్ రైళ్ల కోసం ఇండియన్ రైల్వే తొలిసారిగా 20 కిలోమీటర్ల టెస్ట్ ట్రాక్‌ను నిర్మించనుంది. రాయ్‌పూర్ సమీపంలో నిర్మించే ఈ ట్రాక్‌పై హై యాక్సిల్‌లోడ్ వ్యాగన్లకూ ట్రయల్ రన్ నిర్వహిస్తారు. ప్రస్తుతన్నమున్న రైల్ నెట్‌వర్క్‌పై కొత్త రైళ్లకు ట్రయల్ నిర్వహిస్తే ట్రాఫిక్ ఆలస్యానికి దారితీస్తోందని, అంతేగాక అన్ని రకాల పరీక్ష పరిస్థితులకు ఇవి సరిపోవడం లేదని రైల్వే మంత్రిత్వ వాఖలో సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం నిర్మిచనున్న టెస్ట్ ట్రాక్‌పై అమెరికా, జపాన్, దక్షిణ కొరియా తదితర దేశాల నూతన రైళ్లకు ట్రఆయల్ రన్ నిర్వహిస్తారని చెప్పారు. ఇలా ట్రయల్ నిర్వహించే సమయంలో మరేతర రైలును ఈ ట్రాక్‌పై అనుమతించరు. ఇతర సమయాలలో మాత్రం రోజువారీ రైళ్లు వీటిని నడిచేందుకు అనుమతిస్తారు. 20 కిలోమీటర్ల పొడవున టెస్ట్ ట్రాక్ నిర్మాణానికి, ఐదు కిలోమీటర్ల లూప్‌లైన్‌తో కలిపి రూ.100 కోట్లు ఖర్చువుతుంది. వివిధ పరిస్థితులకు సరిపోయే ఈ తరహా ట్రాక్‌ల నిర్మాణ ఆవశ్యకత ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ, వీటిపై పరిశోధన జరిపి, అభివృద్ధి చేయడానికి సంబంధించిన పరీక్షలు, లోకోమోటిక్‌లకు ఆమోదం తెలిపే పరీక్షలు వ్యక్తిగత శిక్షణ తదితర అవసరాలకు వినియోగిస్తారు. రైల్వేకు మౌలిక సదుపాయలకు సంబంధించి ఎదురువుతున్న అడ్డంకులకు మెరుగైన, వినూత్న పరిష్కారాలు కనుగోవడంలోనూ టెస్ట ట్రాక్‌లు ప్రయోజనకరంగా ఉంటాయిని ఓ అధికారి చెప్పారు.

## త్వరలో సోలార్ రైలు

**భారత రైల్వే మరో గొప్ప విజయం సాధించిబోతోంది. మౌలిక సదుపాయాల రంగంలో మరో నూతన దశకు చేరుకోనుంది. ఈ నెల చివరకి జోధ్‌పూర్‌లో సౌర విద్యుత్‌తో నడిచే మొట్టమొదటి రైలును ప్రయోగాత్మకంగా నడపనున్నారు.**



**న్యూఢిల్లీ :** భారత రైల్వే మరో గొప్ప విజయం సాధించబోతోంది. మౌలిక సదుపాయాల రంగంలో మరో నూతర దశకు చేరుకోనుంది. ఈ నెల చివరికి జోధ్‌పూర్‌లో సౌర విద్యుత్‌తో నడిచే మొట్టమొదటి రైలును ప్రయోగాత్మకంగా నడపనున్నారు. పూర్తిగా సౌరవిద్యుత్‌తో నడిచే రైలును ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి. బహూశా ప్రపంచంలోనే ఇది మొట్టమొదటి ప్రయోగం. రైలు మొత్తానికి సౌర విద్యుత్ ప్యానల్‌న్ను ఏర్పాటు చేస్తారు. జోధ్‌పూర్‌లో ఈ రైలుకు కావలసిన బోగీలను తయారు చేస్తున్నారు. ఒక్కొక్క బోగీల 12 సైర విద్యుత్ ప్యానల్స్‌ను అమర్చుతారు. ఇప్పటికే ఆరు బోగీలకు సంబంధించి ప్రాథమిక పనులన్నీ పూర్తయ్యాయి. నొయిడాకు చెందిన జాక్సన్ ఇంజినీర్స్ లిమిటెడ్ కంపెనీ ఈ బోగీలను తయారుచేసింది. ప్రతి బోగీకి పైన 12 సౌర విద్యుత్ ప్యానల్స్‌ను బిగిస్తారు. సాధారణ పరిస్థితుల్లో ఒక్కొక్క ప్యానల్ 300 వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. మొత్తం 12 ప్యానల్స్ కలిసి 3,6 కిలో వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. బోగీల లోపల సీఎఫ్ఎల్ లైట్లు, ఫ్యాన్లు పనిచేయడానికి 1.5 కిలోవాట్ల విద్యుత్ అవసరమవుతుంది. ప్రతి సంవతసంరం 230 టన్నుల కార్బన్‌డైఆక్సైడ్ (విషవాయువు) విడుదలను తగ్గిం చాలని రైల్వేలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. 90,800 లీటర్ల టీజిల్‌ను ఒక్కొక్క ర్యాక్‌కి ఆదా చేయాలని రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది. సౌర విద్యుత్ ప్యాపల్స్‌ను ఉపయోగించడం వలన ఆదా అవ్వడమే కాక, వాతావరణంలోకి విడుదలయ్యే కాలుష్యాన్ని తగ్గించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రస్తుతానికి రైల్వేలు సౌర విద్యుత్ ప్యానల్స్‌ను నాన్ ఏసీ బోగీలపైన మాత్రమే బిగిస్తున్నారు. ఇప్పటికే మైసూరు – చెన్నై,శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌క5ఇ 2015 జూన్‌లో సౌర విద్యుత్ ప్యానల్స్‌ని అమర్చి ప్రయోగాత్మకంగా పరీక్షించారు. త్వరలో తాజ్ ఎక్స్‌ప్రెస్‌కు కూడా సోలార్ ప్యానల్స్‌ను బిగించనున్నారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో 1000 మెగావాట్ల సౌర విద్యుత్‌ని ఉత్పత్తి చేయాలని రైల్వేను లక్ష్యంగా నిర్ణయోగించడం ద్వారా ఒక్కొక్క రైలుకు ఏడాదికి 82 లక్షల రూపాయలు ఆదా చేయవచ్చునని అంచనా వేస్తున్నారు.

## రూ. 60కే ఫ్యాన్

**24 నెలల సులభ వాయిదాలతో పంపిణీకి కసరత్తు..**

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** ఇంధన పొదుపు కోసం వినియోడదారులకు సేవలందించాలన్న ఆలోచనలతో ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకూ ఇంటికి రెండు ఎల్ఈడీ బల్బుల్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి, అతి తక్కువ విద్యుత్ ఖర్చుయ్యే.. స్టార్ ఫ్యాన్లనూ అందజేసేందుకు సిద్ధమైంది. నెలవారీ సులభ వాయిదా పద్ధతుల్లో వాటిని పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ఈ పథకానికి అనుమతివ్వాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ)ని దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఏస్పీడీసీఎల్) కోరగా, సంస్థ ప్రతినిధులు ఫ్యాన్ల విక్రయాలకు చెందిన సమగ్ర నివేదికను అందజేసినట్లు తెలిసింది. ఏపీఈఆర్‌సీ అనుమతి వచ్చిన వెంటనే.. సులభ వాయిదా పద్ధతిలో ఫ్యాన్ల విక్రయానికి రంగం బజాజ్, ఉషా కంపెనీలకు చెందిన ఫ్యాన్లను పంపిణీ చేస్తారు. ఒక్కో ఫ్యాన్ ధన రూ. 1, 400 ఉండగా, వాటిని 24 నెలలపాటు ప్రలినెలా దాదాపు రూ. 60 చొప్పున సులభ వాయిదాల్ని, వారి నెలవారీ విద్యుత్తు బిల్లుతోపాటు జమచేసి వసూలు చేస్తారు. ఈ వాయిదాల సొమ్ము చెల్లించకుంటే, వినియోగదారుడి విద్యుత్తు సరఫరా నిలిచివేయాలన్న నిబంధనను విధించినట్టు తెలిసింది. వాయిదాల పద్ధతి అవసరం లేదనుకునే వారికి రూ. 1,260కే ఫ్యాన్ ఇస్తారు. ఫ్యాన్ల పంపిణీ పథకంపై విద్యుత్తు పంపిణీ సంస్థలు అసంతృప్తిగా ఉన్నట్లు వినియోగదారుడు నేరుగా విద్యుత్ ఉండబోదు. దీంతో విద్యుత్‌శాఖాధికారులపై వారంతా ఆగ్రహం వ్యక్తం చేసే ప్రమాదముంది. భవిష్యత్తు పరిణామాల్ని దృష్టిలో ఉంచుకుని, వాయిదా పద్ధతిలో ఫ్యాన్లు పద్ధతికి విద్యుత్ పంపిణీ సంస్థలు ఆశక్తి చూపడంలేదని తెలిసింది. ఫ్యాన్ల పథకానికి సంబంధించిన పూర్తి నివేదిక రావాల్ని ఉంది. జిల్లాలో తొలిసారిగా పైలెట్ ప్రాజెక్టు నిర్వహించి, ఎదురైన అనుబవాల్ని, సమస్యలపై కసరత్తు చేసి, ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.


## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహ బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE
అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

దేవాలయాల చరిత్ర మాస పత్రికకు ముఖ్య కేంద్రాలలో ఏజెంట్లు, విలేకరులు కావలెను. ఆసక్తిగలవారు తమ బయోడేటా, వివరాలను మెయిల్‌కు పంపించండి
మెయిల్ అడ్రస్ : gopuram2015@gmail.com
సెల్ నంబర్ : 9553412727, 8688664064

స్వస్తిశ్రీచాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

12 రాశుల ఫలితాలు
**మే - 22 - 28**

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 9032450197

**మేషరాశి:** 07 నుండి 13 సం॥ల వయస్సు వారికి ధైర్యసాహసాలు చేతి వృత్తులు- ఇంజనీరింగ్ హస్తకళా విద్యలందు మంచి ఆసక్తి చూపుట ఐఎయస్.ఐపియస్.ఐటిఐ రంగములందు అభివృద్ధి స్త్రీలకు ప్రత్యేక సర్వవిద్యలందు అభివృద్ధి అదృష్టం లాటరీయోగం వివాహాది శుభకార్యాలు కొనసాగుట శని గ్రహారాధన వల్ల సర్వం శుభము కలుగుట స్త్రీలకు అందరి సహకారాలు లభించుట పురుషులకు మిశ్రమ ఫలితం.

**వృషభరాశి:** 14 నుండి 20 సం॥ల వయస్సు వారికి మహారాణి యోగం వివాహాది శుభకార్యాలు ప్రయత్నాలు కొనసాగుట విద్యారంగంలో వారికి హస్తకళ, టెక్నికల్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్ వేర్ రంగములందు అబివృద్దిలోపల అంతర్గిత: ఆర్ధిక లోపం బందుమిత్రుల సహకారంతో అబివృద్ధి నిదానమే ప్రధానంగా ఆలోచనలతో ముందు భవిషత్‌కు అడుగులు వేయుట అనేక మానసిక టెంక్షన్స్‌లో అభివృద్ధి.

**మిథునరాశి:** 21 నుండి 26 సం॥ల వయస్సు వారికి ధైర్యంలోపం కాని సర్వవిధాలుగా అబివృద్ధి ప్రతివిషయం అడిగి తెలుసుకొని ముందుకు సాగుట వారి అబివృద్ధి ఆలోచనలు చూచి అందరి సహకారం లభించుట సదా ఎల్లవేళల వ్యవహారిక ఉద్యోగం.వృత్తియందు లాభము భవిష్యత్‌ను ముందుగానే ఊహించుట వివాహాది శుభకార్యాలు ప్రయత్నాలు ఫలించుట స్త్రీలకు శుభం.పురుషలకు మిశ్రమ యోగం.

**కర్కాటక రాశి:** 27 నుండి 32సం॥ల వయస్సువారికి తల్లి, తండ్రు, స్త్రీలు, వివాహాది శుభకార్యాలు వల్ల సర్వ విదాలుగా లాభాలు సంతానం విషయంలో చికాకులు వారి అభివృద్ధికి తీవ్ర కష్టం చేయుట సదా ఎల్లవేళల లాభాలు పొందుట హార్డ్‌వేర్, ఇంజనీరింగ్ రంగంలో అభివృద్ధి కొన్ని సందర్భములో అనాలోచితం మొత్తం మీద కావలసినంత వరకు వచ్చి లోపల సంతృప్తి చెందుట.

**సింహరాశి:** 33 నుండి 39 సం॥ల వయస్సు వారికి అదృష్టం లాటరీయోగం.సర్వ విదాలుగా లాభాలు స్థిరచరాస్తులలో చికాకులు తల్లి, తండ్రి,భార్య, భర్త అరోగ్యాలు జాగ్రత్తలు పురుషులకు బలహీనం సంతానం ద్వారా ఖర్చులు శుభకార్యాలు అనుకూలించుట మొత్తంమీద అనేక టెంక్షెన్స్‌లో స్త్రీలకు శుభకార్యములు జరుగుట పురుషులకు ప్రయత్న కార్య సిద్ధి మిశ్రమయోగం స్త్రీలు అనుకూలత.

**కన్యరాశి:** 40 నుండి 45 సం॥ అ వయస్సువారికి జీవన పోరాటం ప్రతి విషయం పై అనేక అనుభవాలు అలోచనలు తద్వారా హెడ్ ఫవర్ వీక్ చేయవలసిన పనులు చేయక అనవసరమైన పనులు చేయుట స్త్రీలు నిదానం రహస్యం అన్నట్లు వారి వారి జీవితాలను క్రమ మార్గంలో నడిపించుకొనుట పురుషులు వశ్యులు అంతర్గిత: అవమానాలు అసనిందలు అనుకోకుండా శుభకార్యములు ఫలించుట.

**తులారాశి:** అనుకోకుండా వివాహాది శుభకార్యాలు కుదురుట అన్నివిధాలుగా అదృష్టంలాటరీ యోగం ఆందోళన, అంతర్గిత:, ఆతురతతో పాటు మాటలు నిర్వాహాలు గిల్లి గిల్లించుకోకుండా ఉంటే అంతా శుభమే సంతాన విషయాలలో చికాకులు అన్నదమ్ముల ఆస్తుల పంపకాలు సోదర, రీ, మణులతో చర్చలు జరుపుట ప్రతి విషయంలో ఒక చర్చగా మారుట.

**వృశ్చికరాశి:** 53 నుండి 58 సం॥ల వయస్సు వారికి వృత్తి వ్యవహారాలలో చికాకులు శత్రుత్వం తల్లి, గృహం, సర్వసుఖాలు, యందు చర్చనీయాంశం, ప్రతివిషయం అందరితో చర్చానీయాంశం టెంక్షన్స్ నిద్ర లేకపోవుట స్త్రీలు భార్య మహారాణి యోగం అధిక ఖర్చులు సంతానంకు అనుకోకుండా వివాహాది శుభకార్యములు జరుగుట దాని వల్ల లాభాలు అంతర్గిత: ఆత్మ సంతృప్తి పొందుట.

**ధనస్సు రాశి:** 59 నుండి 65 సం॥ల వయస్సు వారికి అప్తఅవమాన భంగములు సర్వ శుభకార్యాచరణ వల్ల లాభము అబివృద్ధి ధైర్యం తక్కువ అందువల్ల ఆచిచూచి జీవితంలో అడుగులు వేయుట నిదానంగా అయినా సరే ప్రతి కార్యము జయం పొందుట స్త్రీలు అంతర్గిత: సహకారం చేస్తారు. మొత్తంగా బెటర్‌మెంట్ ఆఫ్ లైఫ్ లీగింగ్ సంతాన విషయం అబివృద్దిలో అటంకాలు ఆందోళనలు..

**మకరరాశి:** 66 నుండి 72 సం॥ల వయస్సువారికి మొత్తంగా నోటితో చెలగాటం చెలామణి కొంతమంది చేతులలో అస్తవ్యస్తం సంతాన విషయంలో చికాకులు అంతర్గిత: సమస్యలు గోపతనం సన్యాసంలో రాజయోగం తక్కువ స్థాయి వారి దగ్గర వారికి అనుకూలంగా ప్రవిర్తంచుట భూ వ్యవహారిక చిక్కులు స్త్రీలు నిదానం. రహస్యంగా సర్వకార్యములు జరుపుకొనుట పురుషులు మిశ్రమ ఫలితాలు పొందుట.

**కుంభరాశి:** 73 నుండి 80 సం॥ల వయస్సు వారికి అనేక మానసిక టెంక్షన్స్ ఆందోళన, ఆతురత సన్యాస యోగంలో మహారాణి/రాజు యోగం,గృహ అలంకరణ అభరణ వస్తువులకు ఖర్చులు చేయుదురు బహీర్గత: అసంతృప్తి అంతర్గత: స్త్రీలకు ఆత్మ సంతృప్తి పురుషులకు మిశ్రమ అసంతృప్తి పురుషులకు ఆస్తి వ్యవహారాలలో చర్చలు స్త్రీలవల్ల అనుకూలత వల్ల లాభాలు పొందుట స్థిరత్వం పొందుతారు.

**మీన రాశి:** 0 నుండి 6 సం॥ల వయస్సు వారికి వివాహాది శుభకార్యములు నేరవేరును జీవితంలో చిత్ర విచిత్రంగా నడుస్తుంది.ఉందాలేదా ఏమి జరుగుతుంది ఆలస్యం అయిన అంతా శుభము కలుగుట సహకారాలు ఉంటాయి.ప్రతి విషయం చర్చలు సంతాన విషయంలో కొంత ఆందోళన దైవారాధనలతో అంతా శుభము కలుగుట అందరు మాటకు కట్టుబడి ఉండుట- పురుషులకు ప్రతిరాశివార్ని శని ఆరాధన మంచిది -తైలాభిషేకం, రాహు, కేతువు, క్షీరాభిషేకం శివాభిషేకం చేయుట మంచిది.

## సత్తా చాటిన భారత నౌకలు

**ముగిసిన సుదీర్ఘ విన్యాసాలు**

**రాజధాని ప్రతినిధి, (విశాఖపట్నం) :** విదేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలను బలోపేతం చేయడానికి నిర్వహించే సుదీర్ఘ విన్యాసాలు ముగిశాయని నేవీ వర్గాలు తెలిపాయి. ఈ విన్యాసాల్లో భారత నౌకాదళానికి చెందిన తూర్పు నావికాదళం (ఈస్టన్ ఫ్లీట్) నౌకలు పాల్గొన్నాయి. వాయువ్య పసిఫిక్ మహాసముద్రంలో ఆరు దేశాలకు చెందిన నౌకలతో జరిగిన విన్యాసాల్లో మన దేశానికి చెందిన దేశానికి చెందిన ఐఎన్ఎస్ సాత్పురా,సహ్యాద్రి వంటి పలు నౌకలు పాల్గొని సత్తా చాటాయి. ఈ విన్యాసాలకు ఈస్టన్ ఫ్లీట్‌రియర్ అడ్మిరల్ ఎస్వీ బొకారే సారథ్యం వహించారు. మన దేశానికి చెందిన నౌకలు వియత్నాంలో కామ్‌రన్ బే లో, ఫిలిప్పీన్స్‌లో సుబీర్ బే లో, జపాన్‌లో ససిబో బే లో,దక్షిణ కొరియాలో బుసాన బే లో, రష్యాలో వ్లాడీవోస్టాక్ బే లో, మలేషియాలో పోర్టు క్లాంగ్ బే లో విన్యాసాలు జరిపాయి.

## సుప్రీంకోర్టును ఆశ్రయించైనా నిలిపివేస్తాం...

**తెలంగాణ ప్రాజెక్టులపై ఉపముఖ్యమంత్రి కేఈ వ్యాఖ్య**

**రాజధాని ప్రతినిధి,(వెల్దుర్తి) :** తెలంగాణ ప్రభుత్వం నిర్మించతల పెట్టిన సాగునీటి ప్రాజెక్టులను అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించైనా నిలిపివేయిస్తామని ఉపముఖ్యమంత్రి ఏఈ. కృష్ణమూర్తి పేర్కొన్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తిలో పత్తికొండ నియోజకవర్గ తెదేపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి విషయానికి దిల్లీకి వెళ్లే జగన్ ప్రత్యేక హోదా విషయాన్ని ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు. కృష్ణా జాలాలు రాయలసీమకు రాకుండా చేసిన ఘనత వై. ఎస్.రాజశేఖరరెడ్డికే దక్కుతుందని విమర్శించారు. అనంతరం కేఈ వెల్దుర్తి మండలం రామళ్లకోటలో ఇంకుడుగుంత తవ్వకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసలు శుభ్రపరచవలసిందెక్కడ ?



డా॥ మంతెన సత్యనారాయణ రాజు

**మ**న శరీరంలో నిరంతరం జరిగే జీవక్రియలో అనేక చెడు పదార్థాలు విడుదల అవుతూ వుంటాయి. విడుదలైన చెడు బయటకు పోవడానికి శరీరం ఏరోజుకారోజు ప్రయత్నింస్తుంది. ఈ చెడు నిలవ కుండా ఎప్పటికప్పుడు బయటకు పోతే శరీరానికి ఏ ఇబ్బందీ ఉండదు. నాగరికత పెరిగిన దగ్గర్నుండీ మనిషికి తినడమే తప్ప వదలడానికి సరిగా కుదరడం లేదు. శరీరంలోపల చెడు బాగా పేరుకొని పోవడం వలన దుర్వాసనలు బయటకు వస్తూ వుంటాయి. ఈ దుర్వాసనల నుండి రక్షించుకోవడం కోసం పేస్టులు, సబ్బులు, పౌడర్లులు, ఫినాయిల్స్ మొదలగు వాటిని ప్రత్యామ్నాయంగా వాడుతున్నాడే తప్ప, వాటిని వాడవలసిన అవసరం మనకెందుకు కలుగుతుందో ఆలోచించడం లేదు. మనలోని చెడు బయటకు వచ్చేనందుకు బాత్‌రూమ్, లెట్రిన్ కంపుకొడుతుంటే వాటిని ఫినాయిల్ పోసి చీపురుతో కడుకుంటున్నారే కాని ఆ కంపు దాగియున్న మన లోపలి శరీరాన్ని మాత్రం ఏనాడూ కడగటం లేదు. ఒకవేళ బాత్‌రూమ్‌ను కడిగే ఖాళీ లేక పోతే స్త్రీలు, పనిమషినైనా పెట్టి కడిగేస్తారే తప్ప వదిలిపెట్టరు. ఆ ఇల్లు అంటే అంత శ్రద్ధ. కానీ ఈ జీవుడుండే దేహమనే ఇంటిని ఏనాడైనా అంత శ్రద్ధతో లోపల పరిశభ్రం చేస్తున్నారా? ఈ ఆలోచన ఇంతవరకూ మీకు రాలేదా? ఇది ఉంత పొరపాటో చూడండి. ఇకనైనా మీ ఇంటిలాగా ఈ ఒంటిని కూడా కాస్త పట్టించుకోండి. ఆరోగ్యం ఎందుకు రాదో చూద్దాం. మీ శరీరాన్ని మీరు లోపల శుభ్రపరచదలచుకున్నారు. కాబట్టి దానిని దేనితో శుభ్రంచేయాలి? ఎప్పుడు శుభ్రం చేయాలి? పరిగా వదలని వారు ఏమి చేయాలి? ఇక ముందు చెత్త పేరుకోకూడదంటే ఏ రకంగా బ్రతకాలి? ఇవన్నీ ఘనం ఇపుడు తెలుసుకొని శరీరం లోపల శుభ్రం చేసుకోవడానికి ముహూర్తం పెట్టుకుందాం.

### మన శరీరంలో పుట్టే కాలుష్యాలేమిటి ?

మన శరీరం కొన్ని వేల కోట్ల జీవకణాల సముదాయము. కొన్ని కోట్ల జీవకణాలు కలిస్తే ఒక అవయవము అవుతుంది. కొన్ని అవయవాలు కలిస్తే ఈ శరీరం తయారవుతుంది. అలాంటి శరీరం జీవించాలంటే లోపల జీవకణాలలో జీవకార్యం నడవాలి. జీవకార్యానికి అతిముఖ్యమైన అవసరాలు మూడు. అవి గాలి, నీరు, ఆహారము. ఈ మూడూ వాయు, ద్రవ, ఘనరూపాలలో మనకు అందుబాటుగా ఈ ప్రకృతిలో లభిస్తున్నాయి. మనలోని జీవకణాలు మనం అందించిన గాలిని, నీరుని, ఆహారాన్ని అందుకుని, జీవకారాన్ని నిర్వహించి శక్తిని (వేడిని) ఉత్పత్తి చేస్తాయి. అవి శక్తిని ఉత్పత్తి చేసినంత కాలం మనం జీవించి ఉంటాము. ఎక్కడన్నా ఒక పదార్థం దహనం చెందే శక్తిని ఉత్పత్తి చేస్తే, అక్కడే వ్యర్థపదార్థాలు కూడా విడుదల అవుతాయి. ఉదాహరణకు పొయ్యిలో పుల్ల నుండి వేడివచ్చినప్పుడు బొగ్గు, బూడిద, పొగవచ్చినట్టుగా మనలో కూడా జీవకణాలలో వ్యర్థ పదార్థాలు పుడుతాయి. అవి కార్బన్-డై-ఆక్సైడ్ (వదిలే గాలి), చెమట, మూత్రం మలం మొదలగునవి. ప్రతి రోజు ఆయుష్షు అయిపోయి కొన్ని కోట్ల జీవకణాలు చనిపోతాయి. చనిపోయిన కణం, శవం లాంటిది. ఆ మృత కణాలు శరీరానికి ఒక విధమైన వర్థం పదార్థం లేదు కాలుష్యం పదార్థం. ఈ వ్యర్థపదార్థాలన్నింటిని శరీరం ఏ రోజురోజుకు వదిలివేయడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది. మనం మరి వాటిని వదలనిస్తున్నామా? లేదా ఉందనిస్తున్నామా? తెల్సుకుందాం ( వచ్చేవారం)

# 23న ఆచంటలో మినీమహానాడు

**ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు హాజరు**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పితాని

**రాజధాని వార్తలు ప్రతినిధి, ఏలూరు :** తిరుపతిలో ఈ నెల 27, 28, 29 తేదీలలో జరిగే జాతీయస్థాయి మహానాడుకు ముందు ఆయా జిల్లాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీమహానాడులు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఈ నెల 23వ తేదీన ఆచంటలోని మార్కెట్‌యార్డు ప్రాంగణంలో జిల్లాస్థాయి మినీమహానాడు జరగబోతోంది. రాజ్యసభ సభ్యురాలు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించాలని, జిల్లాలోని 15 నియోజకవర్గాల నుండి ముఖ్యమైన కార్యకర్తలు, నాయకులు, వివిధ కేడర్‌లలో వున్న ప్రజాప్రతినిధులను సమీకరించాలని జిల్లా పార్టీ నిర్ణయించింది. తొలుత ఈ కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీన నిర్వహించాలని భావించారు. కానీ ఉండి తదితర నియోజకవర్గాల్లో మినీమహానాడులు జరుగుతున్న నేపధ్యంలో తేదీని మార్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా వ్యవహరిస్తున్న శాసనమండలి సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ఇప్పటికే జిల్లాలో మకాం చేసి శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రి తదితరులతో చర్చించారు. పార్టీ ముఖ్యనాయకులందరితో మాట్లాడుతూ జిల్లా మహానాడు, తిరుపతిలో జరిగే జాతీయస్థాయి మహానాడును జయప్రదం చేయాలని ఆయన దశా, దిశ నిర్దేశం చేస్తున్నారు. ఇంకా పరిశీలకులుగా శాసనమండలి సభ్యులు వైబి రాజేంద్రప్రసాద్, మహమ్మద్ రంజిత్, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావు హాజరవుతున్నట్లు రాష్ట్ర కార్యాలయం నుండి జిల్లా కార్యాలయానికి వర్తమానం అందింది. ఇంకా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి పీతల సుజాత, ఎంపిలు మాగంటి బాబు, మాగంటి మురళీమోహన్, ఎంఎల్‌సిలు అంగర రామమోహనరావు, ఎండి షరీఫ్ హాజరవుతున్నారు. ఇప్పటికే ఆచంట శాసనసభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మహానాడు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. శుక్రవారం ఆచంట మార్కెట్‌యార్డు ఆవరణలో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆచంట నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులతోపాటు ఎఎంసి ఛైర్మన్ కేతా సత్తిబాబు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు ఉప్పలపాటి సురేష్, పార్టీ ముఖ్య నేతలు తమనంపూడి శ్రీనివాసరెడ్డి (బుల్లా), తేతలి రాజారెడ్డి, బుగ్గల నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. వీరు మహానాడు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇంకా జిల్లా నలుమూలల నుండి వచ్చే తెలుగుదేశం కేడర్‌కు ఆచంట నియోజకవర్గం ఆతిథ్యం ఇస్తున్నందువల్ల ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని పితాని సత్యనారాయణ స్థానిక నాయకులను ఆదేశించారు. పార్టీలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు స్వగృహప్రవేశం చేసిన నేపథ్యంలో నరసాపురం నియోజకవర్గం నుండే కాకుండా జిల్లావ్యాప్తంగా ఆయన అనుచరులు, అభిమానులు హాజరుకాబోతున్నారు.

**తిరుపతికి 15 వేల మంది..**

తిరుపతిలో జరిగే జాతీయస్థాయి మహానాడుకు జిల్లా నుండి ముఖ్య నాయకులతోపాటు పార్టీ క్యాడర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, ఏలూరు నగర మేయర్, కార్పొరేటర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎఎంసి ఛైర్మన్లు, డైరెక్టర్లు తదితర ముఖ్య నేతలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కలిపి దాదాపుగా 15 వేల మంది తరలివెళ్ళేందుకు పార్టీ యంత్రాంగం ఇప్పటినుండే కృషి ప్రారంభించింది.

# బౌద్ధ ధర్మాన్ని పాటించాలి

**ఎమ్మెల్సీ రాము సూర్యారావు వెల్లడి**

**రాజధాని వార్తలు ప్రతినిధి, ఏలూరు :** బౌద్ధ ధర్మాన్ని ఆచరించడం ద్వారా స్వార్థాన్ని విడిచి మనిషి ప్రశాంతంగా జీవించగలుగుతారని ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. గౌతమబుద్ధుని 2560వ జయంతోత్సవాలను స్థానిక వైఎంహెచ్ఎ హాలులో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాము సూర్యారావు మాట్లాడుతూ ప్రతి మనిషి స్వార్థాన్ని విడిచి కులమతాలకు అతీతంగా సేవ చేయాలనే భావన కలిగి వుండాలని అన్నారు. గౌతమబుద్ధుడు సంఘంలో ఉండే బుగ్మతలను, అన్యాయాలను ద్వేషించేవారని ప్రతి ఒక్కరూ బౌద్ధ ధర్మాన్ని పాటిస్తూ సంఘ సేవ చేయాలని చెప్పారు. గౌతమబుద్ధుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భోగభాగ్యాలపై మమకారం విడిచిపెట్టి ప్రతిమనిషి సామాన్య జీవితం గడపాలని ఆయన అన్నారు. ఆపదలో ఉన్నవారికి, పేదలకు సేవ చేయడమే పరమావధిగా ప్రతిఒక్కరూ భావించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సెట్‌వెల్ సిఇవో, జిల్లా పర్యాటక శాఖాధికారి పాలేటి సుబ్బారావు మాట్లాడుతూ బౌద్ధధర్మం శాంతికి మారుపేరని ప్రతి ఒక్కరూ శాంతిమార్గాన్ని అనుసరించడం ద్వారా దైవచింతనకలిగి మంచి వాతావరణంలో జీవించగలుగుతారన్నారు. ప్రతి మనిషి సంఘంలో మమతలు, మమతానురాగాలను పెంపొందించుకోవాలని అన్నారు. బౌద్ధధర్మ ప్రచార ట్రస్టు ఛైర్మన్ ధమ్మాచార్య డా. వామనానంద మాట్లాడుతూ గౌతమబుద్ధుని జయంతోత్సవాలు నేడు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు గౌతమబుద్ధుని చిత్రపటానికి పూలుజల్లి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్‌కె లాల్ నిర్వహించిన ఇంద్రజాల మ్యాజిక్ షో ప్రదర్శన, నాట్యాచార్య గండికోట రాజేష్ శిష్య బృందం 60 మంది బాలలచే ప్రదర్శించిన అమరావతి వైభవం నృత్యరూపకం సభికులను మంత్రముగ్ధులను చేసాయి. ఈ కార్యక్రమంలో సెట్‌వెల్ మేనేజర్ తోట సూర్యప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# పప్పుధాన్యాలు రూ. 120 ఉండాలి

**రాజధాని ప్రతినిధి - పాట్నా :** కేజీ పప్పును రూ. 120కు మాత్రమే విక్రయించాలని కేంద్ర ఆహారమంత్రి రాం విలాస్ పాశ్వాస్ అన్ని రాష్ట్రాలకు సూచనలు జాలీచేశారు. కందిపప్పు కేజీ రూ. 60కు, మినపప్పు కేజీ రూ. 82లకు కేంద్రం అందిస్తుందని, దీంతో పప్పుధాన్యాల ధర కేజీ రూ. 120కు మించకుండా అమ్మడం రాష్ట్రాలకు కష్టసాధ్యమైన విషయమేమీ కాదని మంత్రి పేర్కొన్నారు. ఈ రేటేకు పప్పుధాన్యాలను కొనుగోలు చేసి, మిల్లు పట్టించేందుకు కొంత వెచ్చినప్పటికీ పప్పులకు ఈ ధరకే అమ్మవచ్చానని ఆహారం, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన సదస్సులో పాశ్వాన్ మాట్లాడారు. మండిపోతున్న ధరల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేలా కేంద్రం వద్ద నుండి తన సొంత రాష్ట్రమైన బీహారే పప్పుధాన్యాలను ఎందుకు కొనుగోలు చేయటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పప్పుధాన్యాలను నిలువ చేసేందుకు తమ మంత్రిత్వశాఖ 55,000 టన్నుల పప్పులను సేకరించినట్టు తెలిపారు. అందులో 26, 000 టన్నులను దిగుమతి చేసుకున్నాట్టు వెల్లడించారు. ధరల పెరుగుదలకు అక్రమ నిల్వలే ప్రధాన కారణమని తెలిపారు. ఇటీవల చేపట్టిన తనిఖీల్లో మహారాష్ట్రలో 87, 000 టన్నులను, కర్నాటకలో 23000 టన్నుల అక్రమనిల్వలను పట్టుకున్నట్టు మంత్రి వెల్లడించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పనితీరును శాఘించి మాట్లాడుతూ జాలీయ ఆహార భద్రతాచట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) పరిధిలో 34 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయన్నారు. కేంద్రం గోధుమలు కేజీ రూ. 23. 47, బియ్యం కేజీ కూ. 29. 67లకు కొనుగోలు చేస్తున్నప్పటికీ ఆహార భద్రత పరిధిలోని ప్రాంతాలకు గోదుమలు కేజీ రూ. 2కు బియ్యం కేజీ రూ.3కు అందింస్తోందని తెలిపారు. జూలైలో నాగాలాండ్ ఈ పథకం కిందకు వస్తోందని, అలాగే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ కూడా రాష్ట్ర ఎన్నికల తర్వాత ఇందులో చేరుతాయని పాశ్వాస్ చెప్పారు. నితీష్‌కుమార్ ప్రభుత్వం పైసా ఖర్చుపెట్టకుండానే, కేంద్రప్రభుత్వంపై ఆరోపణలు చేస్తోందని, గోధుమలు కేజీ రూ. 2కు, బియ్యం కేజీ రూ. 3కు అందిస్తున్నట్టు తప్పుదు ప్రయారాలు చేసుకుంటోందని పేర్కొన్నారు.త ఎన్ఎఫ్ఎస్ఏ క్రింద సరఫరా చేసే సమయంలో బీహార్ ఆహార ధాన్యాలను సేకరించటం లేదని, తత్ఫలితంగాఅక్రమాలు పెరుగుతున్నాయని పాశ్వాన్ అన్నారు. దాదాపు 16 - 18 రాష్ట్రాల్లో పీడీఎస్ అవుట్‌లెట్లన్నీ కంప్యూటరికరణ చెంది ఉండగా బీహార్‌లో అది 0. 006 శాతం మాత్రమే ఉందన్నారు.


కేంద్ర ఆహార మంత్రి రాం విలాస్ పాశ్వాస్

# 50 కోట్ల రోడ్డుకు తూట్లు

➤ మొదటి పేజీ తరువాయి

సమీపంలోని జగన్నాథస్వామి ఆలయం వద్ద కల్వర్టు వద్ద రోడ్డు కుంగిపోయింది. అలాగే తిమ్మాపురంలోని సంకాబత్తుల పాపారావు పోలంవద్ద రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఆదమరుపులో ఉన్న వాహనదారులు హడావిడిగా వెళ్తే పెనుప్రమాదాలు సంభవించేస్థాయికి కొత్త రోడ్డు చేరుకుంది. నిత్యం రాష్ట్ర నలుమూలలనుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులు ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రానికి వచ్చి వెళ్ళడం జరుగుతుంది. ప్రతిఒక్కరూ రోడ్డు త్వరితగతిన పూర్తయిందని చెప్పుకోవడంతప్ప దానిలో ఎంతవరకు నాణ్యత ఉందనే విషయాన్ని మాత్రం పట్టించుకోవడంలేదు. దీంతో కాంట్రాక్టర్లు కూడా కక్కుర్తిపడి తమ ఇష్టానుసారం రోడ్డునిర్మాణం హడావిడిగా పూర్తి చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరిగి నెలరోజులు మాత్రమే అయింది. రెండు రోజులుగా కురిసిన వర్షానికే రోడ్డు, మార్జిన్లు ధ్వంసం అయిన పరిస్థితులు చూస్తుంటే వర్షాకాలంలో 50 కోట్ల రూపాయల రోడ్డు ఎంతవరకు నాణ్యతగా వుంటుందోనన్న అనుమానం ప్రజల్లో కలుగుతోంది. అయితే రోడ్డు మార్జిన్లు ధ్వంసమై రెండు రోజులైనప్పటికీ సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారులు వాటివైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అంతేకాకుండా తిమ్మాపురం గ్రామం వద్ద రోడ్డు మధ్యలో పడిన హోల్‌ను యుద్ధప్రాతిపదికన సరిచేయాల్సిన ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులకు ప్రమాదం కలగకుండా స్థానికులు చిన్నమొక్కను అడ్డంపెట్టి ప్రమాదసూచిక తెలిసేవిధంగా ఏర్పాటు చేయడం జరిగింది. నిత్యం వేలాది వాహనాలు ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రానికి రావడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్‌అండ్‌బి అధికారులు అశ్రద్ధ వహించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు సైతం వెంటనే స్పందించి కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు. అలాగే రోడ్డు నిర్మాణంలో నాణ్యతా లోపంతో చేసిన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.


తిమ్మాపురం వద్ద రోడ్డు మధ్యలో పడిన గొయ్యి



గోవృషభ కళ్యాణం నిర్వహిస్తున్న మునగాల మురళీకృష్ణ, మానేపల్లి రామారావు దంపతులు

# గోపూజతో మానవజీవితం సార్ధకం

## ఏలూరులో గోవృషభ కళ్యాణ వేడుక

**ఏలూరు, రాజధాని వార్తలు ప్రతినిధి :** గోవృద్ధి ఉన్న ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని గోసంరక్షణ సమితి మాజీ అధ్యక్షులు మునగాల నాగవెంకటమురళీకృష్ణ చెప్పారు. గోసంరక్షణ సమితిలో గురువారం సాయంత్రం వేలాదిమంది భక్తుల సమక్షంలో గోవృషభకళ్యాణం కన్నుల వైభవంగా జరిగింది. గోవు ప్రకృతి స్వరూపమని వృషభం పురుష స్వరూపమని, ప్రకృతి, పురుషుల కలయిక అంటే కళ్యాణం విశ్వసృష్టికి కారణ భూతమవుతుందని ఆయన చెప్పారు. సమాజంలో గోసంపదను పెంపొందించాలని గోవులు ఉన్నచోట ఆరోగ్యవంతమైన జీవనం ఉంటుందని ప్రకృతి సిద్ధంగా గోమూత్రం సేవిస్తే పలు దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతున్నాయని ఆయన చెప్పారు. గోవులను ఆరాధించడం మానవ జీవితం సార్ధకత అవుతుందని గోకళ్యాణ మహోత్సవ ఆహ్వానకమిటీ నాయకులు మానేపల్లి రామారావు అన్నారు. ఆడపిల్లలు లేని జంటలు గోకళ్యాణ మహోత్సవంలో పాల్గొంటే పుణ్యఫలం లభిస్తుందని సమస్త లోకకళ్యాణానికి విశ్వశాంతికోసం గోవు వృషభ కళ్యాణం ఎంతో దోహదపడుతుందని రామారావు చెప్పారు. బ్రహ్మశ్రీ బాదంపూడి రామశర్మ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మునగాల మురళీకృష్ణ, విజయలక్ష్మి, మానేపల్లి రామారావు, మాలతీశ్వరి దంపతులచే గోవృషభ కల్యాణమహోత్సవం వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో గోసంరక్షణ సమితి అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ, కె నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి కూరపాటి పాండురంగారావు, ఆహ్వాన సంఘ నాయకులు వేణుగోపాల్ లునాని, నంగులూరి శ్రీనివాసరావు, బాదం సాంబశివరావు, చక్కా రామారావు, కాట్రు విజయ, యాక్ట్ టెలివిజన్ డైరెక్టర్ మాగంటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గోతులాభారం కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది.

బెల్లం, తవుడు, ఉలవలు, తెలగపిండిలతో గోవులను తులాభారం తూచి ఆ పదార్ధాలను గోవులకు ఆహారంగా అందజేశారు.

# మద్దె ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**రాజధాని ప్రతినిధి - జంగారెడ్డి గూడెం :** గుర్యాయి గూడెంలోని శ్రీమద్దె ఆంజ నేయస్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి పెన్మెత్స విశ్వ నాధరాజు (శివ)తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వార్ని దర్శించుకొని, ఆర్థ ప్రసాదాలు స్వీకరించారన్నారు. మంగళవారం స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తమలపాకులతో,నాగవల్లి దళములతో అష్టోత్తర పూజలు ప్రధానార్చకులు వేదాంతం వెంకటా చార్యులు నిర్వహించారు. ఏలూరు నగరం మేయర్ షేక్ నూర్జహాన్, దంపతులు స్వామి వార్ని దర్శించుకుని, ప్రత్యేక సూజలు నిర్వహించారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాల కలుగకుండా దేవస్థానం ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఆలయానికి ఒక్కరోజు ఆదాయం పూజాటిక్కెట్లు ద్వారా రూ.19,550, ప్రసాదాల విక్రయింపు ద్వారా రూ.36,650, అన్నదాత విరాళాల రూపంలో రూ.32,830, స్వామి వారి ఫోటోలు, యంత్రాలు అమ్మకం ద్వారా రూ.11,625 మొత్తం రూ.1,00,655లు లభించన్నట్లు ఈవో విశ్వనాధ రాజు తెలిపారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





సంకల్పం అవార్డులు అందజేస్తున్న జెసి కోటేశ్వరరావు

## 'సంకల్పం' సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆర్ఎస్ఆర్ వెల్లడి

**ఏలూరు, రాజధాని వార్తలు ప్రతినిధి :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో అత్యున్నతమైనదని సమాజాన్ని బాగు చేయాలన్నా విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకువచ్చి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నా ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని శాసనమండలి సభ్యులు రాము సూర్యారావు (ఆర్ఎస్ఆర్) చెప్పారు. స్థానిక సిఆర్ రెడ్డి కాలేజీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సంకల్పం ప్రతిభా పురస్కారాల ప్రధాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నప్పుడే వారు సుఖ సంతోషాలతో జీవించగలు గుతారన్నారు. దేశానికి ఒక సైంటిస్టును, ప్రధానమంత్రి వంటి అత్యున్నత వ్యక్తులను అందించడంలో గురువులే ప్రధాన భూమిక పోషిస్తారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులకు పదిమంది వరకూ పిల్లలు ఉండవచ్చునే మోగానీ ఉపాధ్యాయులకు వందలాదిమంది విద్యార్థులే పిల్లలుగా ఉంటారన్నారు. విద్యార్థులను భావిభారతపౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులుకంటే ఉపాధ్యాయులే ప్రముఖ పాత్ర పోషిస్తారన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ ఉపాధ్యా యులున్నారని ఎంతో పోటీతత్వంతో ఉపాధ్యాయవృత్తికి వస్తారని ఉపాధ్యాయుల్లో ఎంతో వృత్తినైపుణ్యాలు దాగి ఉంటాయన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విద్యాబోధన చేయాలని విద్యార్థులు అభివృద్ధి చెంది ఒక ఉన్నతస్థాయికి చేరినప్పుడు ప్రప్రథమంగా సంతోషించే వ్యక్తి ఉపాధ్యాయుడే అన్నారు. తన దగ్గర చదువుకున్న విద్యార్థి ఉన్నతస్థాయికి చేరి అవార్డులు, గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందినప్పుడు తన శిష్యులనుచూసి ఉపాధ్యాయుడు ఎంతో ఉప్పొంగి పోతారన్నారు. ఉపాధ్యాయులు సర్వీసులో జాయిన్ అయిన దగ్గర నుండి రిటైర్ అయ్యేంతవరకూ ఎన్నో కష్టనష్టాలకోర్చి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతారన్నారు. ఉపాధ్యా యులు పర్సంటేజీలు మీద దృష్టి సారించకుండా అత్యున్నతమైన విలువలుగల పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కోసం పాటుపడిన ఉపాధ్యాయులను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు పనిచేస్తూ కొవ్వొత్తుల్లా కరిగిపోతూ సమాజానికి వెలుగునిచ్చే ఉపాధ్యాయులను గౌరవించడం తమ విధి అన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి వి మధుసూదనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ ఆయుష్షును తగ్గించుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాదులు వేస్తారని అన్నారు. ఉపాధ్యాయులు ఉద్యోగిగా కాక ఒక యజమానిగా పనిచేసి పౌరులను తీర్చి దిద్దా లన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇవో రామారావు, ఎఎస్‌పిడి భగవాన్, ఎంఇవోలు, విద్యాశాఖాధికారులు, సెట్‌వెల్ సిఇవో సుబ్బా రావు, బిసి వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీతో రైతులకు మేలు జరిగింది

- 6.98 లక్షల రైతులకు రూ. 955 కోట్ల రుణ ఉపశమనం
- మంత్రి పీతల సుజాత వెల్లడి



రైతు రుణ ఉపశమన పత్రాలు అందిస్తున్న రాష్ట్ర మంత్రి పీతల సుజాత

**రాజధాని ప్రతినిధి - కామవరపుకోట :** రైతు ఋణ ఉపశమనం క్రింద జిల్లాలో ఇంతవరకూ 6 లక్షల 98 వేల మంది రైతులకు 955 కోట్ల రూపాయలు ప్రయోజనం పొందారని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గనులు శాఖా మంత్రి శ్రీమతి పీతల సుజాత చెప్పారు. కామవరపుకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో చింతలపూడి నియోజకవర్గ రైతు ఋణ ఉపశమనం కార్యక్రమంలో 4 మండలాల 2560 మంది రైతులకు రూ.6.27 కోట్ల రూపాయల విలువైన రైతు ఋణఉపశమన పత్రాలు మంత్రి పీతల సుజాత పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ దేశచరిత్రలోనే 24వేల కోట్ల రూపాయలు రైతు ఋణం ఉపశమనం కల్పించి ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారని మంత్రి అన్నారు. జిల్లాలో పంట ఋణాలు క్రింద 6.80 లక్షల మందికి 930 కోట్ల రూపాయలు, ఉద్యానవన పంటలు క్రింద 11వేల 960 మంది రైతులకు 22 కోట్ల 89 లక్షల రూపాయలు ఋణమాఫీ జరిగిందన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో నాలుగు విడతలుగా 59 కోట్ల రూపాయలు ఋణమాఫీ ద్వారా 40 వేల 310 మంది రైతులు ప్రయోజనం పొందారన్నారు. చింతలపూడి మండలంలో 13 వేల 113 మంది రైతులకు రూ. 20,30 కోట్ల రూపాయలు , లింగపాలెంలో 10 వేలు 533 మంది రైతులుకు రూ. 15.90 కోట్ల రూపాయలు, కామవరపుకోటలో 8 వేల 297 మంది రైతులకు రూ. 15 కోట్ల రూపాయలు, జంగారెడ్డిగూడెం మండలంలో 11 వేల 544 మంది రైతులకు రూ.కోట్ల రూపాయలు ఋణమాఫీ క్రింద ప్రయోజనం పొందారన్నారు. ప్రతీ ఇంటింటా ఇంకుడుకుంటలు త్రవ్వుకోవాలన్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. మందు వేసవిలో కూడా విద్యుత్తు కోతలు లేకుండా విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు. అవినీతిరహిత పాలన, సమర్థ వంతమైన పాలన అందించగలిగేది.

ఒక్క చంద్రబాబు నాయుడేనని ప్రజలు విశ్వసించి ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారన్నారు. ప్రభుత్వపరంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు సంక్షేమ పథకాలు పొందలేకపోతుంటే అటువంటి వారిని కూడా గుర్తించి న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి పీతల సుజాత చెప్పారు. ఎన్.టి.ఆర్. ఉచిత వైద్యసేవలు,తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అందరికీ ఉపయోగపడే కార్యక్రమాలు అమల్లో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖా సంయుక్త సంచాలకులు సాయిలక్ష్మీశ్వరి, జడ్పీటీసీలు ఘంటా సుధీర్‌బాబు, తాళ్లూరి రాధారాణి, కరణం రామ చంద్రరావు, యంపిపిలు మద్దిపాటి సుబ్బలక్ష్మి, దాసరి రాయక్క, మోరంపూడి మల్లి ఖార్జున రావు, కామవరపుకోట సర్పంచ్ టి.రమేష్, స్థానిక నాయకులు కోనేరు సుబ్బారావు, మద్దిపాటి నాగేశ్వర రావు, రైతు నాయకులు దత్తాత్రేయ, డియస్‌పి జె.వెంకటరావు, తహశీల్దార్ డి.సోమ శేఖర్, వ్యవసాయ శాఖ డిడి శ్రీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# జలదీక్ష వల్ల జగన్ సాధించిందేమిటి..?

## టీడీపీ నేత మన్నవ సుబ్బారావు



**రాజధాని ప్రతినిధి - అమరావతి :** కృష్ణా జిల్లా రూరల్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ కేసులకు భయపడి జగన్ రాష్ట్ర విభజన సహకరించాడు. కెసీఆర్, సోనియాతో కుమ్మక్కై జగన్ రాష్ట్ర విభజనకు సహకరించాడనేది జగమెరిగిన సత్యమన్నారు. ఇప్పటికి 26 దీక్షలు చేశాడు. పేరుకు మూడు రోజుల దీక్ష అంటూ ఉదయం కూర్చుని సాయంత్రానికి లెగస్తూ దీక్షలకు కొత్త నిర్వచనం చెబుతున్నాడు. తెలుగు ప్రజటపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారు. జగన్ తన పార్టీ ఉనికి కోసం తాపత్రయం పడుతున్నాడే తప్ప ప్రజా సమస్యలపై వైయస్ఆర్‌సిపికి చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల ఒత్తిడి తీసుకు వస్తు చంద్రబాబు తన నిజాయితీ నిరూపించుకుంటున్నాడు. ప్రతి జిల్లాలో తన పార్టీ శాసనసభ్యులను కాపాడుకోవటానికి దొంగ దీక్షలు చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం అంటూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నాడన్నారు. కర్నూలు జిల్లాలో తన పార్టీ శాసనసభ్యులను కాపాడుకోవటానికే జలదీక్ష అంటూ రైతాంగంపై మొసనీకన్నీరు కారుస్తున్నాడన్నారు. సోమ వీర్రాజు తన స్థాయిని మరచి మాట్లాడుతున్నారన్నారు. నిజమైన బిజెపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీతో సయోధ్య కావాలని కోరుకుంటున్నారు. వారు ఎల్లప్పుడూ తెలుగుదేశంతో పొత్తు ఎడకూడదని కోరుకుంటున్నారు. సోము వీర్రాజు లాంటి ఒకరిద్దరి వల్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మనోభావాల దెబ్బతీనే పరిస్థితి ఏర్పడిందన్నారు.

కృష్ణా జిల్లాలో నేటి వరకు జరిగిన 12 నియోజకవర్గాలలో మినీ మహానాడుకు అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. తిరుపతిలో ఈ నెల 27,28,29,తేదీలలో మూడు రోజుల పాటు జరిగే మహానాడుకు జిల్లా నుంచి ఆహ్వానితులంరూ పాల్గొన్నాలన్నారు.

కీ.శే.స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహించుకునే మహానాడుకు పార్టీ ఆహ్వానితులు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. విలేఖరుల సమావేశములో కార్పొ రేషన్ డిప్యూటీ మేయరు గోగుల రమణారావు, పార్టీ నాయకులు షేక్ లాల్ వజీర్, రవీంద్ర వర్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు.

# అన్ని చోట్లా పరిశ్రమలు అభివృద్ధి చెందాలి

## కలెక్టర్ కాంతిలాల్ దండె




**రాజధాని ప్రతినిధి - అమరావతి :** జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక రంగం ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండె తెలిపారు. కలెక్టరేలోని డిఆర్.సి.సమావేశపు మందిరంలో ఆంధ్రా బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్ధాయి బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామిక రంగ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు తగిన ఋణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఆ స్ధాయిలో బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు లబ్ధిదారులకు చేరడంలో బ్యాంకర్లు సహకరించాలని చెప్పారు.

ఋణాల మంజూరుకు సంబంధించి అన్ని చర్యలు తీసుకున్నా కొంత ప్రాంతాల్లో బ్యాంకులు లబ్ధిదారులకు అవసరమైన ఋణాలు మంజూరుచేయడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. నిరుపేద లబ్ధిదారుల ఆర్థికాభ్యున్నతి కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నందున, బ్యాంకులు విరివిగా ఋణాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ఎస్.సి.,ఎస్.టి.,బి.సి., మైనారిటీ , క్రిస్టియన్, కాపు కార్పొరేషన్‌ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా బ్యాంకులు తగిన ఋణాలు మంజూరు చేయాలని అన్నారు. రైతుకు అవసరమైన పంట ఋణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కాంతిలాల్ దండె సూచించారు. 2015-16 సంవత్సరానికి సంబంధించి పంట ఋణాల కింద రూ. 7,341 కోట్లు మంజూరు చేయాలని లక్ష్యం కాగా 2015 డిశంబర్ 31 నాటికి రూ. 6,514 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

బ్యాంకు లింకేజి కింద జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పరిధిలో ఈ సంవత్సరం మార్చి 31 నాటికి రూ.679.95 కోట్లకు గానూ రూ.1,010 కోట్లు,పట్టణ పేదరిక నిర్మూలనా పథకం కింద రూ.135 కోట్లు లక్ష్యం కాగా రూ.190.37 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రా బ్యాంకు డిజి.ఎం. సి.ధనుంజయ, ఆర్.బి.ఐ.ఎ.జి.ఎం. పి.ఎస్. రంగారావు,నాబార్డు ఎ.జి.ఎం.డా.ఎ.వి.భవాని శంకర్,ఎల్‌డిఎం. సుదర్శనరావు, వివిధ సంక్షేమ శాఖలకు చెందిన అధికారులు,బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ గృహాలపై స్పష్టత తీసుకురావాలి

**రాజధాని ప్రతినిధి- కొయ్యలగూడెం :** పోలవరం ఎం. ఎల్. ఏ. మొడియం శ్రీనివాసరావు, ఏలూరు ఎం. పి. మాగంటిబాబులతో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కొయ్యలగూడెం పట్టన్న పార్టీ కార్యకర్తలు పట్టణ పార్టీ అధ్యక్షుడుని కోరారు. ఈనెల 9.న అధ్యక్షుడు వెలాన శ్రీనివాస్ అధ్యక్షతన పట్టణ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. జడ్ .పి.వైస్ చైర్ పర్సన్ చింతల వెంకట రమణ, ఎం. పి. పి. ఆయిన పర్తిచందన శ్రీదేవి, కొందారు. ఎం. పి. టి. సి. లు వారు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కార్యకర్తలు కాస్త ఆవేశంగాను, కొంత నిర్వేదంతోను తీవ్ర అసంతృప్తి తోను మాట్లాడారు. ఎన్. టి. ఆర్. గృహాలు మంజురై 5నెలల కావస్తున్నా ఇంతవరకు వాటి నిర్మాణలు, డిజైన్‌లపై స్పష్టత లేదని. కార్యకర్తలకు ఎవరికే ఇళ్ళు మంజురమ్యే పరిస్థితులు లేవని కార్యకర్తలు ఆవేశం వ్యక్తం చేశారు. ఆగృహాలను ఎప్పుడు నిర్మాణం ప్రారంభిస్తారో,ఎన్నాళ్లకి నిర్మిస్తారో తెలియటం లేదని, అధికారులెవరూ అందుబాటులో ఉండటంలేదని అసంతృపై వ్యక్తం చేసారు. ఇళ్ల స్థలాలు లేక , ఇళ్లు మంజురైనా స్థలలు లేక కార్యకర్తలు పెద్దలు అవస్థలు పడుతున్నారని ఈసమస్యలు ఎవరికి చెప్పాలో తెలియటం లేదని వాపోతూన్నారు.

ఎం.ఎల్.ఏ, ఎం.పి.లు ఇక్కడ ఏవైనా కార్యక్రమాలు పాల్గోనటానికి వచ్చినప్పటికే ఎప్పుడు వారి చుట్టు మంది మాగధులు, వారి పరివారము పెద్దలు, యువకులు చుట్టు ముట్టి అంటిపెట్టుకొని ఉంటున్నారని, సమస్యలు, పరిస్థితులు వారిని చెప్పు కోవటానికి సామాన్య కార్యకర్తలకు అవకాశం, వీలులభించటంలేదని కార్యకర్తలు వాపోతున్నారు.

అందు వల్లనే ఎం.ఎల్.ఏ.ఎం.పి.లు ఇద్దరూ ఒకేసారి కార్యకర్తలసమావేశానికి మంజురై తాము చెప్పేది వినాలని కోరుకుంటున్నామని అన్నారు. మండల కేంద్రమైన కొయ్యల గూడెంను పాశిలించే పరిం పూడి పంచాయితీ కార్యదర్శి పనితీరు ఏమిబాగాలేదని. ఆయన నిర్లక్ష్యంగా సమాధానంచెపుతున్నారని,ఎం. ఎల్. ఏ, ఎం. పి. లతో సంయుక్త సమావేశం కావాలి.

# మరుగుదొడ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : ఎంపీడీవో

**రాజధాని ప్రతినిధి - కొయ్యలగూడెం :** కొయ్యలగూడెం రానున్న అక్టోబరు 2, గాంధీ జయంతి నాటికి పశ్చిమ గోదావరి జిల్లాను బహిరంగ మల విసర్జన రహిత- జిల్లాగా రూపుదిద్దాలని జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ నిర్ణయించారని అందుకు కొయ్యలగూడెం మండలం కూడ సిద్దం కావాలని ఎం.పి.డి.ఓ. ఎం.రాజు పేర్కొన్నారు. ఈ బృహత్తర ప్రణాళిక విజయవంతం కావాలంటే మండలంలోని మొత్తం 16. పంచాయితీలలోను నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలు గడువులోగా పూర్తి కావాలని ఆయన పంచాయితీ కార్యదర్శులు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు,వెలుగు అధికారులు,ఉపాధి పథకం సిబ్బందిని ఆదేశించారు. ఎం.పి.టి.సి.సభ్యులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు అందరిని భాగస్వాములుగా చేసి వారి సహకారంతో లక్ష్యం సాధించాలని ఎం.పి.డి.ఓ కోరారు. గురువారం మండల పరిషత్ సమావేశపు మందిరములో పారిశుద్ధ్య,జల సంరక్షణ పథకాల అమలుపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఎం.పి.డి.ఓ. వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతలు ఫారం పాండ్స్ తవ్వకం కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి సెప్టెంబరు నాటికి లక్ష్యాలు పూర్తి చేయాలని గట్టిగా చెప్పారు. మంలంలో యేడాదిన్నర క్రితం 1450. వ్యక్తి గత మరుగుదొడ్లు మంజూరు కాగా వాటిలో 350 నిర్మాణం పూర్తి కాగా మరో 350.వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నయన్నారు. మిగిలిన 7.వందల మరుగుదొడ్లు నిర్మాణం ప్రారంభం కావలసి ఉందని ఆయన అధికారులకు గుర్తు చేసారు. 2 వాటికి అదనంగా ఇప్పుడు మరో 1335.వ్యక్తిగత మరుగుదొడ్లు అదనంగా మంజూరయ్యాయన్నారు. ఇవి కాకుండా నరసన్నపాలెం పంచాయతీని డి.డి.ఎస్. గ్రామంగా గుర్తించి అక్కడ 40 మరుగు దొడ్లను ఇచ్చారని చెప్పారు. పొంగుటూరులో ఉపాధి పథకంలో మరో 70. మరుగుదొడ్లు అదనంగా నిర్మించవలసి ఉందన్నారు. మొత్తం మీద 2145- మరుగుదొడ్లు నిర్మాణాలను చేపట్టి యుద్ధం ప్రాతిపదికపై పూర్తిచేయాలని ఎం.పి.డి.ఓ.అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని కోరారు. ఇంటి ఆవరణలో స్థలం ఉంటే అక్కడ నిర్మించుకోవడానికి ప్రభుత్వం నిర్మించుకోవటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని చెప్పారు. ఏ విధమైన స్థలం వెక్యయబాటులేని వారు ఉంటే అలాంటి అదాయం, పదిమందికి కలిపి ఒకేచోట సామాజిక మరుగుదొడ్లను నిర్మించటానికి కూడ సిద్దాంగా ఉన్నామని చెప్పారు. మరుగుదొడ్లు నిర్మాణాలకు బల్లులు చెల్లింపునకు గతంలో తలెత్తిన ఇబ్బందులు ఇప్పుడు లేవని నిధులు, పుష్కలంగా ఉన్నాయని ఎం.పి.డి.ఓ. చెప్పారు.- గతంలో మండలంలోని 8 పంచాయితీలు సంపూర్ణ పారిశుద్ధం గ్రామాలుగా ఎంపికై నిర్మల్ గ్రామ పురస్కారాలను అందుకున్నాయని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు అక్కడ కూడ మళ్లీ బహిరంగ మల విసర్జన, పునరావృతమైందని, పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని వాటన్నింటిని చక్కదిద్దుకొని లక్ష్యాలు చేరుకోవటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు అందరు ఒక ఛాలెంజిగా తీసుకోవాలని ఆయన కోరారు.

# 'ప్రభుత్వ డిగ్రీ కళాశాల'కు అనుమతులొచ్చేనా..!



**రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** ఇంటర్ పరీక్షల ఫలితాలు, ఎం .సెట్. ఫలితాలు వెలువడ్డాయి. డిగ్రీ కళాశాలలు, వేసవి శెలవల అనంతరం, పున: ప్రారంభానికి సమయం దగ్గర పడుతుంది. డిగ్రీ తరగతులలో ప్రవేశానికి, తరగతులు ప్రారంభించడానికి వేళవుతోంది. కాని ఈ ప్రాంత తల్లిదండ్రులు, విద్యార్థుల చిరకాలస్వప్నం అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు. డిగ్రీ తరగతులు ప్రారంభానికి అనుమతులు ఎప్పుడు వస్తాయో... అసలు వస్తాయో... రావో తెలియదు వారు అయోమయంలో పడ్డారు. ఎందుకంటే... 2014 జులై 17న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగు- ద్వాక్రా సంఘాలను మహిళలతో ముఖముఖి సభలో పాల్గొనటానికి మండలంలోని ఆరిపాటి సభ్యులు ప్రాంతానికి వచ్చారు. ఆకార్యక్రమంలో పాల్గొనటానికి ముందు సి. యం. కొయ్యలగూడెం పట్టణంలోని ప్రధాన కూడలిలో ప్రచార రథంబస్సుపై నలబడి ప్రసంగించారు. తన ప్రసంగంలోని సి. యం... మి పోలవరం ఎం. ఎల్. ఏ. శ్రీనివసరావు, ఏలూరు ఎం. పి. మాగంటిబాబు, జడ్. పి. వైస్‌చైర్ పర్సన్ చింతల వెంకటరమణ, ఎం. పి. పి. అయిన పర్తిచందన శ్రీదేవి, పార్టీ నాయకులు గంగిరెడ్డి మేఘలాదేవి ఇప్పుడునన్ను రెండు ప్రధాన కోరికలు అడిగారు.. ఒకటి... కొయ్యలగూడెంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల మంజూరు కావటం రెండు... పోలీస్ స్టేషన్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయించటం...కావాలని వారు కోరారు. ఆరెండు తొందరలోనే ఇక్కడ ఏర్పాటవుతాయి. అని చంద్రబాబు ఆనాడు ప్రకటించి హామిఇచ్చారు... తర్వాత... 2015, ఆగస్టు 6న రాష్ట్ర ఉన్నత విద్య. కాలేజిమేంట్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కలిసి కొయ్యలగూడెం వచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద తాను సేల్‌దారు తోను, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌తోను, జడ్.పి. వైస్ చైర్ పర్సన్ చింతల వెంకట రమణ, ఎం. పి.పి. అయిన పర్తిచందన శ్రీదేవి, ఎ. ఎం. సి. చైర్మన్ పారేపల్లి రామారావు, జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటి ప్రతినిధులతో ఆర్. జె. పి. గాంగేశ్వరరావు బృందం కలసి మాట్లాడారు. కొయ్యలగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి అవకాశాలను, పరిస్థితులను అవసరాలను పరిశీలించి నివేదిక ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వ కాలేజిమేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం నుంచి తమకు 20-6- 2015 తేదీల్లో మెమోనెంబరు 50/ జి. డి. సి. సి. యస్/ 2015, తేదీ 20-6-15 రాజ మండ్రి ఆర్. జె. డి. కార్యాలయంనికి ఒకసర్క్యలర్ వచ్చిందని ఆయిన తెలిపారు. ప్రభుత్వ కమిషనర్ ఆదేశాలన నుసరించి, తాము ఇక్కడికి (6-8-2015) వచ్చామని ఆయిన వివరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు 5. ఎకరాలు స్థలం (భూమి) ని ఉచితంగా సమకూర్చాలని ఆర్.జె.ఓ. ప్రజా ప్రతినిధులకు, తమ సేల్‌దారు సూచించారు. 2016 జులై నుంచి ఇక్కడ డిగ్రీ తరగతులు ప్రారంభం కావాలంటే అందుకు ఉచితంగా తరగతి గదుల భవనాలను సమకూర్చాలని ప్రజాప్రతినిధులను ఆయన కోరారు. ఈ మండలంలో ఉన్న జూనియర్ కళాశాలలు, అక్కడ విద్యార్థుల సంఖ్య, మండలంలోను, పరిసర మండలాల్లోను ఉన్న ప్రేవేటు డిగ్రీ కళాశాలలు, కొయ్యలగూడెం మండలం నుంచి ఇతర ప్రాంతాలకు డిగ్రీ చదువుల కోసం పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యల వివారాలను ఆర్.జె.డి. బృందం అడిగి, ఆరాతీసి నమోదు చేసుకున్నారు. ప్రజలకు బహరంగంగా ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకున్నారు. దానిని కార్యాచరణలోకి తెచ్చుకోవలసింది. ఈప్రాంత ప్రజా ప్రసతినిధులే కదా.... చూడాలి..... వారి పనితీరు...మరి....

అన్నంరెడ్డి. సుబ్బారావు

# డీలర్లు నిబంధనలు పాటించాలి

**రాజధాని, ప్రతినిధి - జంగారెడ్డి గూడెం :** ఎరువులు, పురుగు మందులు, విత్తన కంపెనీ డీలర్లు ప్రభుత్వం నిబంధనలను విధిగా పాటించాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు యలమంచలి సాయి లక్ష్మీశ్వరి చెప్పారు. జంగారెడ్డిగూడెం రోటరీ కమ్యూనిటీ హాలులో.... కె.ఆర్.పురం, కొవ్వూరు, చింతలపూడి డివిజన్‌ల పరిధిలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల అవగాహన సదస్సు జరిగింది.ఆమె మాట్లాడుతు డీలర్లు తప్పనిసరిగా తమ స్టాకు బోర్డులో పొందుపరచాలని తెలిపారు.డీలర్లకు పలు సూచనలు చేసారు. రైతు సంతకాల వరకు అన్నింటిని సక్రమంగా నిర్వహించాలని జె.డి.ఎ.సాయిలక్ష్మీశ్వరి సూచించారు. ఏడిఎ.కె.ఆర్.పురం కమలాకరశర్మ, ఏలూరు డి.డి.ఏ ప్రసాద్ తదితరులు డీలర్లకు పలుఅంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం వ్యవసాయశాఖధికారి చెన్న కేశవులు, కె.ఆర్.పురం, చింతలపూడి, కొవ్వూరు డివిజన్లు ఏఓలు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఎంపిఈవోలు, ఆయా డివిజన్ల డీలర్లు పాల్గొన్నారు.

- కె.రమణరావు

# డాక్టర్లు లేక రోగుల అవస్థలు

## ఎవరికీ పట్టని చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు



రాజధని ప్రతినిధి చింతలపూడి) : చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు లేక రోగులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ ఆసుపత్రిలో మొత్తం 10 మంది డాక్టర్లు ఉండవలసివుండగా, రోగుల అవసరాలకు తగినంతమంది ఇక్కడ లేరు. యథారాజా తథా ప్రజా అన్నట్లు డాక్టర్లు లేకపోవడంతో నర్సులు కూడా చూసీ చూడనట్లు, అంటీ అంటనట్లు ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రోగుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈ ఆసుపత్రి పనితీరు పై ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆసుపత్రికి నిత్యం 350 మందికి పైగా ఔట్ పేషెంట్లు వస్తుంటారు. వీరు కాక, కొంతమంది రోగులు ఇన్ పేషెంట్లుగా ఈ ఆసుపత్రిలో చిక్సిత పొందుతుంటారు. డాక్టర్లు లేకపోవడంతో ఔట్ పేషెంట్లు వేరే ప్రైవేటు డాక్టర్ల వద్దకు వెళ్తుండగా, ఇన్‌పెషెంట్లు డిశ్చార్జి చేయించుకోని ఇళ్లకు వచ్చి, ఏలూరు, సత్తుపల్లి వంటి దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. దీంతో పేద ప్రజలు భారీ ఎత్తున వైద్య ఖర్చులు భరించలేక అవస్థలు పడుతున్నారు. అంతేకాక, చింతలపూడి, లింగపాలెం, టి.నరసాపురం, కామవరపుకోట మండలాలనుండి మెడికో లీగల్ కేసులు కూడా ఇక్కడికి వస్తుంటాయి. కొన్ని సందర్భాలలో పోస్టుమార్టం చేయవలసిన కేసుల్లో కూడా వైద్యుల కొరత ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గం ముఖ్య కేంద్రమైన ఈ



ఆసుపత్రిని దాదాపు పదేళ్ల క్రితం కోటి రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశారు. అప్పటివరకూ 10 పడకలుండే ఈ ఆసుపత్రి స్థాయి 30 పడకలకు పెరిగింది. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ జిల్లాని చింతలపూడి, లింగపాలెం, టి.నరసాపురం మండలాల నుండే కాక, కృష్ణా జిల్లా లోని మంకొల్లు, పోలవరం, చాట్రాయి, చిన్నంపేట గ్రామాలనుండి, ఖమ్మం జిల్లాలోని దిద్దుపూడి, తుమ్మూరు తదితర గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రికే వస్తుంటారు. ఈ పరిస్థితుల్లో ఇక్కడ డాక్టర్ల కొరత ప్రజలను తీవ్రంగా బాధిస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి, ఇక్కడ వైద్యుల కొరతను నివారించి, ఈ ఆసుపత్రి పనితీరును మెరుగు పరచాలని పలువురు కోరుతున్నారు.

# కృష్ణాపుష్కరాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్



రాజధాని ప్రతినిధి - పెదకూరపాడు : విజయవాడ రాబోయే కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, విచ్చేసే భక్తులకు, యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని సదుపాయాలను కల్పించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పెదకూరపాడు శాసన సభ్యులు శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గం అమరావతిలో జరుగనున్న పుష్కరాల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శ్రీ కాంతిలాల్ దండెతో కలిసి పలు ప్రాంతాలలో పర్యటించారు. ప్రధానంగా అమరావతి మూడు వైపుల నుండి, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి వైపుల నుండి వచ్చే భక్తులకు పుష్కర నగర్‌ల ఏర్పాట్లపై విసృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో శ్రీధర్ మాట్లాడుతూ, పుష్కర నగర్‌ల ఏర్పాటు, అక్కడకు చేరుకునే విధంగా తగిన లింకు రోడ్లు, రవాణా సౌకార్యలపై చర్చించడం జరిగిందన్నారు. పంచాయితీ రాజ్,జల వనరులు తదితర శాఖలు ఇప్పటికే పనులు ప్రారంభించాయని ఆయన వెల్లడించారు. మిగిలిన శాఖలు కూడా త్వరితగతిన పనులు చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరినట్లు చెప్పారు. 2,560వ బుద్ధ జయంతి వేడుకల గురించి శ్యాసన సభ్యులు శ్రీధర్ మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 21 వరకు, నాలుగు రోజుల పాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో అనేక కార్యక్రమాలను పర్యాటక శాఖ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.19న ఉదయం 10 గం.లకు భట్టిప్రోలులోని మహా స్థూపం వద్ద బుద్ధ వందనం, అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం, ఫోటో ఎగ్జిబిషన్, వ్యక్తుల సందేశం ఉంటాయని చెప్పారు.సాయంత్రం 6 గంటలకు ధ్యానబుద్ధ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

20న సా.6 గంటలకు నాగార్జునసాగర్ వద్ద అనుపు ప్రాంతంలో సాస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదే సమయంలో అమరావతిలో శాంతియాత్ర కార్యక్రమంలో హిమాలయన్ బుద్దిస్ట్ కల్చరల్ అసోసియేషన్‌కు చెందిన బౌద్ధ భిక్షువులు పాల్గొంటారని చెప్పారు. చివరి రోజైన 21న ఉ10 గంటలకు అమరావతిలోని కాలచక్ర మ్యూజియం వద్ద అమరావతి వైభవంపై సదస్సు ఉంటుందని, సా.6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీ కాంతిలాల్ దండె మాట్లాడుతూ, 2016 ఆగష్టు 12 నుండి 23 వరకు 12 రోజులు పాటు జరిగే కృష్ణా పుష్కరాలు ఘనంగా నిర్వవహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగినట్లుగా భక్తులకు, యాత్రికులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పుష్కర నగర్,ట్రాఫిక్ నియంత్రణ, ఇతర సదుపాయాలపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. ప్రస్తుతం గుంటూరు నుండి వచ్చే భక్తులకోసం 20 నుండి 25 ఎకరాలలో సుమారు 35 వేల మంది విశ్రాంతి తీసుకునే విధంగా పుష్కర నగర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అలాగే సత్తెనపల్లి వైపు ధరణికోట సమీపంలో కూడా పుష్కర నగర్ ఏర్పాటుకు ప్రణాళిక తయారుచేస్తున్నామాన్నారు. పుష్కర నగర్ నుండి పుష్కర ఘూట్ వరకు భక్తులు వెళ్ళేందుకు ప్రత్యేక బస్సులను నడిపించేందుకు ఆర్.టి.సి. అధికారులతో చర్చిస్తున్నామన్నారు.క్యూ కాంప్లెక్స్, ప్రధాన, అంతర్గత రహదారుల అభివృద్ధిపై అధికారులతో సమీక్షించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్.పి.నారయణ్ నాయక్, సంయుక్త కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, సంయుక్త కలెక్టర్.2.ఎం.వెంకటేశ్వర రావు, గుంటూరు ఆర్.డి.ఓ. భాస్కర నాయుడు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో కోటియాభైలక్షల అసంఘటిత కార్మికులకు

# 'చంద్రన్న' బీమా పథకం : గళ్ళా రాము



రాజధాని ప్రతినిధి(కోనసీమ) : రాష్ట్రంలో అంసఘటిత రంగంలో ఉన్న ప్రతి కార్మికుడికి చంద్రన్న బీమా పథకం వర్తిస్తుందని, అసంఘటిత రంగ కార్మిక సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గళ్ళా రాము తెలిపారు. వ్యవసాయ కూలీలు, కొబ్బరి దింపు, ఒలుపు, ఇళ్లల్లో పనిచేసేవారు, చిన్నతరహా ఫ్యాక్టరీలు, షాపులు, మిల్లులు, దుకాణాల్లో పనిచేసే కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, స్వయం ఉపాధి కార్మికులు, రోజువారీ కూలీలు, ఆటో, లారీ, ట్యాక్సీ, బస్సు డ్రైవర్లు, మెకానిక్, క్లీనర్ వంటి రవాణా కార్మికులు, వ్యాపార సంస్థల్లో పనిచేసే కార్మికులు, కల్లుగీత, గిరిజన, పారిశుధ్య, నర్సరీలు, పూలనర్సరీలు, గ్రామీణ విలేఖరులు ఇలా అసంఘటిత రంగంలోని ప్రతి కార్మికుడికి చంద్రన్న బీమా పథకం వర్తిస్తుందని రాము వివరించారు. సుమారు కోటి యాభై లక్షల మందికి ఈ పథకం అమలులోకి వస్తుందని అన్నారు. మే డే రోజున చంద్రన్న బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని రాము తెలిపారు. ప్రమాద మరణ బీమా రూ.5లక్షలు, పూర్తి అంగవైకల్యం సంభవిస్తే రూ.5లక్షలు, పాక్షిక అంగవైకల్యంకు రూ.3లక్షల 62వేల 500, సహజ మరణ బీమా కు రూ.30వేలు, ఉపకారవేతనం రూ.1200 చొప్పున ఇద్దరు పిల్లలకు అందిస్తామని రాము వివరించారు. తాను అసంఘటిత కార్మికుడినంటూ సొంత ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని, కార్మికుడికి బ్యాంకు సేవింగ్స్ ఖాతా, ఆధార్‌కార్డుతో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మే, జూన్ నెలల్లో దరఖాస్తు చేసుకుంటే ఆగష్టు నుండి బీమా వర్తింపు ప్రారంభమవుతుందని రాము చెప్పారు. ప్రతి కార్మికుడు రూ.15 నమోదు రుసుము చెల్లించాలని అన్నారు. చంద్రన్న బీమా పథకాన్ని కార్మికులంతా ఉపయోగించు కోవాలని రాము కోరారు.

# వైభవంగా శ్రీవేంకటేశ్వస్వామివారి కల్యాణోత్సవం



రాజధాని ప్రతినిధి(కోనసీమ) : ముమ్మిడివరం స్థానిక మార్కెట్‌లోని వేంచేసియున్న శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కల్యా ణానికి ముందు స్వామివారు- అమ్మవార్లను ప్రత్యేక వాహనంపై ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కల్యాణానికి అధిక సంఖ్యలో భక్తజనావళి హాజరయ్యారు. అనంతరం జరిగిన అన్నసమారాధనలో 2వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నట్లు ఆలయ కమిటీవారు తెలిపారు.

# పోలవరం నియోజకవర్గంలో రూ.14కోట్లతో రోడ్లు అభివృద్ధి

### - ఎమ్మెల్యే శ్రీనివాసరావు



కన్నాపురం-బుట్టాయిగూడెం మధ్య రూ.8.కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

రాజధాని ప్రతినిధి - కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గంలోని ఆర్.అండ్.బి, పంచాయితీ రాజ్ రోడ్లను 14.కోట్ల రూపాయలు నిధులలో అభివృద్ధి పరనుస్తున్నట్లు ఎమ్మెల్యే యమ్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండలం కన్నాపురం నుంచి బుట్టాయిగూడెం మండల కేంద్రం వరకు గల 10 కి.మీ,ల ఆర్.అండ్.బి. రోడ్డును 8.కోట్ల రూపాయలతో విస్తరించి, అభివృద్ధిపరిచే పనులను కన్నాపురంలో ఆయన భూమి పూజచేసి ప్రారంభించారు.ఎస్.టి.ఉపప్రణాళిక నిధులు 8. కోట్లతో ఈ రహదారిని అభివృద్ధి పరుస్తున్నట్లు ఆయన చెప్పారు.తెలుగు దేశం ప్రభుత్వ పాలనలో రోడ్లకు ఎప్పుడు మహా రద్దీగా ఉంటుందని ఆయన అన్నారు. పనులు ప్రారంభోత్సవంనంతరం కన్నాపురం సర్పంచ్ యమ్.వెంకటేశ్వరరావు అధ్యక్ష్యతన జరిగిన సభలో ఎం.ఎల్.ఏ.ప్రసంగించారు. మండల పరిషత్ కోఆప్షెన్ సభ్యుడు ఎస్.ఎస్.బాజీ మాట్లాడుతూ కన్నాపురంలో 30 సంత్సరాల క్రితం నిర్మించిన త్రాగునీటి రక్షిత నీటి సరఫరా పథకాలు రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు శిథిలావస్థకు చేరాయని పాత స్థానంలో కొత్త ట్యాంకులు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎం.ఎల్.ఏ.ని కోరారు. కన్నాపురం శివారు గ్రామం మహాదేవపురానికి కన్నాపురం నుంచి రోడ్డు అబివృద్ధికి మంజూరైన 40 లక్షల రూపాయలతో పనులు సత్వరం ప్రారంభించటానికి చర్యలు చేపట్టాలని కూడ ఆయన కోరారు. ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్.పి..వైస్.చైర్‌పర్సన్ చింతల వెంకటరమణ ఎం.పి.పి. అయిన పర్తిచందన శ్రీదేవి, స్థానిక ఎం.పి.టి.సి.సొంగా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు కామిరెడ్డి బాబురావు,ఆర్.బి.డి.ఇ. అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# అశోకుడు బాటలో...ఎమ్మెల్యే శివరామరాజు

- కాలువ గట్లు, పంత రోడ్లు, ప్రభుత్వ స్థలాల్లో ఔషద, పూల మొక్కల పెంపకం
- గత ఏడాది నుంచి ప్రణాళికబద్ధంగా పనులు ప్రారంభం
- రోడ్లకు ఇరు వైపులా లక్ష మొక్కలు నాటడమే లక్ష్యం



చెరుకువాడలో ఇంటి ఆవరణలో చెట్లు నాటుతున్న ఎమ్మెల్సీ అంగర, ఎమ్మెల్యే శివ

రాజధాని వార్తలు - ఉండి : రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి చరిత్ర కెక్కిన అశోక చక్రవర్తిని ఆదర్శంగా తీసుకున్నారో ..ఏమో ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు నియోజకవర్గాన్ని హరిత వనంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ఆరంభించారు. ఉండిన టూరిస్ట్ కేంద్రంగా మార్చేందుకు పచ్చదనానికి పెద్ద పీఠ వేసారు. పరిసరాలను అదంగా మార్చేందుకు నడుం బిగించారు. సాధారణంగా రిజకీయ నాయకులందరూ వ్యక్తిగత లబ్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఓట్ల గాలం వేస్తారు. కానీ దీనికి భిన్నంగా వాతావరణ సమతుల్యానికి, పర్యావరణ రక్షణ వంటి దీర్ఘకాలిక ఫలితాలను ఇచ్చే వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు ఉండి ఎమ్మెల్యే శివ గత ఏడాది ఈపథకం అమలులో జాప్యం జరిగింది. అయినా నియోజకవర్గంలోని 70గ్రామాల్లోనూ ఈపథకం శుభారంభాన్ని ఇచ్చింది. గత ఏడాదిలో నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ క్రింద 20 వేల మొక్కలను గ్రామ, గ్రామాన నాటించారు. సుమారు 5 నుంచి 7అడుగులున్న మొక్కలను సేకరించి నాటడమే కాకుండా వాటిని పశుభక్ష్యాదుల నుంచి కాపాడ్డం కోసం దాతల సహకారంలో ట్రీగార్డులను ఏర్పాట చేసారు. ట్రీగార్డుల తయారీకి ఉండి ఐటిఐ విద్యార్థులను భాగ స్వాములను చేసి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వాటిని తయారు చేయించి వినియోగించారు. ఐటిఐ విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జిని ఇప్పించడమే కాకుండా సమాజం అవసరాలను సమకూర్చడంలో స్ఫూర్తి దాయకంగా తీర్చిదిద్దారు. రోడ్ల మార్జిన్లలో ఏపుగా పెరిగే మొక్కలు నాటినట్లయితే విద్యుత్ వైర్లకు అవరోధాలు ఏర్పడకుండా తక్కువ ఎత్తు పెరిగే చెట్ల రకాలను సర్వరీల నుంచి స్వంత సొమ్ములతో కొనుగోలు చేయించారు. ఈపథకానికి జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ చేతుల మీదుగా ట్రీగార్డుల ఏర్పాటు చేయించి శ్రీకారం చుట్టారు. తక్కువ కాలంలోనే మొక్కలు ఏపుగా పెరిగి విరబూసిన పూలతో ఇళ్లకు ఇంపుగా చూడ ముచ్చటగా కన్సిస్తూ చూపరులకు, బాటసారులకు కను వందు చేస్తున్నాయి. ఉండి మండలంలోని కలిసిపూడి గ్రామంలో జిల్లా పరిషత్తు చౌర్మన్ ముళ్లపూడి బాపిరాజుతో ఈపథకానికి శ్రీకారం చుట్టించారు. వీటితో బాటు ఇనిస్టిట్యూషన్ ప్లాంటేషన్ పేరుతో ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఆవరణలోనూ, ప్రతి స్కూల్ ఆవరణలోనూ, స్మశన వాటికల్లోనూ ఉద్యమ రూపంలో 10 వేల మొక్కలను నాటించారు మన ఎమ్మెల్యే శివ. ఔషద మొక్కలు, పూల మొక్కల పెంపకం ద్వారా మహిళా సంఘాల, పంచాయితీల ఆదాయ వనరులు పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసారు ఉండి ఎమ్మెల్యే శివ. ఈరకంగా పచ్చదనం-పరిశుభ్రం,,, ఆరోగ్యం, సంపన్నం అన్న ప్రధాన ధ్యేయంతో నియోజకవర్గంలో పక్కా ప్రణాళికలతో బిన్నమైన ఆలోచనలతో కొంకొత్త పథకాలతో రాజకీయాలకు సేవే మార్గమని కొత్త అర్ధం చెబుతున్నారు. ఈకార్యమ్రాల్లో మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, జడ్పీ చైర్మన్ మళ్లపూడి బాపిరాజు, ఎంపిలు తోట సీతారామలక్ష్మి, ఎంపి గోకరాజు గంగరాజు, ఎంఎల్‌సి అంగర రామ్మోహనరావు తదితర ప్రముఖులందరూ అతిథులుగా పాల్గొని ఉండి ఎమ్మెల్యే క-షిని ఆకాశానికి ఎత్త వేనోల్ల ప్రసించారు. ఈమహా యజ్ఞంలో దాతల సహకారం మరువలేనిదని, డెల్టాలో దాతలకు కరువు లేదని, అయితే చేబట్టే కార్యక్రమ స్ఫూర్తిని గ్రహిస్తే చాలు .. కాసులకు కుదవ ఉండదని ఎప్పుడూ చెబుతారు ఎమ్మెల్యే శివ. ఉన్నతాధికారుల, ప్రజాత్రినిధుల ప్రోత్సాహంతోనే ఈయువ ఎమ్మెల్యే శివ చేబట్టిన కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ముమ్మందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో ఉండి ఎమ్మెల్యే శివ చేబడుతున్న వినూత్న కార్యక్రమాలు, పథకాలు రాష్ట్రానికే ఆదర్శం. ఏపని చేబట్టినా సునిశతమైన ఆలోచన, పట్టుదల, క్రమశిక్షణ ఎందరికో స్ఫూర్తిదాయకం అనడంలో అతిశయోక్తి లేదు. శివ ఆలోచనలు, పథకాలు నూరు శాతం జయప్రదం అవడం ఖాయం!

- తాళం హనుమంతరావు

# సమాచార కమిషనర్‌కు అభినందనలు



రాజధాని : రాష్ట్ర నూతన సమాచార కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్‌ను జర్నలిస్టు సంఘాల నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘాల నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమీషనర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ సమస్యలను త్వరిత గతిన తీరుస్తామని, తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని జర్నలిస్ట్ సంఘాలు తమ సహకారం అందించాలని కోరారు.కమీషనర్‌ను కలిసిన వారిలో ఎపియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఐవి సుబ్బారావు,ఐజేయు నాయకులు అంబటి ఆంజనేయులు, ఎపి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఓ.మార్కెండేయులు, జయరాజ్, పలువురు జర్నలిస్ట్ ఉన్నారు.

# బెన్‌ఫిట్ షోను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

రాజధాని ప్రతినిధి - నిడదవోలు : పట్టణంలో ఇటీవల పునరుద్దరించిన వీరభద్ర థియేటర్‌లో బ్రహోత్సవం రిలీజ్ సినిమా బెన్‌ఫిట్ షోను రెవెన్యూ అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు. తహశీల్దార్ ఎం శ్రీనివాసరావుకు వచ్చిన పిర్యాదుమేరకు ఆయన తన సిబ్బందితో థియేటర్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అప్పటికే ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బ్రహోత్సవం చిత్రాన్ని ప్రదర్శించడం అధికారులు గుర్తించారు. దీనితో ఎంఆర్ఒ తహశీల్దార్‌కు థియేటర్ యాజమాన్యం మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. విచారణ చేపట్టిన అనంతరం అనుమతులు లేకుండా బెన్‌ఫిట్ షో ప్రదర్శించినందుకు అధికరేట్లకు టిక్కెట్లను విక్రయించినందుకు నివేదిక తయారుచేసి జిల్లా ఉన్నత అధికారులకు పంపించడం జరిగిందని తహశీల్దార్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శేషగిరిరావు, పట్టణ విఆర్ఒ గీతాప్రసాద్ మరియు రెవన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కనులపండువగా చినవెంకన్న కళ్యాణ మహోత్సవం

- వేలాదిగా హాజరైన భక్తులు
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి మాణిక్యాలరావు, ఛైర్మన్ సుధాకరరావు దంపతులు







రాజధాని ప్రతినిధి - తిరుమల : పవిత్రపుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి వైశాఖమాస తిరుకళ్యాణం కన్నులపండుగగా జరిగింది. ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభమైన స్వామివారి వైశాఖమాస కళ్యాణ మహోత్సవాలు 23వ తేదీ వరకు జరగనున్న నేపధ్యంలో 16వ తేదీ ఉదయం స్వామి, అమ్మవార్లను పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెలుగా ముస్తాబు చేశారు. కళ్యాణమహోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు ఉత్సవాన్ని కూడా దేవాలయ అధికారులు సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. స్వామివారి దేవస్థానం తూర్పువైపు గాలిగోపురం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణవేదికపై స్వామి, అమ్మవార్ల కళ్యాణం జరిగింది. కళ్యాణవేదికతోపాటు పరిసర ప్రాంతాలను దేవాలయాన్ని మామిడి తోరణాలు, అరటి గెలలతో ప్రత్యేకంగా అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో కళ్యాణవేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వామి, అమ్మవార్లకు ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలతోపాటు హారతులు అందించిన తర్వాత వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాలతో స్వామి, అమ్మవార్లను కళ్యాణవేదిక వద్దకు తీసుకువచ్చారు.

అనంతరం ప్రత్యేక పూజతో స్వామి, అమ్మవార్లను కళ్యాణవేదికపై వేంచేపు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణమహోత్సవం సందర్భంగా దేవాలయ పరిసరాలతోపాటు కళ్యాణోత్సవం జరిగే ప్రాంతంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఎస్‌వి సుధాకరరావు దంపతులు, దేవస్థానం ఇవో వేంద్ర త్రినాధరావు దంపతుల ప్రత్యేక పూజలతో స్వామివారి కళ్యాణమహోత్సవానికి అంకురార్పణ చేశారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా దేవస్థానం ఛైర్మన్ ఎస్‌వి సుధాకరరావు దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. స్థానిక శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కూడా స్వామివారి కళ్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు పలుచోట్ల టివిలు ఏర్పాటు చేశారు. అలాగే స్వామివారి కళ్యాణమహోత్సవం జరుగుతున్న సమయంలో పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రి కాల్చారు. స్వామివారి కళ్యాణమహోత్సవం ప్రధాన ఘట్టాలైన జీలకర్ర, బెల్లం, తాళిబొట్టు, ముత్యాల తలంబ్రాలు వేసే సన్నివేశాలను వేలాదిమంది భక్తులు కన్నులార్పకుండా వీక్షించారు. స్వామివారి కళ్యాణమహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దేవాలయ అధికారులు అన్నిఏర్పాట్లు చేశారు. భక్తులందరికీ స్వామివారి ఉచిత ప్రసాదాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## తెలుగు జాతికి మారుపేరు

# ఎన్టీ రామారావు



**(28న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా సందర్భంగా)**

తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో పిలుచు కొనే నందమూరి తారక రామారావు (1923 మే 28 - 1996 జనవరి 18) ఒక గొప్ప నటుడు, ప్రజానాయకుడు. తన పేరులోని పదాల మొదటి ఇంగ్లీషు అక్షరాలైన ఎన్.టి.ఆర్, ఎన్.టి.రామారావు గా కూడా ప్రసిద్ధుడైన ఆయన, తెలుగు, తమిళం మరియు హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో నటించారు. తన ప్రతిభను కేవలం నటనకే పరిమితం చేయకుండా పలు చిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం కూడా వహించాడు. విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా బిరుదాంకితుడైన ఆయన, అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించడమేగాక, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హ ృదయాలలో శాశ్వతంగా,ఆరాధ్య దైవంగా నిలచిపోయాడు. తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో ఎన్.టి.ఆర్ 13 చారిత్రకాలు, 55 జానపద, 186 సాంఘిక మరియు 44 పౌరాణిక చిత్రాలు చేసారు. రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి రాజకీయ రంగప్రవేశం చేసాడు. పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యానికి తెరదించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నాడు. ఆ తరువాత మూడు దఫాలుగా దాదాపు 8 సంవత్సరాల పాటు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి, అప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా నిలచాడు.

రామారావు 1947లో పట్టభద్రుడయిన రామారావు మద్రాసు సర్వీసు కమీషను పరీక్ష రాసాడు. పరీక్ష రాసిన 1100 మంది నుండి ఎంపిక చేసిన ఏడుగురిలో ఒకడుగా నిలిచాడు. అప్పుడు ఆయనకు మంగళగిరిలో సబ్-రిజిస్ట్రారు ఉద్యోగం లభించింది. అయితే సినిమాలలో చేరాలనే ఆశయం కారణంగా ఆ ఉద్యోగంలో మూడు వారాలకంటే ఎక్కువ ఉండలేకపోయాడు.

వృత్తిపట్ల ఆయన నిబద్ధత అటువంటిది. కెమెరా ముందు ఎన్టీఆర్ తడబడిన దాఖలాలు లేవని చెబుతూంటారు, ఎందుకంటే ఆయన డైలాగులను ముందుగానే కంఠతా పట్టేసేవాడు.

**రాజకీయ ప్రవేశం :** 1978లో ఆంధ్ర ప్రదేశ్‌లో అధికారానికి వచ్చిన కాంగ్రెసు పార్టీ అంతర్గత కుమ్ములాటల వలన అపకీర్తి పాలయ్యింది. తరచూ ముఖ్యమంత్రులు మారుతూ ఉండేవారు. ఐదు సంవత్సరాల కాలంలో నలుగురు ముఖ్యమంత్రులు మారారు. ముఖ్యమంత్రిని ఢిల్లీలో నిర్ణయించి, రాష్ట్రంలో శాసనసభ్యులచేత నామకార్థం ఎన్నిక చేయించేవారు. ఈ పరిస్థితి కారణంగా ప్రభుత్వం అప్రదిష్ట పాలయింది. 1981లో ఊటీలో సర్దార్ పాపారాయుడు చిత్రం షూటింగు విరామసమయంలో ఒక విలేఖరి, మీకు ఇంకో 6 నెలల్లో 60 సంవత్సరాలు నిండుతున్నాయి కదా, మరి మీ జీవితానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకుంటున్నారా? అని అడిగాడు. దానికి జవాబుగా నేను నిమ్మకూరు అనే చిన్న గ్రామంలో పుట్టాను. తెలుగు ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. వారికి నేనెంతో రుణపడి ఉన్నాను. కాబట్టి నా తరువాతి పుట్టిన రోజునుంచి నా వంతుగా ప్రతీనెలలో 15రోజులు తెలుగుప్రజల సేవకోసం కేటాయిస్తాను అని చెప్పాడు. ఆయన చేయబోయే రాజకీయ ప్రయాణానికి అది మొదటి సంకేతం. అప్పటి నుండి ఎన్టీఆర్ తాను నటించ వలసిన సినిమాలు త్వరత్వరగా పూర్తి చేసాడు. 1982 మార్చి 21 న హైదరాబాదు వచ్చినప్పుడు అభిమానులు ఆయనకు ఎర్రతివాచీ పరిచి స్వాగతం పలికారు. 1982 మార్చి 29 సాయంత్రము 2:30లకు కొత్త పార్టీ పెడుతున్నట్లు చెప్పాడు. ఆసమయంలోనే తన పార్టీ పేరు తెలుగుదేశంగా నిర్ణయించి, ప్రకటించాడు. పార్టీ ప్రచారానికై తన పాత చెవ్రోలెటు వ్యానును బాగు చేయించి, దానిని ఒక కదిలే వేదికగా తయారు చేయించాడు. దానిపై నుండే ఆయన తన ప్రసంగాలు చేసేవాడు. దానిని ఆయన "చైతన్యరథం" అని అన్నాడు. ఆ రథంపై "తెలుగుదేశం పిలుస్తోంది, రా! కదలి రా!!" అనే నినాదం రాయించాడు. ఆ తరువాతి కాలంలో భారత రాజకీయాల్లో పరుగులెత్తిన ఎన్నో రథాలకు ఈ చైతన్యరథమే స్ఫూర్తి.

## భారత దేశ మొదటి ప్రధాని

# జవహర్ లాల్ నెహ్రూ

**(జవాహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా)**

జవాహర్ లాల్ నెహ్రూ, భారత దేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్యపోరాటములో ప్రముఖ నాయకుడు. పండిత్‌జీ గా ప్రాచుర్యము పొందిన ఈయన రచయిత, పండితుడు మరియు చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు.

ఆయన భారత దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి మరియు అందరికంటే ఎక్కువకాలం పనిచేసిన ప్రధాన మంత్రి. వీరి పదవీ కాలం 1947 నుండి 1964 వరకు సాగింది. భారత స్వాతంత్ర్య సంగ్రామ ప్రముఖ నాయకుడైన నెహ్రూ, స్వంతంత్ర భారతదేశ మొదటి ప్రధానిగా కాంగ్రెస్ పార్టీచే ఎన్నుకోబడ్డారు. పిమ్మట 1952లో భారతదేశ మొట్ట మొదటి సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినపుడు ప్రధాని అయ్యారు. అలీనోద్యమ స్థాపకుల్లో ఒకరైన నెహ్రూ యుద్ధానంతర కాల అంతర్జాతీయ రాజకీయాలలో ముఖ్య వ్యక్తి. భారత దేశంలో సంపన్న న్యాయవాది మరియు రాజకీయ వేత్త అయిన మోతిలాల్ నెహ్రూ కుమారుడైన నెహ్రూ, యువకునిగా ఉన్నప్పుడే భారత జాతీయ కాంగ్రెస్ లో వామ పక్ష నాయకుడయ్యారు





ఆగష్టు 15 1947లో భారత దేశం స్వాతంత్ర్యం సంపాదించిన పుడు న్యూఢిల్లీలో స్వతంత్ర భారత పతాకాన్ని ఎగురవేసే గౌరవం దక్కిన ఏకైక భారతీయుడు నెహ్రూ. పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, స్వేఛా ేవాద సుగుణాల పట్ల గుర్తింపుతో పాటు పేద మరియు అణగారిన వర్గాల పట్ల వ్యాకులత, నెహ్రూ తన విధానాలు రూపొందించటంలో దిశానిర్దేశం చేసి భారతదేశ సిద్ధాంతాలను నేటికి కూడా ప్రభావం చేస్తున్నాయి. భారత దేశ సంప్రదాయాలు, విధానాలు రూపొందించటంలో 'నవ భారత రూపశిల్పి'గా పేర్కొంటారు. ఆయన కుమార్తె, ఇందిరాగాంధీ, మరియు మనుమడు, రాజీవ్ గాంధీ కూడా భారతదేశ ప్రధానమంత్రులుగా పనిచేసారు.

నేటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ నగరంలో, సంపన్న న్యాయవాది అయిన మోతిలాల్ నెహ్రూ మరియు స్వరూప్ రాణిల ప్రధమసంతానంగా నెహ్రూ జన్మించారు. నెహ్రూ కుటుంబం కాశ్మీరీ బ్రాహ్మణ వంశానికి చెందినది. మోతీలాల్ చాలా సంవత్సరాల క్రితం అలహాబాద్ కు తరలి వెళ్లి న్యాయవాద వ ృత్తిలో విజయవంతమయ్యారు. భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో రెక్కలు విప్పుకున్న భారత స్వతంత్ర పోరాటంలో అయన చురుకైన సభ్యుడు.రాజకీయాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ నాయకత్వంలోని భారత స్వాతంత్ర్య సంగ్రామం ఆయనను ఆకర్షించింది.1919 లో జలియన్ వాలా బాగ్ లో ఆందోళనకారులపై ఆంగ్లేయుల ఊచకోత తరువాత, నెహ్రూ తీవ్ర ప్రతీకారంతో తన శక్తులన్నీ స్వాతంత్ర్య సంగ్రామానికే కేటాయించారు. మొదట తన కుమారుని రాజకీయ యోచనను సందేహించినా, తరువాత స్వాతంత్ర్య సముపార్జనకు కాంగ్రెస్ ప్రయత్నాలలో మోతీలాల్ కూడా పాల్గొన్నారు. అతి త్వరగా నెహ్రూ, గాంధీ గారి నమ్మినబంటుగా గుర్తింపు పొందారు. ఆయన ఉద్యమాలు, అహింసాయుతమైనవే అయినప్పటికీ, ఆయన జీవితకాలంలో తొమ్మిది సంవత్సరాలు కారాగారంలో ఉండేటట్లు చేసాయి. కారాగారంలో ఉన్న కాలంలో నెహ్రూ, "గ్లింప్సెస్ అఫ్ వరల్డ్ హిస్టరీ(1934), తన "జీవిత చరిత్ర "(1936), మరియు "ది డిస్కవరీ అఫ్ ఇండియా "(1946) రచించారు. ఈ రచనలు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయనకు పెరుగుతున్న కీర్తితో పాటు రచయితగా కొంత ప్రత్యేకతను సంపాదించి పెట్టాయి.గాంధీ గారి మార్గదర్శకత్వంలో నెహ్రూ మొదటిసారిగా 1929 లో భారత జాతీయ కాంగ్రెస్ , లాహోర్ సమావేశాలకు నాయకత్వం వహించారు. అయన మరలా 1936, 1937 చివరిగా 1946 లలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికై స్వతంత్ర సంగ్రామంలో గాంధీ తరువాత రెండవ నాయకునిగా గుర్తింపు పొందారు. ఫిబ్రవరి 8, 1916 లో కాశ్మీరి బ్రాహ్మణ వంశానికే చెందిన కమలాకౌల్ తో అయన వివాహం జరిగింది. వారికి ఒక కుమార్తె , ఇందిరా ప్రియదర్శిని పుట్టింది. ఈమె తరువాత కాలంలో ఇందిరా గాంధీ గా పిలువబడింది.కమలా నెహ్రూ కూడా స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకుగా పాల్గొన్నారు కానీ 1936లో క్షయ వ్యాధితో మరణించారు. నెహ్రూ తన శేష జీవితం మొత్తం ఒంటరిగానే గడిపారు. అయితే 1946 నుండి వైస్రాయి భార్యగా నున్న ఎడ్వీన మౌన్ట్బట్టేన్ తో అయన సంబంధం గురించి అనేక పుకార్లు ప్రచారంలో ఉన్నాయి. అయన తన తరువాత జీవితకాలంలో ఎక్కువగా తన కుమార్తె పైన మరియు సోదరి విజయలక్ష్మి పండిట్ పైన ఆధార పడ్డారు. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్, ది ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ మరియుఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్ వంటి అనేక ఉన్నత విద్యా సంస్థలను ఆయన ప్రభుత్వం నెలకొల్పింది. భారత దేశ బాలలందరికీ నిర్బంధ, ఉచిత ప్రాథమిక విద్య అందించాలనే సంకల్పాన్ని నెహ్రూ తన పంచ-వర్ష ప్రణాళికలలో ప్రతిపాదించారు. బాలలలో పోషకాహార లోప నివారణకై ఉచిత పాలు మరియు ఆహార సరఫరా ప్రారంభించడానికి చొరవ తీసుకున్నారు. వయోజనుల కొరకు, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల వారికోసం, వయోజన విద్యా కేంద్రాలు, వృత్తి మరియు సాంకేతిక విద్యా పాఠశాలలు కూడా నిర్వహించారు.

**పంచ - శీల(శాంతియుత సహజీవనానికి ఐదు సూత్రాలు)** టిబెట్ పై భారత-చైనా ఒప్పందం 1954కు ఆధారం ఐనప్పటికీ ,తరువాతి సంవత్సరాలలో సరిహద్దు వివాదాలు మరియు దలై లామా కు రాజకీయ ఆశ్రయం ఇవ్వాలనే నెహ్రూ నిర?యం చైనాతో పెరుగుతున్న విభేదాలు నెహ్రూ విదేశాంగ విధానానికి ఇబ్బంది కలిగించాయి.అనేక సంవత్సరాల చర్చలు విఫలమైన తరువాత, నెహ్రూ 1961 లో పోర్చుగల్ నుండి గోవాను స్వాధీన పరచుకోవలసినదిగా భారతీయ సైన్యాన్ని ఆజ్ఞాపించారు. . సైనిక చర్య జరిపించినందుకు నెహ్రూ ప్రజాదరణతో పాటువిమర్శలను కూడా ఎదుర్కొన్నారు.

**ప్రజల సందర్శనార్థం నెహ్రూ భౌతిక కాయం, 1964**

చైనా భారత యుద్ధం ప్రారంభించిన కొద్ది రోజులలోనే చైనా సైన్యం ఈశాన్య భారత దేశంలోనిఅస్సాం వరకు చొచ్చుకు రావడం భారత సైన్య బలహీనతను బహిర్గత పరచింది.భద్రతపై అయన ప్రభుత్వ నిర్లక్ష్యానికి తీవ్ర విమర్శలు ఎదుర్కొని,రక్షణ మంత్రి అయిన క ృష? మీనన్ను తొలగించి, యు.ఎస్. సైనికసహాయం అర్థించవలసి వచ్చింది. క్రమంగా నెహ్రూ ఆరోగ్యం మందగించ సాగింది, కోలుకోవడానికి అయన 1963 లో కొన్ని నెలలు కాశ్మీర్లో గడపవలసి వచ్చింది. కొంతమంది చరిత్ర కారులు ఈ ఆకస్మిక ఇబ్బందికి కారణం చైనా దండయాత్ర వలన అయన పొందిన అవమానం మరియు విశ్వాస ఘాతుకంగా భావిస్తారు కాశ్మీర్ నుండి తిరిగి వచ్చిన తరువాత నెహ్రూ గుండెపోటుతో బాధపడి తరువాత మరణించారు.

ఓటమి ఎరుగని జాతీయ వాదిగా నెహ్రూ స్థానం ఆయన,ప్రాంతీయ భేదాలను గుర్తిస్తూ నే అణచి వేయబడిన సామాజిక వర్గాల కొరకు విధానాలు అమలు పరచుటకు దారి చూపింది. స్వాతంత్ర్య -అనంతర కాలంలో ఆంగ్లేయులు ఉపఖండం నుండి విరమించు కొన్న తరువాత ,ఉపఖండంలో అంతకు ముందు ఒకే సామాన్య విరోధి కి వ్యతిరేకంగా మిత్రులుగా ఉన్న ప్రాంతీయ నాయకులు ఇక నుండి ఒకరికొకరు సంబంధం లేకుండా విభేదాలు పొడసూపిన కాలంలో ఇది ప్రాముఖ్యతను సంతరించు కుంది.సాంస్కృతిక వైవిద్యం ప్రత్యేకించి భాషా వైవిద్యం దేశ ఐక్యతను భంగపరచేదిగా ఉన్న సమయంలో, నెహ్రూ నేషనల్ బుక్ ట్రస్ట్ మరియు నేషనల్ లిటరసీ అకాడమీ వంటి సంస్థలను ఏర్పరచి వివిధ భాషల మధ్య అనువాదాలను ప్రోత్సహించారు మరియు విషయ పరిజ్ఞాన బదిలీలను ప్రోత్సహించారు.సమైక్య భారతదేశం కోసం నెహ్రూ "కలసిఉండడం లేదా నశించడం ", అని నినదించారు

తన జీవిత కాలంలో నెహ్రూ భారత దేశంలో ఒక ఆదర్శ మూర్తిగా గుర్తింపబడి , ప్రపంచ వ్యాప్తంగా ఆయన ఆదర్శవాదము మరియు రాజకీయ ధురంధరత ప్రశంసించ బడ్డాయి.బాలల మరియు యువజనుల పట్ల నెహ్రూకు గల వాత్సల్యానికి, వారి శ్రేయస్సుకు , విద్యాభివ ృద్ధికి ఆయన చేపట్టిన కార్యక్రమాలకు గుర్తుగా, ఆయన జన్మ దినమైన 14 నవంబర్, ను భారత దేశం బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నది. దేశ వ్యాప్తంగా బాలలు ఆయనను చాచా నెహ్రూ (నెహ్రూ అంకుల్)అని గౌరవిస్తారు. కాంగ్రెస్ పార్టికి చెందిన ప్రజాదరణ పొందిన నాయకునిగా ఆయనను తరచూ వారు గుర్తు చేసుకుంటారు.కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు ఆయన వస్త్ర ధారణను, ప్రత్యేకించిగాంధీ టోపీ ని మరియు అలవాట్లను అనుకరిస్తుంటారు.

దేశ వ్యాప్తంగా అనేక ప్రభుత్వరంగసంస్థలు, జ్ఞాపక చిహ్నాలు నెహ్రూస్మ ృతికి అంకితం ఇవ్వబడ్డాయి. భారత దేశంలోని విశ్వ విద్యాల యాలలో ఢిల్లీ లోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం అత్యంత ప్రతిష్టాత్మకమైనది. ముంబై నగరానికి దగ్గరలో నున్న జవహర్ లాల్ నెహ్రూ పోర్ట్ భారీ సరుకు రవాణాకు, రాకపోకలకు అనువుగా నిర్మించ బడిన ఆధునికమైన పోర్ట్ మరియుడాక్. ఢిల్లీ లోని నెహ్రూ నివాసము నెహ్రూ జ్ఞాపకార్థ మ్యూజియం మరియు గ్రంధాలయంగా సంరక్షించ బడుతోంది. నెహ్రూ కుటంబ భవనాలైన ఆనంద్ భవన్ మరియు స్వరాజ్ భవన్‌లు నెహ్రూ జ్ఞాపకార్థం మరియు కుటుంబ వారసత్వంగా కాపాడ బడుతున్నాయి. ప్రపంచదేశాల మధ్య అలీనోధ్యమం, దార్శినికత ఎప్పటికీ మార్గదర్శకమే....



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్‌ను ఎడిటర్స్, సీనియర్ రిపోర్టర్స్‌డే సందర్భంగా తుగ్లక్‌రోడులోని ఆయన నివాసంలో అఖిల భారత పంచాయతీ పరిషత్(ఢిల్లీ) చైర్మన్ జాస్తి వీరాంజనేయులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అమరావతికి రావాలని ఆహ్వానించారు.

## రహదారుల సుందరీకరణకు రూ. 28 కోట్లు

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** కృష్ణా పుష్కరాల సందర్భంగా నగరం పరిసర ప్రాంతాల్లో రోడ్ల సుందరీకరణకు రూ. 28 కోట్లు కేటాయించినట్టు రాష్ట్ర రోడ్లు, రవాణా బవనాలశాఖ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. విజయవాడలో కొనసాగుతున్న కృష్ణా పుష్కర పనుల్ని ఆయన పరిశీలించారు. ఏలూరురోడ్డు, టన్నెలట్రడ్డు (గొల్లపూడి బైపాస్‌రోడ్డు) పనుల్ని ఆయన తనిఖీ చేశారు. నగరంలోని ఆర్ అండ్ బీ రోడ్లు, డ్రెయిన్లను నిర్మించి, రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వ రహదారులకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందని వివరించారు. కృష్ణా పుష్కర పనుల్ని జూలై 15 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2015-16లో 2,636 కిలోమీటర్ల పొడవునా, ఒక వరుస రహదారులు గా విస్తరిస్తున్నామని చెప్పారు.

## మహానాడులో రెండు లక్షల మందికి భోజన వసతి

**రాజధాని ప్రతినిధి- ఏలూరు:** 27వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే మహానాడులో రెండు లక్షల మందికి భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నాట్టు మహానాడు ఆహార కమిటీ ఛైర్మన్, ఏలూరు లోక్‌పభ సభ్యులు మాగంటి బాబు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు లోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా మహిళా ప్రజాప్రతినిధులతో మహానాడు భోజన ఏర్పాట్లపై మహానాడు చరిత్రలో ఎన్నడూ చూడని వంటకాలు తయారు చేయిస్తా మన్నారు.

ఆంధ్రా రాయలసీమ వంటకాలను అందరికీ రుచిచూపిస్తామని చెప్పారు. గత 34 మహానాడు సభల్లో ప్రతిసారి లక్షా 50 వేల మందికి మించి భోజన సౌకర్యం జరగలేదని, ఈ మహానాడులో 2 లక్షల మందికి రకరకాల శాకాహార ఆహార పదార్థాలు అందించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. వీఐపీలు, జర్నలిస్టులు, మహిళాలు ఇలా 5 ప్రత్యేక విభాగాలలో భోజన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లాలోని వంద మంది మహిళా ప్రతినిధులను భోజనాల తయారీలో వివిధ ఇన్‌ఛార్జ్‌లుగా నియమించనున్నట్టు చెప్పారు.

రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా 20 వేల సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించేలా ఇన్‌ఛార్జ్‌లు అందరికీ ప్రత్యేక వాకీటాకీలు అందిస్తామని మాగంటి చెప్పారు. మమానాడుకు వచ్చే ప్రతినిధులకు శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో రూ. 300 ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పిస్తామన్నారు. సమావేశంలో గోపాలపురం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు గంగిరెడ్ల మేఘలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**రాజధాని ప్రతినిధి- నిడదవోలు :** స్థానిక కోర్టు ఆవరణలో నిడదవోలు బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవా శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటుచేశారు. ఈ సేవా శిబిరానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నిడదవోలు జూనియర్ సివిల్‌జడ్జ్ డి సత్యవతి మాట్లాడుతూ పేదప్రజలు ఉచిత వైద్యసేవలను వినియోగించుకోవాలని వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఈ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ఈ సమావేశానికి బార్‌అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ విజయ్‌కుమార్ అధ్యక్షత వహించగా నిడదవోలుకు చెందిన డా॥ తూరుగోపు కృష్ణంరాజు సుమారు 150 మంది పేదప్రజలకు ఉచిత వైద్యసేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిపి గంగాధర్, సీనియర్ న్యాయవాదులు నక్కా వెంకటేశ్వర్లు, టిఎన్‌వి ప్రకాష్, జి రవి, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం కృషితోనే... కేరళలో ఎల్‌డిఎఫ్ ఘనవిజయం

**రాజధాని ప్రతినిధి- నిడదవోలు :** కేరళాలో సిపియం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ఘనవిజయం సాధించినందుకు నిడదవోలులో సిపియంపార్టీ కార్యకర్తలు నాయకులు అమరవీరుల స్థూపం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపియం నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ కేరళాలో ప్రజాసమస్యలపై సిపియం పోరాటాల వల్లే ప్రజలకు విశ్వాసం ఈ ఫలితాలలో ప్రతిధ్వనించిందని అన్నారు. ఇప్పటిదాకా అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ నేతృత్వంలోనే యుడిఎఫ్ ప్రభుత్వం అవినీతి దుష్టపాలన ననుంచి ఓటర్లు రాష్ట్రానికి విముక్తి కలిగించారన్నారు. ఎందరో నిరంకుశలను నిలదీసినపార్టీ సిపియం అని ఎదురు గాలికి తట్టుకుని నిలబడటమే కమ్యూనిస్టుల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గంటి కృష్ణ, పి శ్రీనివాసరావు, కారింకి వెంకటేశ్వరరావు, దానియేలు, ఎస్ వెంకటరమణ, డి శ్రీనివాసరావు, ఉస్మాన్, సత్యనారాయణ, ఏడుకొండలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా స్వామి కళ్యాణమహోత్సవాలు

**రాజధాని :** అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారయణ స్వామి వారి కళ్యాణము అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు భక్తులకు, గ్రామస్తులకు అత్యంత ఆహ్లాదకరంగా 17 వతేదిన జరిగిన కళ్యాణం వారి దేవదాయశాఖ మూర్తులు మాణిక్యాలు గల మరియు కాకినాడ ఎం.పి.తోట నరసింహులు హాజరయ్యారు.వారు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు తిలకించి పరవశులయ్యారు.

## కళ్యాణంలో అపశృతులు

**రాజధాని :** 17వ తేదిన నిర్వహించిన కళ్యాణ మహోత్సవములో మంత్రోచ్ఛణలో అపశృతులు దొర్లాయని ఆరోపణలు రావడంతో, దేవస్థానం ఈ.ఓ. దీనిపై విచారించడానికి వైదిక కమిటీని నియమించడం జరిగింది. అదేవిధంగా 20 వ తేదిన జరిగిన రథోత్సవములో మామూలు పువ్వులకు బదులు ప్లాస్టిక్ పువ్వులతో అలకరించడంతో గమనించిన అధికారులు వెంటనే వాటిని తొలగించి,సహజ సిద్ధమైన పువ్వులతో అలకరించారు. దేవస్థానం అధికారులు నిర్లక్ష్యానికి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేసాయి.

## 2019 ఎనికల్లో బి.ఓ.పి.టిడిపి పోటీ

**రాజధాని :** అన్నవరం స్వామి వారి కళ్యాణానికి విచ్చేసిన దేవదాయశాఖ ముత్యాల మాణిక్యాలరావు విలేఖర్ల సమావేశం 2019 ఎన్నికల బి.జె.పి., టి.డి.పి పోటీ మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఇపొత్తు కొనసాగుతుందని తెలియజేశారు.

## రూ.29.99 కోట్ల రుణాలు లక్ష్యం

### బీసీ, కాపు కార్పొరేషన్ ఈడీజేమ్స్ ఇన్నయ్య

**రాజధాని ప్రతినిధి,(గుంటూరు) :** 2015-16కు బీసీ అభ్యుదయ యోజన, మార్జిన మనీ స్కీమ్ కింద (వ్యక్తిగత రుణపథకం) జిల్లాలో 2,670 మందికి రుణ మంజూరు పత్రాలను అందజేశామని బీసీ, కాపు కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పెరికల జేమ్స్ ఇన్నయ్య తెలిపారు. కార్పొరేషన్ సబ్సిడీ, బ్యాంకు రుణం కలిపి రూ.29 కోట్ల 99 లక్షలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి 64 లక్షలు బ్యాంక్ అకౌంట్లకు జమ చేసినట్లు చెప్పారు.

**బీసీ ఫెడరేషన్‌లకు..** 10 బీసీ ఫెడరేషన్‌ల సంబంధించి 213 గ్రూపులకుగాను 2,556 మంది లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రలు అందజేశామన్నారు. వీరికి బ్యాంకు రుణం, కార్పొరేషన్ సబ్సిడీ కలుపుకుని రూ.13 కోట్ల 43 లక్షల 40 వేలు అందజేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు 83 గ్రూపు లకుగాను ఒక్కో గ్రూపు నకు రూ.3.50 లక్షలు కార్పొరేషన్ తరపున సబ్సిడీని లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు.

**కాపు కార్పొరేషన్ ద్వారా..** 2015-16లో కాపు కార్పొరేషన్ ద్వారా 944 మంది లబ్ధిదారులకు రుణ పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంక్ రుణం,కార్పొరేషన్ సబ్సిడీ కలుపుకుని రూ.11 కోట్ల 5 లక్షల 70 వేలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 31వ తేదీలోపు 2015-16 కు బీసీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా రుణసౌకర్యం పొందదలచిన లబ్ధిదారులకు సంబంధించిన సేవింగ్ బ్యాంక్ నాన్‌ఆపరేటివ్ అక్కౌంట్స్, లోన్ అక్కౌంట్ నంబర్లను బ్యాంకు అధికారులు తమ కార్యాలయానికి పంపిచాలని ఆయన కోరారు.

## 'రైతు' బజారు... కాదు

# దళారీలకు రహదారి!

- కన్నెత్తి చూడని జేసీ
- మంత్రి హెచ్చరికలు బేఖాతర్
- వినియోగదారులపై వ్యాపారుల నజర్

**రాజధాని వార్తలు ప్రతినిధి - మచిలీపట్నం :** దళారులులేని స్వేచ్ఛాయత మార్కెట్ కల్పనే లక్ష్యంగా ప్రారంభించబడినవి రైతుబజార్లు.గతంలో అంటే దశాద్ధకాలం క్రితం చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసినపుడు మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసినవి ఈ రైతుబజార్లు. తాను పండించిన కూరగాయలను స్వేచ్ఛగా అమ్ముకోవడం కోసం, దళారుల చేతిలో మోసపోకుండా ఉండటం కోసం కొత్త ఆలోచన చేసి కార్యరూపం దాల్చినవే ఈ రైతుబజార్లు. అలా ఏర్పాటు చేసిన వాటిలో జిల్లాకేంద్రం మచిలీపట్నంలో ప్రారంభించిన రైతుబజారు తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రజాదరణ పొందిందని చెప్పొచ్చు. అంతేవేగంతో దళారుల చేతుల్లోకి వెళ్లడం ఆందోళన కలిగించే అంశం.

**తెల్లవారుజాము నుండే దోపిడి...**

తెల్లవారుజామున నాలుగున్నర గంటల నుండే రైతుబజారులో దోపిడి పర్వానికి తెరలేస్తుంది. ఉదయం వాకింగ్‌కు వచ్చేవారు పనిలో పనిగా కూరగాయల కొనుగోలుకు ప్రాధాన్యత ఇస్తుండటంతో ముందురోజు రేట్లతో అమ్మకాలు సాగిస్తారు అక్కడి వ్యాపారులు. ఉదయం 6 గంటలకల్లా ఆరోజు రేట్లు నిర్ణయించి బోర్డులో ఉంచాల్సిన రైతుబజారు సిబ్బంది ఏడు గంటలకు కానీ ఆ పని పూర్తిచేయరు. దీంతో సుమారు రెండున్నర గంటల పాటు పాత రేట్లతోనే పని కానిచ్చేస్తారు.

**కాయగూరలు ఏరకూడదు - వ్యాపారుల నజర్...**

రైతుబజారులో కూడా వింత ఏంటంటే కూరగాయలు ఏరకూడదు. వ్యాపారులు ఏవి వేస్తే అవే తీసుకెళ్లాలి. పుచ్చిపోయిన కూరగాయలున్నా, ఎండిపోయిన కాయలున్నా, వాడిపోయిన కాయలున్నా అవి తీయడానికి వీల్లేదు. ముఖ్యంగా కౌంటర్లలో మహిళలు ఉండటంతో వినియోగదారులకు పరిస్థితి మరింత ఇబ్బందికరంగా తయారవుతోంది. కొంతమంది మహిళా వ్యాపారులైతే ఘర్షణలకు సిద్దంగా ఉంటారు కూడా. వీరికి అడ్డుకట్ట వేసేవారే కనిపించరు.

**రేట్లు బోర్డులకే... రౌండ్‌ఫిగర్ ఖాయం...**

రైతుబజారులో రేట్లు బోర్డులకే పరిమితం, అమ్మకాలన్నీ రౌండ్‌ఫిగర్లమీదే. కేజీ కూరగాయలు 17,18,19 రూపాయలు లేదా 9,13 రూపాయలుగా నిర్ణయిస్తారు. దీంతో అయితే 10 రూపాయలు లేదా 20 రూపాయలకు కొనాల్సిందే. అదేమని ప్రశ్నిస్తే చిల్లరలేదు.. మీరే తీసుకొస్తారా అంటూ సూటిగా ప్రశ్నిస్తారు. గత్యంతరం లేక వారు చెప్పినట్లు కొనాల్సిందే. కొనుగోలుదారుల జేబులకు చిల్లు.. వ్యాపారులకు చిల్లర ఇది పరిస్థితి. ఇలాంటి పరిస్థితి నిత్యకృత్యంగా మారిందని కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు.

**దళారులకు రహదారి....**

వాస్తవానికి రైతుబజారులో రైతులు మాత్రమే తమ ఉత్పత్తులు అమ్ముకోవాల్సి ఉంటుంది. వారికోసం గుర్తింపు కార్డులు కూడా జారీ చేస్తారు. ఆ కార్డులను వారు ప్రదర్శించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అవేం జరగవు. ఎందుకంటే ఇక్కడంతా దళారులదే రాజ్యం.. వారు చెప్పిందే వేదం. నిజానికి రైతుబజారు దళారులకు రహదారిగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో చేపలమార్కెట్ వద్ద కూరగాయల దుకాణాలు నిర్వహించేవారు ఇపుడు ఇక్కడ దర్జాగా అమ్మకాలు సాగిస్తున్నారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు.

**కన్నెత్తి చూడని జాయింట్ కలెక్టర్...**

జిల్లా వ్యాప్తంగా రైతుబజార్లను పర్యవేక్షించేది జిల్లా సంయుక్త కలెక్టర్. ఆయనగారి కార్యాలయం కూడా బందరులోనే. అయినా సరే సారు ఒక్కసారి కూడా అటువైపు చూడరు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర ఒకసారి రైతుబజారును సందర్శించి కొద్దిసేపు మీడియాముందు వ్యాపారులను



హెచ్చరించి, సిబ్బందికి సుద్దులు చెప్పి వెళ్లిపోయారు. మళ్లీ వస్తానన్న ఆయన తలెత్తి చూసిందిలేదు.. దీంతో ఆయన హెచ్చరికలు కూడా బేఖాతరు అయ్యాయి. ఇప్పటికైనా మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖ అధికారులు బందరులోని రైతుబజారుపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- ఎం.ఎస్.రాజ్, మచిలీపట్నం**

# చరిత్ర సృష్టిస్తోన్న శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** అమరావతిలో మొదటి పాఠశాల శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ ప్రారంభం ,కొనసాగింపు కూడా చరిత్రే... స్వాతంత్ర్యానికి పూర్వం 1945లో మొదట సత్రంలో ప్రారంభమైన ఈ పాఠశాల ప్రస్తుతం పక్కా భవనాలతో స్కూలు వేడుకలకు అతిపెద్ద ఆడిటోరియంతో, పిల్లలకు ఆటస్థలంతో అలరారుతోంది. ఈ ఏడాది తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల నుంచి 135 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా నూరుశాతం ఫలితాలను సాధించామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ తెలిపారు. తెలుగు మీడియంవిద్యార్థి 9.7 ప్రథమస్థానంలో నిలువగా, ఇంగ్లీషు మీడియంలో 9.3తో స్కూలు ఫస్టు సాధించారని ఆయన తెలిపారు. స్కూలు ప్రారంభంలో జిల్లాబోర్డు (ఇప్పుడది జిల్లా పరిషత్తుగా మారింది) ఆధీనంలో ఉండేది. వావిలాల నరసింహారావు,గుండెపూడి వెంకటరామ్మూర్తి, మహావాది వెంకటరత్నం కొర్నూతల శ్రీరాములు, వడ్డనపల్లి



స్కూలు కరస్పాండెంట్ మల్లెల శ్రీనాథ్ చౌదరి






అత్యాధునిక ఆడిటోరియం



సూర్యకిరణ్ సక్కుబాయి



బెంగుళూరు బుద్ధిస్ట్ సంస్థచే నిర్మితమైన బుద్ధస్థూపం



ప్రధానోపాధ్యాయుడు కొల్లి లక్ష్మీనారాయణ



స్కూల్ టాపర్‌ను అభినందించిన ప్రధానోపాధ్యాయుడు



అమరావతి జర్నలిస్టులు నెలకొల్పిన ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిమ



ఆచార్య వినోబాభావే ఆవిష్కరించిన నెహ్రూ, గాంధీ, బోస్ విగ్రహాలు



భాష్యం పేరమ్మ ట్రస్టు శ్రీరామకృష్ణ హిందూ స్కూలుకు అందించిన మంచినీటి ఆర్ ఓ ప్లాంట్

శ్రీరాములు, భృగంబండ సూర్యనారాయణ, నడింపల్లి వెంకటేశ్వరరావు, నడింపల్లి సీతారామయ్యలు ఆనాడు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారు. వారికి గుంటూరు జిల్లా విద్యాధికారి శ్రీనాయుడు సహాయ సహకారాలు అందించారు. ప్రాథమిక విద్య తరువాత హైస్కూలు విద్యకు మద్దిధాత్రినారాయణ సత్రంలో క్లాసులు ప్రారంభించారు. పిల్లల సంఖ్య పెరిగిన తర్వాత డాక్టర్. గోళ్ల మూడి హరిప్రసాదరావు తమ విశాలమైన ఇంట్లో స్కూలుకు అనుమతి నిచ్చారు. అయితే ఉపాధ్యాయులకు జీతాలు వచ్చేవికావు. దీంతో మూలనిధిని సమకూర్చాలనే ఉద్దేశ్యంతో వావిలాల నరసింహారావు, గంగాబుచ్చిరెడ్డి, చినబుచ్చిరెడ్డి అయ్యపురెడ్డి వావిలాల పరమయ్య కొర్రపాటి మాధవరావులు తమ దాతృత్వంతో మూలనిధిని ఏర్పాటు చేశారు. 1945 -46 వరకు ఫస్టుఫారం (6వ,తరగతి) ప్రారంభం అయ్యింది. ఆ తరం గురువులు నెలకొల్పిన సంప్రదాయాలు, ఐకృత, గురుశిష్య వాత్సల్యాలే ఇప్పటివరకు మార్గదర్శకత్వం వహిస్తున్నాయి. పాఠశాల ఉన్న స్థలం 4.40 ఎకరాలు. ఇందులో 3.20 ఎకరాలను రాయపూడి భూస్వామి మల్లెల శేషగిరిరావు ఉదారంగా విరాళంగా ఇచ్చారు. రెల్లుకప్పు పాఠశాలలో రుషులవంటి ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగేది. వేపచెట్ల కింద సీతారామయ్యగారు డ్రిల్లు క్లాసులుండేవి. 1949 నుంచి ఉన్నతపాఠశాలగా కొనసాగింది. 1950-51లో మొదటి బ్యాచ్ ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షకు హాజరయ్యింది. అప్పుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం కావడంతో ప్రభుత్వ అనుమతి పొందడానికి మద్రాసు వెళ్లి వెంకటరత్నం గారు ఈ పనులన్నీ చేశారు. అనాటి డీఈఓగారు కూడా ఈ పాఠశాలకు సహకరించారు.

అప్పటి మంత్రి కల్లూరి చంద్రమౌళి ఆశీస్సులతో శాశ్వత భవనం రూపొందింది. ఉపాధ్యాయుల కృషి పాలక వర్గ సహకారంతో ఎదుగుతున్న పాఠశాలను చూసి స్పందించిన పదవీవిరమణ చేసిన ఓవర్‌సీర్‌గారు నిర్మాణాలకు పర్యవేక్షణ బాధ్యతలు స్వీకరించారు. షష్టిపూర్తి చేసుకున్న భవనాలు ఇప్పటికీ చెక్కు చెదరలేదు.

అనివార్యంగా వచ్చే పరిణామాలను నిరోధించలేకపోతే ఎంతటి ప్రకాశం మీదనైనా మబ్బులు కమ్ముతాయి అలాంటి మసక ఈ పాఠశాలను కూడా ఆవరించింది. ప్రస్తుత సమాజంలో భౌతిక అభివృద్ధికే పరిమితమై మార్కుల కోసం వెంపర్లా డుతున్న విద్యాలయాలు సాంస్కృతిక, క్రీడా రంగం మీద అనాసక్తిని పెంచుకున్నాయి. బాల్యంలో సర్వతోముఖ విద్యా సౌరభం అనుభవించిన వారు ఈ నూతన పరిణామాన్ని ఆహ్వానించ లేక పోతున్నారు. ఇలాంటి విచిత్ర పరిస్థితులు నెలకొన్న తరుణంలో రామకృష్ణ హిందూ హైస్కూలు (2004లో ) కరస్పాండెంట్‌గా మల్లెల శ్రీనాథచౌదరి పగ్గాలు చేపట్టి, తన తండ్రి స్థలదాతగా ఉన్న ఈ పాఠశాలను మరింత అభివృద్ధిచేయడానికి కంకణం కట్టుకున్నారు. అదే సమయంలో పూర్వపు హెడ్మాస్టర్ కొల్లి. గిరియ్య కుమారుడు, పూర్వవిద్యార్థి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడిగా నియమితులవడం కాకతాళీయం. మల్లెల శ్రీనాథ్ ఆయన భార్య దివంగత సక్కుబాయి,కుమార్తె సూర్యకిరణ్ పేర్లపై ఒకే సారి 1200 మంది కూర్చొని కార్యక్రమాలను తిలకించే ఆడిటోరియాన్ని రూ. 25 లక్షలతో నిర్మించారు. మారుతున్న తల్లిదండ్రుల మనోభావాలను అర్థం చేసుకొని 2011లో ఇంగ్లీషు పాఠశాలను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం శ్రీనాథ చౌదరి ముందుచూపుతో స్కూలు సర్వతోముఖాభివృద్ధి చెందుతోంది. తెలుగు మీడియం స్కూలు ఎయిడెడ్ స్కూల్‌గా అభివృద్ధి చెందగా, నామమాత్రపు ఫీజులతో ఆంగ్ల బోధనా విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు.

పాఠశాల ఆవరణలోనే బ్యాంకు భవనాన్ని నిర్మించి, దాన్నుంచి లభించే అద్దెతో స్కూలును మరింత అభివృద్ధి చేయటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొల్లి. లక్ష్మీనారాయణ భావిస్తున్నారు. తల్లిదండ్రుల బలహీనలతను అడ్డు పెట్టుకొని లక్షలకు లక్షలు గుంజుతున్న ఈ రోజుల్లో స్వయంగా నిధులు సమకూర్చుకొని పేద, మధ్య తరగతి వార్గాలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న మల్లెల శ్రీనాథ్ చౌదరిని గ్రామస్తులంతా ముక్తకంఠంతో అభినందిస్తున్నారు.

---

## అత్యాధునిక విద్య, అతితక్కువ ఫీజులకు

# కేరాఫ్ ఎస్‌డీఏ స్కూల్

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** అతితక్కువ ఫీజుతో అత్యాధునిక ఐసీఎస్ఈ సిలబస్‌తో ఎల్‌కేజీ నుంచి పదవతరగతి వరకు విద్యనందిస్తున్న సంస్థ ఎస్‌డీఏ స్కూలని హెడ్‌మాస్టర్ తుమ్మలాపల్లి సత్యదేవం తెలిపారు. యాభై ఏళ్లనుంచి తమ విద్యాలయం ఎంతోమంది పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యనందించిందన్నారు. ఈ ఏడాదికూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించామని ఆయన తెలిపారు. స్టేట్ సిలబస్ విద్యార్థులకంటే మా స్కూలు విద్యార్థులకు కంప్యూటర్, ఈవీఎస్, సర్వే యింగ్ లాంటి సబ్జెక్టులు అదనంగా ఉంటాయన్నారు.

కేంద్ర ప్రభుత్వం వైద్యవిద్యార్థులకు నిర్వహించే నీట్ పరీక్షకు సంబంధించిన సిలబస్‌ను పదవ తరగతిలోనే పూర్తిచేస్తారని ప్రిన్సిపల్ ఉండర్తి రాజన్ బాబు తెలిపారు. 9,10 తరగతిలో ఐసీఎస్ఈ సిలబస్ కలిగినవారికి ఇంటర్మీడియట్ స్థాయి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీల్లో ప్రయోగాలుంటాయాన్నారు. మా స్కూల్లో అందుకు సంబంధించిన పూర్తిస్థాయి ప్రయోగశాలలున్నాయని, దీంతో బట్టీ విధానానికి పూర్తిగా విభిన్నంగా అన్ని సబ్జెక్టుల్లో ప్రవేశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సిలబస్‌లో పరీక్షా విధానం కూడా వేరుగా ఉంటుందని,



జాసన్‌జెస్టిన్ ఎస్. పృథ్వీసాయి పవన్‌కుమార్

పరీక్షల్లో ప్రశ్నలు విద్యార్థుల మేథ స్సుకు పదును పెట్టేవిగా, దాదాపు సబ్జెక్టు అంతా కవర్ చేసే విధానంతో ఉంటుందని ఆయన వివరించారు. క్రమశిక్షణకు తమ స్కూలుకు పెట్టింది పేరని, మాస్కూల్లో అందరూ మహిళా టీచర్లేనని, వారు పిల్లలపట్ల ప్రేమ కలిగి శ్రద్ధగా పాఠాలు బోధిస్తారని కోశాధికారి కదలి చంద్రశేఖరం తెలిపారు.

ప్రస్తుత జనరేషన్ చాలా చురుగ్గా ఉంటుందని వీరికి ఐసీఎస్ సిలబస్ ముందు జీవితంలో చాలా విధాలుగా ఉపయోగ పడుతుం దన్నారు. పదవతరగతి పాస్ అయిన తర్వాత టీసీ, మార్కులిస్టుతోపాటు మైగ్రేషన్ సర్టిఫికేట్ కూడా ఇస్తామని దీంతో ప్రపంచంలోని ఏ దేశంలో నైనా ప్లస్ ఒన్ చదివే అవకాశం ఉంటుం దన్నారు. తల్లి దండ్రులు విదేశాల్లో ఉన్నవారు, విదేశాలు వెళ్లాలనే విద్యార్థులు ఈ సిలబస్‌ను ఎంచు కుంటారని అయితే తల్లిదండ్రుల్లో అవగాహన లేక ఈ సిలబస్‌ను ఎంచుకోలేక పోతున్నారని ఆయన పేర్కొన్నారు. సీబీఎస్ఈ చదివిని విద్యార్థులు ఐఐటీ సీట్లు తేలిగ్గా కైవసం చేసుకుంటారని, ఐసీఎస్ ఈ సిలబస్ విద్యార్థులు, ఐఐటీ, ఎన్ఐటీ, మెడికల్ సీట్లు తెచ్చుకునే అవకాశం ఎక్కువన్నారు. తమ స్కూల్‌లో చదివిన విద్యార్థులకు కార్పొరేట్ విద్యా సంస్థలు అధికప్రాధాన్యం ఇస్తున్నాయని మా స్కూళ్లనుంచి ఎక్కువ మార్కులు తెచ్చుకున్న వారిని మినహాయింపు ఫీజుతో కార్పొరేట్ స్కూళ్లు తీసు కుంటున్నాయని వివరించారు.

మాస్కూల్లో 75 శాతం మార్కులు వచ్చిన వారిని కార్పొరేట్ స్కూల్‌లో 90 శాతం తెచ్చుకున్న విద్యార్థులతో సమానంగా చూస్తారని చంద్రశేఖర్ తెలిపారు. ఈ ఏడాది స్కూల్ టాపర్లుగా 78 శాతం మార్కులు సాధించిన జాసన్‌జెస్టిన్,77 శాతంతో రెండవస్థానంలో ఎస్. పృథ్వీసాయి, మూడవ స్థానంలో 77 శాతంతో పవన్‌కుమార్ నిలిచారన్నారు. స్కూలు టాపర్స్‌ను వారి తల్లిదండ్రులను, టీచర్లను స్కూలు ప్రిన్సిపాల్ ఉండర్తి రాజబాబు అభినందించారని చంద్రశేఖరం తెలిపారు.

---

# జూన్ 15 నుంచి సచివాలయ ఉద్యోగుల రాక

**రాజధాని ప్రతినిధి,(గుంటూరు) :** ప్రభుత్వం నిర్ణయించిన తేదీ నాటికి అమరావతి రాజధాని ప్రాంతానికి వచ్చేసేందుకు సచివాలయ, డైరెక్టరేట్‌ల ఉద్యోగులు సంసిద్ధమవుతున్నారు. వెలగపూడిలో నిర్మాణం జరుగుతున్న తాత్కాలిక సచివాలయానికి సమీపంలో ఉన్న మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ, గుంటూరు నగరాల్లో నివసించేందుకు అద్దె ఇళ్లు, వారి పిల్లలను విద్యా సంస్థల్లో చేర్పించేందుకు ఈ నెల 15వ తేదీ నుంచి జూన 30వ తేదీ మధ్యన రాబోతున్నారు. ఇందుకోసం వారికి ప్రభుత్వం మూడురోజుల స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను కూడా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులను అక్కున చేర్చుకొనేందుకు ప్రజలు చొరవ చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా విజ్ఞప్తి చేస్తున్నారు. అద్దెలు విపరీతంగా పెంచకుండా ఉండాలని పదేపదే కోరుతోన్నారు. ఇటీవల తొలి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సచివాలయ ఉద్యోగుల సంఘం నేత మురళీకృష్ణ ప్రభుత్వం టైం షెడ్యూల్ ఇవ్వగానే హైదరాబాద్ నుంచి వచ్చేస్తామని చెప్పారు. ఏపీ ఎనజీవోల సంఘం నేత అశోక్‌బాబు కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు తాము అమరావతికి వెళ్లి అద్దె ఇళ్లను వెతుక్కోవడంతో పాటు పిల్లలను విద్యాసంస్థల్లో చేర్పించేందుకు సెలవుదినాలు కావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆలోచన చేసిన ప్రభుత్వ పెద్దలు మూడు స్పెషల్ క్యాజువల్ లీవ్‌లను శాంక్షన చేశారు. వెలగపూడికి సమీపంలో మంగళగిరి, తాడేపల్లి పట్టణాలు ఉన్నాయి. ఇక్కడ అపార్టుమెంట్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి.

---

# రాజధాని విద్యార్థులకు ఉచిత విద్య

**రాజధాని ప్రతినిధి,(హైదరాబాద్) :** ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులు, భూముల్లేని నిరుపేదలతో పాటు ఆ పరిధిలో నివసించే ప్రజల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2014 డి సెంబరు 8 నాటికి అమరావతిలో నివాసులై ఉన్నవిరందరికీ ఈ పథకం వర్తించనుంది. సామాజిక వర్గం,తల్లిదండ్రుల ఆదాయంతో సంబంధం లేకుండా గుర్తింపు పొందిన వళాశాలల్లో చదువుతున్న విద్యార్థు లందరినీ అర్హులుగా చేయనుంది. 2015-16 విద్యా సంవత్సరం నుంచి ఉచిత విద్య పథకం అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు సీఆర్‌డీఏ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. భూముల సమీకరణ పథకం కింద భూములిచ్చిన కుటుంబాలు, ఉపాధి కోల్పోయిన పేదలకు ఉచిత విద్యను అందించాలని సీఆర్‌డీఏ కమిషనర్ సర్కారుకు లేఖరాశారు.

ఈ మేరకు విధివిధానాలు, నిబంధనలు రూపొందించారు. ప్రభుత్వం, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాలిటెక్నిక్, వృత్తివిద్యా కళాశాలలు, యూనివర్సిటీ కళాశాలల్లో విద్యార్థులకు ట్యూషన్ రుసుములు తిరిగి చెల్లించనుంది. అర్హమైన కళాశాలల వివరాలను ప్రభుత్వం ప్రకటించినుంది. ఉచిత విద్య పథకం అమలు బాధ్యతను వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖకు అప్పగించింది.




---

మీకోసం.. రెయినీ ఈవెంట్



సుప్రసిద్ధ ఎల్ యాడ్స్ ఆధ్వర్యంలో అతి త్వరలో ఒక ఆహ్లాదకరమైన సాయంత్రాన్ని మీకోసం రూపొందిస్తున్నాం... రెయినీ ఈవెంట్, మిమిక్రి, మోనోలాగ్, పసందైన విందు, ఆటలు మరెన్నో...

మరిన్ని వివరాల కోసం సంప్రదించండి. మదన్ ఫోన్ నెం: 97019 56789

# కొయ్యలగూడెంలో సైన్సు అండ్ టెక్నాలజీ

**రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం:** కొయ్యలగూడెం పట్టణం లోను, మండలలలోను సైన్స్ అండ్‌టెక్నాలజీ సంబంధిత సంస్థలు ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని. పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ ఇమ్మణ్ణి రాజేశ్వరి చెప్పారు. కొయ్యలగూడెం మండలం, డిప్పకాయల పాడులోని తమస్వగ్రామం ఆవరణంలో 17వ తేదీన ఇంకుడు గుంటల తవ్వకం పనులలో ఆమె పాల్గొన్నారు. తవ్విన ఇంకుడు గుంటలో మెటలు, ఇసుకను గమేళాలతో ఆమె పోసారు. కొయ్యలగూడెం మండలంలో భూగర్భజలాలు మట్టం పరిస్థితి అత్యంత ప్రమాదకరం స్థాయిలో ఉందని, జలసంరక్షణ భూగర్భ జలాల రీచార్జింగ్ కోసం ఇంకుడు గుంటలను మహయచ్చాంగా భూమిని ప్రతి ఒక్కరూ చేపట్టాలని. ఈ సందర్భంగా రాజేవ్వరి కోరారు. మెట్టప్రాంతమైన కొయ్యలగూడెం మండలం, లోను చుట్టు ప్రక్క గ్రామాలలోను ఉన్నతవిద్యాను, సైన్స్ అండ్‌టెక్నాలజీ విద్యాను అభ్యసించిన యువతీ యువకులు అధిక సంఖ్యలో ఉన్నారని. ఆమె తెలిపారు. కొయ్యలగూడెంలో వేవాదాయశాఖ భూములు, రోడ్ల, భవనాలలో భూములు ఉన్నాయని, వాటిని దీర్ఘకాలిక ఫీజు తీసుకొని సైన్స్ అండ్‌టెక్నాలజీ సంస్థలు ఏర్పాటు చేయటానికి అవకాశం ఉందని. ఆసంస్థల ద్వారా వేలాదిమంది శాస్త్ర, సాంకేతిక విద్యార్థి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాజేశ్వరి చెప్పారు. ఈ ప్రాంత ప్రజప్రతినిశులు చొరవచూపి, ప్రభుత్వం దృష్టికి తీసుకువేళితే ఇక్కడ అభివృద్ధి ఉన్న విద్యా వైద్య సదుపాయాలు కల్పన వేగవంతమవుతుందని రాజేశ్వరి విలేకరులతో మాట్లాడారు. డిప్పకాయల పాడు సోసైటి మాజీ అధ్యక్షుడు ఇమ్మణ్ణి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆర్. వీర్రాజు చౌదరి పాల్గొన్నారు.



## బందరు రోడ్డు విస్తరణకు ఏర్పాట్లు

**రాజధాని ప్రతినిధి,(మొగల్రాజపురం) :** విజయవాడ- బచిలీ పట్నం నాలుగు లైన్ల రహదారి విస్తరణలో భాగంగా కంకిపాడు ప్రాంతంలోని పనులను తర్వితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు బాబు. ఏ పేర్కొన్నారు. విజయవాడలోని కలెక్టర్ సామావేశ మందిరంలో విజయడ-మచిలీపట్నంల నడుమ 64 కిలోమీటర్ల మేర నిర్మించాల్సిన రహదారి పన్నుల పురోగలిపై ఆయన సమీక్షించారు. దుర్గగుడి పైవంతెన పనుల్లో బాగంగా కేవలం 20 రోజుల్లోనే భూసేకరణ చేపట్టి ఆ ప్రాంతంలోని నిర్మాణాలను తొలగించి నిర్మాణ కంపెనీకి అందించామని గుర్తు చేశారు.

మచిలీపట్నం- విజయవాడ రహదారి పనులను దిలిప్ బిల్డ్‌కాన్ సంస్థకు అప్పగించామని తెలిపారు.రహదారి కొసం 93 శాతం పైగా భూములు సేకరించి అప్పగించామని, మిగిలిన భూమిని వారం రోజుల్లోగా అప్పగిస్తామని తెలిపారు. కృష్ణా పుష్కరాల్లో 3.5 కోట్ల మంది భక్తులు విచ్చేయ నున్న నేపథ్యంలో కంకిపాడు వద్ద పనులు ప్రాధాన్యత సంతరించు కున్నాయని తెలిపారు. పెడన,మచిలీపట్నం పురపాలక సంఘాల ప్రాంతంలో భూ సేకరణ పూర్తయినా నిర్మాణాల తొలగింపులో ఇద్దుగా ఉన్న వాటర్ పైప్‌లైప్ తదిగర మౌలిక సదుపాయాల తరలింపు పై సాంకేతిక పరమైన అనుమతులలో జాప్యంపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు గోపాలరావు, జస్వంతరావులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టరు సలోని, ఎన్.హెచ్ఏఏ ప్రాజెక్ట్ డైరెక్టరు టి.సురేష్‌కుమార్, దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ ప్రతినిధులు, సాంకేతిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.